

ఆంధ్రపత్రిక



4 అణాలు
30-11-'55

ANDHRA PATRIKA ILLUSTRATED WEEKLY


అతని ప్రకాశవంతమైన తెల్ల
చొక్కాలు ఆఫీసులో అందరికి
ఆశ్చర్యము కొలిపినవి
ఆఫీసులో అందరి
చొక్కాలకన్నా మా
యజమాని ఎల్లప్పుడు మిక్కిలి తెల్లగాయుండేవి.
అతని సహోద్యోగులు తాము చాకలికి ఎంత ఖర్చు
పెడుతున్నా అతని చొక్కాలంత తెల్లగా తమవి
ఎందుకు లేవా అని ఆశ్చర్యపడి ఒక రోజున అతనిని
అడిగిరి.
ఆశ్చర్యకరమైన తెల్లదనమిచ్చు టినోపాల్ పౌడరు
ద్వారా తన బట్టలకు ప్రకాశవంతమైన తెల్లదనము
పొందుచున్నట్లు మా యజమాని తెలిపెను.
ముందుగా సబ్బుతో ఉతికి జాడిం
చిన తెల్ల బట్టలు (నూలు లేక
ఆర్టు సిల్కువి) సబ్బులవలన
గాని మరియే ఇతర తెలుపు
చేయు పదార్థములవలనగాని
పొందని ప్రకాశవంతమైన
తెల్లదనము ఈ టినోపాల్
వల్ల పొందును. టీస్పూనులో
నాలుగవ వంతు మాత్రపు
టినోపాల్ పెద్ద బాల్చీడు బట్టలను
తెలుపు చేయును.
TINOPAL BVN
టినోపాల్
Geigy
బట్టలను అన్నిటికంటె మిక్కిలి తెల్లగ
చేయును
అమాల్గమేటెడ్ కెమికల్స్ అండ్ డైస్టఫ్స్
కం లి, పి బి 965 బొంబాయి

సంవత్సర చందా
రు 12-0-0
విడిప్రతిక 4 అ


ఆంధ్రపత్రిక

సచిత్రవారపత్రిక

సంపుటము 40
సంచిక 13
30.11-55

Founder K. NAGESWARA RAO


మన్మథ కార్తీక బహుళ పాడ్యమి బుధవారం



స్టూబెన్ కావపాత్ర

చేతితో తయారుచేసిన ఈగాజుపాత్ర న్యూఢిల్లీలో జరిగిన పారిశ్రామిక ప్రదర్శనంలో అమెరికన్ విభాగంలో ప్రదర్శింపబడింది. అమెరికన్ ప్రజల సౌహార్ద చిహ్నంగా ఇది భారతప్రభుత్వానికి బహూకరిస్తున్నారు.

విషయానుక్రమణిక



ఈ నెల 18 న సోవియెట్ ప్రధాని బుల్గానిన్, రష్యన్ కమ్యూనిస్టుపార్టీ ప్రథమ కార్యదర్శి కృశ్చేవ్ భారతదేశం దర్శించేందుకు వచ్చారు వారికి భారతప్రధాని శ్రీ నెహ్రూ, ఉపరాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్, శ్రీమతి ఇందిరాగాంధీ ఢిల్లీ విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు



బుల్గానిన్, కృశ్చేవ్ రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్‌తో సంభాషిస్తున్నారు.

డిటెక్టివ్ సీరియల్

నలుగురు హంతకులు

మూలం: ఎడ్గార్ వాలెస్. ★ అనువాదం: "వినాయక"

కథా ప్రారంభం

ఇది స్పెయిన్ దేశంలో కాడిజ్ నగరంలో ఒక చిన్న వీధి. ఆ వీథమ్మటే అలా నడిచిపోతూంటే అమెరికా రాయబార కార్యాలయం జెండా కనిపిస్తుంది. అది ఉదయం పదిగంటలు మొదలుకొని సాయంకాలం నాలుగు గంటలదాకా అలాగే ఎగురుతూ ఉంటుంది. ఆపక్కగా ఉన్న నాలుగు వీథుల మొగ దాటిపోతే ఒక చర్చి కనబడుతుంది. దానికివెనకనించి పోయే పెద్ద వీధి గుండా నాలుగడుగులు సాగిపోతే అక్కడే ఒక హోటలు తగులుతుంది.

సాయంత్రం అయిదయ్యేసరికి గానీలో జనం ఉన్న అలికిడి ఏమీ వినిపించదు. దారిలో అడ్డదిడ్డంగా అమర్చిన చిన్న చిన్న బల్లలుమాత్రం కనిపిస్తూంటాయి.

అవి కరువురోజులు. వేసవి చాలావరకు గడిచిపోయింది. ఆహోటల్లో ఒక చిన్న బల్లదగ్గర నలుగురు పెద్దమనుషులు కూర్చుని ఏవో వ్యవహారాలు మాట్లాడుకొంటున్నారు.

వారిలో మొదటివాడు గోన్సాలెజ్. రెండోవాడు పాయ్‌కార్ట్ మూడోమనిషి మాన్‌ఫ్రెడ్. నాలుగో ఆసామీ థేరీ. ఈ నలుగురిలోను, థేరీ ఆధునికచరిత్ర చదివిన వారందరికీ సుపరిచితుడే. పోలీసు దస్త్రాలలో ఇతని చరిత్ర సూచిస్తూ అమూల్యంగా భద్రపరిచారు.

ఇంకా ఈ థేరీ అంతేమిటో కనుక్కోవాలని తహతహపడితే ప్రత్యేకంగా పోలీసు అధికారుల దగ్గర అనుమతి తీసుకుని, ఇతని ఛాయాచిత్రాలన్నీ పరిశీలిస్తే ధోరణి అంతా తెలిసిపోతుంది. అవ్వన్నీ వేర్వేరు దృక్పథాలలో నించి తీసిన పద్దెనిమిది ఫోటోలు. థేరీ వాటిల్లో దండలుకట్టుకుని ఠీవిగా నుంచున్నాడు! అతనిది బాగా పెద్ద మొహం. విశాలమైన ఛాతీ కనిపించీ కనిపించనట్లు పెరిగినగడ్డం. అతని అష్టాదశ గుణగణాలు ఇంకా వివరంగా వర్ణించడం అనవసరం.

అతగాడి చెవులకుకూడా ప్రత్యేకంగా ఫోటోలు తీశారు. అవి గబ్బిలాల్లా వేళ్లాడుతూ చూడడానికి చాలా అందవికారంగా ఉంటాయి. ఇంకా థేరీ సమగ్రజీవితానికి సంబంధించిన ఛాయాచిత్రాలెన్నో పోలీసులు జాగ్రత్తచేశారు.

ఫ్లోరెన్సు మానవశాస్త్ర ప్రదర్శనశాల సంచాలకుడు థేరీ ముఖసైఖరిని గురించి ప్రత్యేకంగా తన మానవశాస్త్ర గ్రంథంలో చర్చించాడంటే – చదువరులకి తని ఘనత ఎట్టిదో ఇట్టే బోధపడిపోతుంది.

థేరీ బల్లకిదగ్గరగా కూర్చుని గుబురులుగా పెరిగిన కనుబొమ్మలు గోళ్ళతో దువ్వుకున్నాడు. పెరిసిన గడ్డంమీద పొటమరించిన తెల్లటిమచ్చ తడుముకుంటూ బూరబుగ్గలు గోళ్ళతో గోక్కున్నాడు. ధోరణి చూస్తే దేనికోసమో ఆందోళన పడుతున్నట్టున్నాడు. అలగా జనం హఠాత్తుగా తమకన్న పెద్దతరహా మనుషుల సరసనకూర్చున్నప్పుడు సామాన్యంగా ఇలాంటి అశాగ చేష్టలే చేస్తూంటారు.

గోన్సాలెజ్ చేతుల సన్నానము అటుఇటు కదిలిస్తున్నాడు. కొంచెం లేతరంగు నీలి కళ్లు. పాయ్‌కార్టు విగ్రహం చాలా బరువైనది! "సాక్షాత్తు కాలయముడేరా!" అనిపిస్తాడు. చూపుల్లో అనుమానపిశాచం బుసకొడ్తూఉంటుంది. మాన్‌ఫ్రెడ్ దాడీకొంచెం పెరిసినా కొట్టవచ్చినట్లుంటుంది! ఒక్క కంటికే కళ్ళద్దం తగిలించాడు! హంతకప్రపంచంలో వీరందరికీ అంతగా పేరుప్రఖ్యాతులు లేకపోయినా 'ఒకహొక్కడు మహాహంతకుడు!'

మాన్‌ఫ్రెడ్ మాడ్రిడ్ వార్తాపత్రిక బల్లమీద పెట్టి, కంటిఅద్దంతీసి జేబురుమాలుతో శుభ్రంగా తుడుస్తూ మెల్లిగా నవ్వాడు.

"ఈ రష్యనులున్నారే! వీళ్లు చాలా చిత్రమైన మనుషులోయ్!" అన్నాడు.

పాయ్‌కార్ట్ బొమముడి విరిచి, పత్రిక అందుకుంటూ "ఇంతకీ ఆ ఆయుర్దాయం మూడిన ఆసామీ ఎవరోయ్!" అన్నాడు.

"దక్షిణాదిరాష్ట్రాల గవర్నరు!"

"చంపేశారా!"

మాన్‌ఫ్రెడ్ మీసాలు రెండు వెటకారంగా మెలిపెడుతూ, సమాధానం చెప్పాడు.

"అసలెవరైనా ఎప్పుడైనా బాంబు వేసి మనిషిని చంపగలిగారూ? నూటికీ కోటికీ ఎప్పుడైనా ఒకటీ, అర జరిగితే జరిగి ఉండవచ్చును! అంతే! ఈ బాంబులువేసే పద్ధతి జాతిగా కుర్రతనందోరణి! ఒక పెద్ద గోడ పడగొట్టి ఆ విధంగా శత్రువును హతమార్చడము, ఇది ఒకలాంటిదే! గోడ పడగొడితే శత్రువుతోబాటు చాలామంది అమాయకులుకూడా హతమైపోతారు!

పాయ్‌కార్ట్ చెక్కుచెదరకుండాఅలాగే పత్రిక చదువుకుపోతున్నాడు:

"మీరందరూ హత్యల్లో ఇంతటి హేమాహేమీలయితే ఇక్కడికి ప్రత్యేకంగా నన్నెందుకు పిలిపించారు? నేనేదో సారా ఫ్యాక్టరీలో పనిచేస్తూ సుఖంగా కాలం వెళ్ళబుచ్చుకుంటు న్నాను," అని థేరీ నుదురు తుడుచుకుని గబగబా అందరి మొహాలు చూసి మళ్ళీ మొదలుపెట్టాడు...

పథ్యం

కత్తులు మింగేసే ఆసామి బసకు వెళ్ళాడొక సుబ్బారావు. "మీరు కత్తులు మింగేస్తారటగా! ఏదీ ఇప్పుడు కాసిని మింగి చూపించండి?" అని అడిగాడు.

ఇంద్రజాలికుడు, మొహమాటంకొద్దీ కాసిని మేకులు, సూదులు మింగివేశాడు.

"కత్తులు తినరేం" అని అడిగాడు సుబ్బారావు.

"ఇప్పుడు తినకూడదండి. ఈ సూదులూ మేకులూ పథ్యం పుచ్చుకుంటున్నాను."

"ఆ గవర్నరుకు చాలా బలంగా గాయాలు తగిలాయి. అయితే హంతకుని చెయ్యి కూడా ఆ దెబ్బతో ఎక్కడికో ఎగిరిపోయింది!"

ఇది కాస్తా చదివి పాయ్‌కార్ట్, నిస్సారంగా "అబ్బే ఇదేమిటోయ్!" అన్నట్టుగా చప్పరించేశాడు.

గోన్సాలెజ్ ఆందోళనగా చేతు లలాగే ఆడిస్తున్నాడు.

మాన్‌ఫ్రెడ్ గోన్సాలెజ్ కేసి తిరిగి వెటకారంగా నవ్వుతూ "మన నేస్తాన్నింకా పాపభీతిపట్టుకుని పీడిస్తున్నట్లే ఉందే!" అన్నాడు.

గోన్సాలెజ్ ఆ మాట కడ్డుదగిలాడు:

"అబ్బే అలాంటిదేమీ లేదే! అప్పుడైనా నా ఇష్టప్రకారం జరిగిందేమీ లేదు. అంతా పాయ్‌కార్ట్ సలహామీదే నడిచిపోయింది! మాన్‌ఫ్రెడ్! నీకావిషయం బాగా జ్ఞాపకం ఉందా? మరిచిపోయావేమో! కొంచెం జ్ఞాపకం చేసుకో!"

గోన్సాలెజ్ తనమీదవేసిన ఆ అపవాదు పోగొట్టుకోడానికనేకవిధాల తాపత్రయపడతూ ఇంకా ఇలాగ చెప్పాడు:

"అబ్బే! అది చాలా చిన్న వ్యవహారం. అప్పట్లో నేను మాడ్రిడ్‌లో ఉన్నాను. బార్సిలోనాలో ఫాక్టరీలో పనిచేసే కూలివాళ్లు కొందరు నా సలహాకోసం వచ్చారు. తాము చేయ్యబోయే ఘనకార్యం కాస్తా నా చెవిలో ఊదారు. వాళ్ళంతకు పూర్వం రసాయనశాస్త్రం అన్న మాట కూడా విన్న పాపాన్ని పోలేదు. వాళ్ళ అజ్ఞానం చూస్తే నా గుండె బద్దలైంది. బాంబుల తయారీకి కావలిసిన రసాయన ద్రవ్యాలు, అవి కలిపి వాడే పద్ధతి ఒక చిన్న కాగితం మీద రాసి ఇచ్చాను. కాని "ఇది మావల్ల కాదు బాబూ! మరో పద్ధతి ఏదైనా ఆలోచించండి!" అని కాళ్లు పట్టుకుని బతిమాలావంటే నమ్మండి. అయినా వాళ్లింతగా నా మాటలు వినిపించుకున్నట్టు కనిపించలేదు. ఇంకా ఆప్యాయంగా దగ్గిరికి పిలిచి కొంచెం మంచి సలహా చెప్పాను. 'ఇదిగో! నాయనా! నా మాట వినండి! రసాయనశాస్త్రజ్ఞులకు కూడా తెలియని వ్యవహారాల్లో దిగి అనవసరంగా చేతులు కాల్చుకుంటున్నారు. ఆ ఫాక్టరీ యజమాని కొరకరాని కొయ్య అయితే అతగాణ్ణి కాల్చి హతమార్చండి! అలాగ కాకపోతే, భోంచేసి బొజ్జ నిమురుకునే సమయంలో మెల్లిగా దగ్గిరికి వెళ్ళి, కుడి చేత్తో అర్జీ అందించి, ఎడం చేత్తో—"

అని చెప్పి గోన్సాలెజ్ భావనా ప్రపంచంలో ప్రత్యక్షమయిన ఆ కార్మికజనశత్రువును, రెండు చేతులతోను, దబదబా మొత్తేశాడు!

మాన్‌ఫ్రెడ్ పక్కనే గ్లాసులో ఉన్న ఐస్‌క్రీమ్ మెల్లిగా కలుపుతూ 'షెహబాస్!' అన్నట్టు కన్ను గీటాడు.

గోన్సాలెజ్ మళ్ళీ తన కథ మొదలుపెట్టాడు.

"వాళ్లు వేసిన బాంబువల్ల చాలా మంది చచ్చిపోయారని జ్ఞాపకం. అయితే అంతా జరిగిపోయాక రసాయనశాస్త్ర పరిశోధకుడు జరిపిన విచారణ సమయంలో ఆ మిల్లు యజమానే మొట్టమొదటి సాక్షిగా తయారయ్యాడు!"


శేరీ మాట్లాడబోయే ధోరణిలో మెల్లిగా గొంతు సవరించుకొన్నాడు. అది కనిపెట్టి మిగిలిన ముగ్గురు వింతగా అతనికేసి చూశారు.

ఆపైన శేరీ లోలోపలి అక్కసంతా ఒక్కసారిగా వెళ్ళగక్కుతూ తన గోడు వెళ్ళగక్కాడు.

"మీ అందరికీ మల్లే నేనేమీ గొప్పవాణ్ణి కాదయ్యోయ్! అసలు మీరంతా ఇందాకటినించీ మాట్లాడే ఘోషేమిటో నాకు బోధపడనే లేదు! ఏమిటో! అస్తమానము ప్రభుత్వాలనీ, రాజ్యాంగాలనీ, న్యాయాన్యాయాలనీ ఒకటే గొడవ! ఈ గొడవంతా నాకేమీ బోధపడదు! నన్నెవరైనా దెబ్బ తీస్తే వెంటనే వాడితల చితక పొడిచేస్తాను. అంతే!"


తరవాత శేరీ కొంచెం సంకోచిస్తూ

(8-వ పేజీ చూడండి)




రష్యన్‌కళల, చేతిపనుల ప్రదర్శనం ఈనెల పదవ తేదీన మద్రాసు మ్యూజియంలో జరిగింది ప్రదర్శనాన్ని ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి ` వి రాజమన్నార్ ప్రారంభించారు ఇది ఆ సందర్భంలో ప్రదర్శితమైన లోహపాత్ర.


రష్యన్ కళాప్రదర్శనం



రష్యన్ కొయ్యబొమ్మలు : ఎలుగుబంటి కుటుంబం, గుర్రపుస్లెడ్జి, లేడినిపట్టుకొనుట.



రష్యన్ ప్రదర్శనంలోని ఒకతివాచీ



కొయ్యబొమ్మలు : గోధుమపైరుకట్ట పుచ్చుకున్నరైతు, తెల్లఎలుగు, ఎలుగుబంటిపెంపకం.

★ నలుగురు హంతకులు ★

మనుషులమీద అక్కస్సు లేకపోయినా మీ రిట్టే హత్యచేసి పారేస్తారు! కాని నా దారి వేరు!" అన్నాడు.

తరవాత ఏదో చెప్పబోయి, కొంచెం తటపటాయించి, ఏదో జ్ఞాపకం చేసుకుంటున్నట్టుగా తల పంకించి, చివరికి మాట్లాడ కూగుకున్నాడు.

మిగిలినవాళ్ళంతా అతనికేసి చూసి, తిరిగీ ఒకరొకరి మొహాలు చూసుకుని, చిరునవ్వులు నవ్వుకున్నారు.

మాన్‌ఫ్రెడ్ జేబులోనించి ఒక సిగరెట్ కేస్ తీసి, అందులోనించి నలిగిపోయిన సిగరెట్టొకటి పైకిలాగి, అది వేళ్ళతో చక్కగా సరిజేసి, నోట్లో పెట్టుకుని అగ్గిపుల్ల ముట్టించాడు. గుప్పుగుప్పున పొగవదులుతూ ఛెరీకిలాగ సలహాఇచ్చాడు.

"ఛెరీ! నీదంతా చేతావాతాగానిధోరణి. స్వార్థమొక్కటే నీపరమార్థం. దానికోసమే హత్యచేస్తావు! మేం కేవలం ధర్మసంరక్షణం కోసమే హత్యలు చేస్తామోయ్. ఇందుచేత డబ్బు కక్కుర్తికి లోబడి, గొంతులు కోసేవాళ్ళకంటె మేమే గొప్పవాళ్ళం! ఎవడైనా ఒక దుర్మార్గుడు తోటిమానవుల్ని అన్యాయంగా హింసిస్తే, వాడు న్యాయమూర్తుల కళ్లు గప్పగలడేమోగాని, మమ్మల్ని దాటిపోలేడు! సోదరమానవుణ్ణి హింసపెట్టిన దుర్మార్గులంతా మా చేతుల్లో పడి హతమారిపోవలిసిందే!"

దాంతో ఇందాకటినించీ ఉలక్కుండా పలక్కుండా ఊరుకున్న పాయ్‌కార్ట్ కూడా అందుకున్నాడు.

"ఇదిగో! ఛెరీ! ఇక్కడికి ఉత్తరదిక్కున ఉన్న ఒక గ్రామంలో ఒక అమ్మాయి ఉండేదిలే! ఆమె చాలా అందగత్తె. ఒక ఫాదరీకళ్ళా అమ్మాయిమీద పడ్డాయి. తల్లిదండ్రులిది తెలిసినా చూసీ చూడనట్టూరుకున్నారు. ఇది సామాన్యంగా జరిగే వ్యవహారమే అనుకో! అయితే ఆ అమ్మాయికా ఫాదరీ అంటే పట్టరానంత పరమ అసహ్యం పుట్టుకొచ్చింది. ఇక ససేమిరా వాడిదరిదాపులకు కూడా వెళ్లనంది. కాని ఆ దుర్మార్గుడా అమ్మాయిని ఒకఇంటిలో పెట్టి బంధించాడు. తన మోజు కాస్తా తీరిపోగానే ఇంటిలోనించి గెంటేశాడు! నేనా సంగతి పసి గట్టేశాను. అయితే ఆ అమ్మాయికీ నాకు మధ్యన ఏమీ లేదు సుమా! ఆ అన్యాయానికి తగిన శాస్తి చెయ్యాలని నిశ్చయించాను. అంతే!

ఒకనాడు మొహం కనబడీ కనబడనట్లుగా టోపీ తగిలించుకొని, ఫాదరీ దగ్గిరికి వెళ్ళి "అయ్యా! హఠాత్తుగా ఒకతనికి ప్రాణం మీదికి వచ్చింది. వెంటనే నాతో కూడా దయచెయ్యాలి!" అన్నాను. ఫాదరీ మొట్ట మొదట కొంచెం తటపటాయించినట్లు కనబడ్డాడు. అయితే ఆ ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషి బంగారు పిచికఅనీ, చాలా గొప్పవాడనీకో కాను. పాదిరీని నే నెక్కి వచ్చిన గుర్రం మీదే కూర్చోబెట్టుకుని, గుర్రాన్ని దౌడు తీయించి, ఒక కొండమీది ఇంటికి తీసుకుపోయాను! ఫాదరీ లోపలికి రాగానే తలుపు తాళం వేశాను.

దాంతో అతనికి కథ అంతా అర్థమయిపోయింది! ఇక్కడికి నన్నెందుకు తీసుకువచ్చావని గద్దించాడు.

హత్య చెయ్యడానికేనని సమాధానం చెప్పాను. ఫాదరీకి పై ప్రాణాలు పైనే ఎగిరిపోయాయి. అతనికా అమ్మాయి వ్యవహారం యావత్తూ పూసగుచ్చినట్లు చెప్పి, కొంచెం దగ్గిరిగా వెళ్లాను.

ఫాదరీ పెద్దగా అరుస్తూ ప్రాణంపోయే సమయంలో మరొక ఫాదరీని పిలిపించమని ప్రాధేయపడ్డాడు. నే నతనికి అద్దం అందించి, అదిగో ఆ అద్దంలో ఉన్నాడు చూసుకో! అన్నాను. అంతే!

తరవాత పాయ్‌కార్ట్ ఒక గుక్కెడు కాఫీ తాగి, "ఆ మర్నాడా ఫాదరీ శవం రోడ్డుమీద కనబడింది. అయితే హత్య జరిగిందని నిర్ధారణ చెయ్యడానికి ఒంటిమీద ఎక్కడా ఒక్క గాయమైనా కనిపించలేదు!" అన్నాడు.

"ఇదంతా చాలా అద్భుతంగా ఉందే!" అని ఛెరీ ఎంతో ఆశ్చర్యపడ్డాడు. కాని పాయ్‌కార్ట్, గంభీరంగా ఒక చిరునవ్వు నవ్వి, మాట్లాడ కూరుకున్నాడు. అంతే!

ఛెరీ కనుబొమ్మలు ముడిచి, వారందరికేసి అనుమానంగా చూసి మెల్లిగా ఇలా అడిగాడు.

"మీరందరు హత్యల్లో ఇంతటి హేమాహేమీలయితే ఇక్కడికి ప్రత్యేకంగా నన్నెందుకు పిలిపించారు? నే నేదో సారా ఫ్యాక్టరిలో పనిచేస్తూ సుఖంగా కాలం వెళ్ళబుచ్చుగుంటున్నానే! అక్కడ ఒక చక్కని చుక్కని కూడా జాగ్రత్త జేశాను. ఆమె పేరు జువానా."

ఛెరీ నుదురు తుడుచుగుని గబగబా అందరి మొహాలుమాసి మళ్ళీ మొదలుపెట్టాడు.

"మీ కబురందేసరికి నాకు మిమ్మల్ని అందరినీ అమాంతంగా చంపెయ్యాలన్నంత కోపం వచ్చింది. మీరంతా ఎంత గొప్పవాళ్ళయితే నాకేమిటి? జువానా నేను సుఖంగా కాలక్షేపం చేస్తున్నాము. నేను పూర్వపు రౌడీ వ్యవహారాలన్నీ పూర్తిగా మరిచిపోయాను."

"నాకు కూడా తెలియదు!"

పుస్తకం చదివిన పాపాన పోని ఒక విద్యార్థి, పరీక్షలో కాస్త చురుకైన కుర్రవాడి వెనకాల చోటుసంపాదించికూర్చుని కాపీ కొట్టడం సాగించాడు. పోను పోను బండకుర్రవాడి బుర్ర యంత్రంలా పనిచేయసాగింది. ముందు కూర్చున్న అబ్బాయి, ఆఖరి ప్రశ్నకు మాత్రం "నాకు తెలియదు" అని జవాబు వ్రాశాడు.

"నాకూ తెలియదు" అని వ్రాశాడు కాపీకొట్టిన బండబాబు.

అని ఇంకా ఏమేమో సణగడం మొదలు పెట్టాడు.

మాన్‌ఫ్రెడ్ హఠాత్తుగా అతని మాటల కడ్డు తగిలి గట్టిగా హుంకరిస్తూ ఫేరీతో ఇలాగన్నాడు.

"ఇదిగో! ఫేరీ! నేను చెప్పేదంతా జాగ్రత్తగా విను! మేము నిన్ను పిలిపించడానికి గల కారణాల గొడవ నీ కనవసరం. నీ సంగతి సందర్భాలు, శక్తి సామర్థ్యాలు మాకు పూర్తిగా తెలుసును! ఇంతే గాదు; పోలీసులకు కూడా అంతుబట్టని రహస్యాలెన్నో మే మెరుగుదుము. తలుచుకుంటే నీకు మేము ఉరిశిక్ష కూడా వెయ్యగలం! తెలిసిందా?"

దానిమీద పాయ్‌కార్ట్ ఔనని తల ఊపాడు. గోన్సాలెజ్ ఫేరీకేసి బాగా పరీక్షగా చూశాడు. మాన్‌ఫ్రెడ్ మళ్లీ ప్రారంభించాడు:

"మా కిప్పుడు అత్యవసరంగా వాలుగో మనిషి కావాలి. ప్రస్తుతం మేమంతా ఒక ముఖ్యమైన వ్యవహారం తలపెట్టాము. న్యాయనిర్వహణే తన పరమధర్మంగా భావించే వ్యక్తే మాకు కావాలనుకో! అలాంటివాడు దొరకని పక్షంలో హంతకుడైనా సరేనని అనుకున్నాము."

ఫేరీ ఏదో చెప్పబోతున్నట్టు నోరు మెదిపాడు గాని మళ్ళీ ఎందుచేతనో మాట్లాడకూరుకున్నాడు.

మాన్‌ఫ్రెడ్ అలాగే తన ధోరణిలో మాట్లాడుతున్నాడు:

"మే మనుకున్నట్టుగా పని జరగకపోతే వెంటనే ఆ మనిషిని మటుమాయం చెయ్యడానికి కూడా వీలుండాలి. అన్నివిధాలా తగినవాడివనే నిన్నిక్కడికి పిలిపించాం ఇందులో నీకు వచ్చేఇబ్బంది ఏమీ లేదు. పైగా మంచిప్రతిఫలంకూడా దొరుకుతుంది. ఇంతాచేస్తే నీకు హత్యచేసేపనే అప్పజెప్పకపోవచ్చు నేమో!"

ఫేరీ తిరిగీ ఏదో మాట్లాడబోయాడు. మాన్‌ఫ్రెడ్ అతనిధోరణి పసిగట్టిమాటచొరనియ్యకుండా అలాగే చెప్పుకు పోయాడు:

"నీకు ఇంగ్లండుసంగతి ఏమైనా తెలుసునా?...ఓహో! ఏమీ తెలియువన్న మాట! పోనీ జిబ్రాల్టర్ బాగా ఎరుగుదువుగదా! అక్కడా ఇక్కడా ఉన్నవారంతా ఒకే బాపతుజనమే లే!"

అని మాన్‌ఫ్రెడ్ ఉత్తరదిక్కుగా చూపిస్తూ ఇలాగన్నాడు.

"అక్కడివారంతా వట్టి మన్నుదిన్న పాముల్లాపడి ఉంటారు. అయితే అక్కడ ఒక మంత్రిపుంగవు డున్నాడులే! ఆయనగారికి ప్రభుత్వవర్గాల్లో పలుకుబడిజాస్తి. అక్కడ కొంతమంది అతిరహస్యంగా తిరుగుతున్నారు. అయితే ఆ ప్రభుత్వానికి వారి ఆనుపానులేవీ తెలియవులే!

మరి, స్పెయిన్‌లో విప్లవోద్యమం సాగిస్తున్న గార్సియా పేరెప్పుడైనా విన్నావా? గార్సియా ఇప్పు డింగ్లండులో మకాం వేసి ఆ మహోద్యమానికి సారధ్యం వహిస్తున్నాడు. ఇంగ్లండులో ఉండడమే అతనికి క్షేమం. గార్సియా అక్కడినించే ఈ ఉద్యమం అంతా నడిపిస్తున్నాడు. నేను చెప్పిందంతా నీకు బోధ పడిందా?"

ఫేరీ తెలిసిందని తల ఊపాడు. మాన్‌ఫ్రెడ్ తిరిగి ఇలాగన్నాడు:

"ఈఏడుకూడా నిరుటేటిలాగే పెద్ద కరువు పట్టుకుంది. జనం ఆకలితో మలమల మాడి చచ్చిపోతున్నారు. వీధుల్లో ఎక్కడ చూచినా శవాలగుట్టలే. వరసగాఎన్నెన్నో మంత్రివర్గా లేర్పడుతున్నాయి. అయితే ఏం లాభం? అంతా లంచాలు తినేవాళ్లే! అంతా స్వార్థపరులే!

జనం చెమటోడ్చి, కష్టించికట్టిన పన్నులన్నీ రాజకీయ వేత్తలు జేబులు నింపుకోడానికే సరిపోవడంలేదు! ఇన్నాళ్ళనించీ ప్రజలేమీ చెయ్యలేకపోయారు.

అయితే ఇంక ఆలస్యం జరిగితే లాభం లేదు! ఈ ఏడు ఇదంతా అటో ఇటో తేలిపోతుంది! అంతే. ప్రభుత్వాని కిదంతా తెలియకపోలేదు. ప్రమాదం బాగానే పసిగట్టారు. దేశంలో విప్లవం చెలరేగకముందే గార్సియాను పట్టుకోవాలని గట్టిగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికి గార్సియా కేమీ భయంలేదు.

ఇంతేగాదు. ఇంగ్లండులో ఎంతకాలం ఉన్నా ఆయనకేమీ భయంలేదు! అయితే ఒక మంత్రిపుంగవుడు ప్రస్తుతం పార్లమెంటులో ఒక కొత్తచట్టం ప్రవేశ పెట్టాలని ఆలోచిస్తున్నాడు. అదిఅమలులోకివచ్చిందంటే గార్సియాపనిఅయిపోయిందన్నమాటే!

అది చట్టంకాకుండా నీవు మాకు సాయపడాలి. నిన్ను ప్రత్యేకంగా పిలిపించిందిందుకోసమే! తెలిసిందా?"

ఫేరీ కంగారుపడుతూ "ఇది చట్టంకాకుండా ఆపడ మెలాగో నాకు తెలియదే!" అన్నాడు

సందేహం

ఒక ఆసామి తొలిసారిగా భార్యని గుర్రపు పందేలు జరిగే చోటుకి తీసుకెళ్లాడు.

"ఆ గుర్రాలన్నీ ఎందుకంత జోరుగా పరుగెడుతున్నాయి?" అందావిడ.

భర్త: చేరాల్సిన చోటుకి, అన్నిటికన్న ముందు చేరే గుర్రానికి వెండికప్పు బహుమతి ఇస్తారు.

భార్య: మిగతా గుర్రాల కేమి టిస్తారు?

భర్త: ఏమిస్తారు? ఏమీ ఇవ్వరు.

భార్య: అయితే అవన్నీ ఎందుకు పరిగెడుతున్నట్లు?

మాన్‌ఫ్రెడ్ తటాలున జేబులో నుంచి ఒక కాగితం పైకిలాగి, ఫేరీకందిస్తూ "పోలీసులు నిన్ను గురించిన భోగట్టా అంతా ఒకచోట రాసుకున్నారులే! దానికిది సరియైన నకలేనా?" అని అడిగాడు.

ఫేరీ ఔనని తలఊపాడు.

మాన్‌ఫ్రెడ్ కొద్దిగావంగి, ఆ కాగితం అట్టడుగున ఒక మాటకింద గుర్తు పెట్టి, "అయితే నీవుసాగించేవ్యాపారం ఇదేనా?" అని ప్రశ్నించాడు.

ఫేరీ ఆశ్చర్యపడుతూ అంగీకరించాడు.

మాన్‌ఫ్రెడ్ "నిజంగా నీకీ వ్యాపారాన్ని గురించి క్షుణ్ణంగా తెలుసునా?" అని ఎంతో ఆత్రంగా ప్రశ్నించాడు.

ఫేరీ సమాధానం చెప్పేలోగా మిగిలిన వాళ్లిద్దరు అది వినడానికెంతో ఉబలాటపడ్డారు.

"ఆ వ్యాపారానికి సంబంధించిన భోగట్టా అంతా నాకు బాగా తెలుసును. ఒక పొరబాటు జరిగింది గాని లేకపోతే నేనా వ్యాపారంలో కోట్లు గడించి ఉందును." అన్నాడు ఫేరీ.

మాన్‌ఫ్రెడ్ ఒక పెద్ద నిట్టూర్పు విడిచి వారందరి కేసి చూసి, ఒక్కసారిగా "అయితే ఆ ఆంగ్లమంత్రి చావు ఖాయమే!" అన్నాడు. (ఇంకా ఉంది)

సతికి పతిచేసే ★ ★ సేవ ఏమిటి?

కొండపల్లి సాంబమూర్తి

వదినెవద్ద కూర్చున్న లలితకు కాలింగ్ బెల్ వినపడింది. "అబ్బబ్బ ఈయన గారి సేవలతోనే నా జీవితం గడచేటట్టు కనబడుతుంది" అనుకుంది లలిత మనస్సులోనే. బెల్ వినిపించి అయిదు నిమిషాలైనా లలిత వెళ్ళకపోవడంచూసి ఆలుమగల మధ్య చిలిపి కయ్యం వచ్చింది కాబోలనుకుంది సరళ.

"ఇంకా వెళ్ళలేదేం? నీకోరకు చూస్తుంటాడు." అంది సరళ.

"నీ వెన్నిచెప్పు ఈయన కోకనే సేవలు చెయ్యలేనమ్మా వదినా!" అంది లలిత చిరాకుగా.

"ఏం! భర్తకు సేవచెయ్యడం కూడ ఒక కష్టమేనా?" నవ్వుతూ ప్రశ్నించింది సరళ.

"మా అన్నయ్య ఏమీ అనరు కాబట్టి అలా అంటున్నావ్, మా తమ్ముడిలా ఇలా చెయ్యి, అలా చెయ్యి, అని చెబితే నీకు తెలిసేది" అంది లలిత హేళనగా.

"ఆయన పనులన్నీ ఆయన చెప్పకముందే నేను చేస్తుంటాను. కాబట్టే ఆయన ఏమీ చెప్పరు, చెప్ప నవసరంకూడ లేదు," అంది సరళ గొప్పగా.

"అలా నువ్వనుకుంటున్నావ్, అది అసలు సంగతికాదు. మా అన్నయ్యగారికి తన భార్యను కష్టపెట్టడం ఇష్టంలేదు, సర్దుకుపోతుంటారు. ఈయన అలాంటివారు కారు శుద్ధ మొండి, ఉదయం లేవగానే నేను ముందు అలంకరించుకొని మరీ ఆయనను లేపాలట, ముఖం కడుక్కోటానికి నీళ్లు అందివ్వాలట, స్నానం చేస్తున్నంతసేపూ అక్కడే ఉండి ఆయన కేంకావాలో చూడాలట, తలకు చమురు నేనే వ్రాయాలట, కోటూ బూటూ తొడగాలట, కాఫీ యిచ్చి, ఆయన వెళ్ళిపోయిన తర్వాత నా పనులు చేసుకోవాలట, మధ్యాహ్నం రాగానే కోటువిప్పాలట, బూట్లు విప్పాలట, భోజనం చేస్తున్నంతసేపూ దగ్గరే కూర్చుని ఏది కావాలో చూడాలట, ఇంకా నయం తినిపించమనలేదు......"

"ఏం? అంటే తప్పా, మొన్న నాలుగురోజులూ నేను మా అన్నయ్యకు తినిపించలే?"

"ఆయనకు చేతికి దెబ్బతగిలింది కాబట్టి నువ్వు తినిపించావు."

"చేతి కోస్తానిస్తే ఆయనే తినేవారుగా?"

"నువ్వెన్నిచెప్పు నేనాయన కోరిన సేవలు చెయ్యలేను."

"అంటే..నీకు వాడిమీద ప్రేమలేదా?" సూటిగా ప్రశ్నించింది సరళ.

"ప్రేమెందుకు లేదు, ఆయనంటే నాకెంతో ప్రేమ."

"పతి సేవ చెయ్యడమే సతి ధర్మం కాదా?"

"సతి పతికి సేవచెయ్యాలి, కాని సతికి సేవచేసే వాళ్లెవరు?"ఎదురు ప్రశ్న వేసింది లలిత.

"పతి."

"ఆయన నాకు కాళ్ళు పడుతున్నారా? బొట్టూ కాటుక పెడుతున్నారా?"

"అయితే నువ్వనేది వాడు నీకు కాళ్లు పట్టాలా?" అనుమానంగా అడిగింది సరళ.

"నీవన్న మాటకు ఉపమానంగా చెప్పేను గాని కాళ్లు పట్టమనికాదు. ఇకనుండి నేనాయనకు ఎటువంటి చాకిరికూడ చెయ్యను. ఆయన పనులు ఆయన చేసుకోవాలి."

సరళ మరేమీ మాట్లాడకుండా ఊరుకొంది.

ఎన్నిసార్లు బెల్ కొట్టినా లలిత రాకపోవడం చూసి ఆమె బుర్రలో ఏదో పురుగు ప్రవేశించిందనుకొన్నాడు క్రిష్ణ. దుస్తులు మార్చుకొని భోజనానికి క్రిందకు వెళ్ళేడు. లలిత వడ్డిస్తుందనుకొన్నాడు, కాని అక్కడ సరళ వడ్డించటంతో లలిత బుర్రలో పెద్ద పురుగే ప్రవేశించిందని నిర్ధారణ చేసుకొన్నాడు. భోజనంచేసి మేడమీదకుపోయి కాస్త నడుం వాల్చాడు. లలిత తన భోజనం ముగించుకొని మేడపైకి వచ్చింది.

"పిలుస్తే రాలేదేం? వళ్లు బాగలేకుండా?" కాస్త నెమ్మదిగానే అడిగేడు.

"నా వంటికే బాగరూ లేదు, మీ కొచ్చిందేమో?" నెమ్మదిగానే జవాబిచ్చింది. నెమ్మదిగా జవాబిచ్చినా, దాంతో అతని వళ్లు మండింది.

"ఇన్నాళ్లు నెమ్మదిగా చెప్పిన మాటలన్నీ నీకు కాదన్నమాట?" కాస్త కోపంగా అడిగాడు క్రిష్ణ. లలిత మౌనంగా ఉండిపోయింది.

"మాటాడవేం?" గద్దించి అడిగాడతను.

"ఎందుకలా గొంతు చించుకొంటారు?" ఉక్రోషంతో అరచింది లలిత. ఆమె చెంప "ఫెళ్ళు"మంది. కన్నుల నీళ్లు క్రుక్కుకొని అక్కడే కూలబడిపోయింది.

"ఇంత పెడసరంగా ఉంటే సంసారం సాగినట్టే" అంటూ బట్టలు వేసుకొని చరచర వెళ్ళిపోయేడు. మంచంమీద పడి కసితీరేవరకు ఏడ్చి నిద్రపోయింది. సాయంకాలం నిద్రనుండి లేచి మొగం కడుక్కొని తల దువ్వుకుంది. "ఏమైనాసరే, అతని పనులతను చేసుకోవాలి" అని నిశ్చయించుకొని, మంచంపైనున్న రెండు పరుపులలోను ఒక పరుపు క్రిందకు తీసుకొని వెళ్ళిపోయింది.

ఎనిమిది గంటలకు క్రిష్ణవచ్చి మంచంపైనున్న ఒక్క పరుపునుచూసి నవ్వుకున్నాడు. భోంచేసి హాయిగా నిద్రపోయే

> "పతిసేవ చెయ్యడమే సతిధర్మం కాదా?"
> "సతి పతికిసేవచెయ్యాలి, కాని సతికి సేవచేసేవాళ్లెవరు?"
> ఎదురుప్రశ్న వేసింది లలిత.
> "పతి" అన్నది సరళ.



శా॥ పి నరసింహయ్య (బెంగుళూరు) గారి కుమారుడు చి॥ పద్మనాభ (ఇన్‌కంటాక్సు అధికారి, కలకత్తా)కు, శ్రీ జి వి కె మూర్తి (బ్రూక్ బ్రాండ్ ఇండియాలిమిటెడ్ ఆఫ్యక్షుడు) గారి కుమార్తె చి॥ సౌ॥ పద్మకు గడచిన అక్టోబరు 30 వ తేదీన వివాహం జరిగింది

★ పతికి పతిచేసేసేవ ఏమిటి? ★

డతను సరళ ఎంత బ్రతిమాలినా లలిత భోజనం చెయ్యలేదు ఏ మీ చేయలేక సరళ తన గదిలోనికి వెళ్ళిపోయింది లలిత పడుకున్నది ఆవులసాల ప్రక్కనున్న గది గదిలో దోమలగోల జాస్తిగా ఉంది ఎన్ని దోమలు కుడుతున్నా ఖాతరు చెయ్యకుండా పంతెంకొరకు అలాగే నిద్రపోయింది

ఉదయం ఎనిమిది గంటలైనా లలిత లేవలేదు క్రిష్ణ అప్పటికే తన పనులన్నీ ముగించుకొని వెళ్ళిపోవటానికి జోళ్లు తొడుక్కుంటున్నాడు సరళ వెళ్లి లలితను తట్టి లేపింది. ఆమె శరీరం సలసల కాగిపోతూంది నుదుటిమీద చెయివేసి చూసింది తీవ్రంగానే జ్వరం వచ్చింది మేడ మీదకు వెళ్ళి క్రిష్ణతో లలితకు జ్వరం వచ్చిందని చెప్పింది క్రిష్ణ లలిత వద్దకు వచ్చి ఆమెను మెల్లగా మేడ మీదకు తీసుకొనివెళ్ళి మంచంపై పరుండబెట్టి వేడినీళ్లు తెచ్చి "మొహం కడుక్కో" మన్నాడు మొహం కడుక్కొని సరళ తెచ్చిన కాఫీ త్రాగింది లలిత.

"అలా పడుకో! ఇప్పుడే వస్తా"నని చెప్పి క్రిష్ణ వెళ్ళిపోయేడు.

"వదినా! ఆయన కాఫీ త్రాగేరా?" నీరసంగా అడిగింది సరళని

"నువ్విలా ఉంటే వాడు కాఫీ త్రాగుతాడా?" క్లుప్తంగా జవాబిచ్చింది లలిత మరేం మాట్లాడలేదు కొద్ది సేపట్లోనే క్రిష్ణ పళ్లతోను రొట్టెలతోను, వచ్చాడు సరళ క్రిష్ణకు కాఫీ తెచ్చియిచ్చి, వంటలక్కకి సామానివ్వటానికి వెళ్ళిపోయింది బత్తాయి పండొకటి ఒలిచి తొన ఒక్కొక్కటే ఆమె నోటి కందిస్తూ కూర్చున్నాడు క్రిష్ణ

"ఏమండీ! ఒళ్ళంతా నొప్పులుగా ఉంది కాళ్లు చేతులూ పీక్కు పోతున్నాయి," బాధగా అంది లలిత

"రాత్రి తమరు దోమలకు బాగుగానే భోజనం పెట్టినట్లుందే?" అన్నాడు ఆమె చేతిమీద దోమలు కుట్టినచోట దద్దుర్లు చూస్తూ

"అబ్బ! ప్రాణాలు పోతుంటే ఏమిటండీ ఈ హాస్యాలు" బాధగానే అంది లలిత అతను నొచ్చుకున్నాడు, మెల్లగా ఆమె చేతులు పట్టడం మొదలు పెట్టేడు చేతులు పట్టడం పూర్తయిన తర్వాత ఆమె కాళ్ల మీద చేతులు వేసేడు లలిత గబాగున లేచి,

"నా కాళ్లు మీరు పట్టకూడదు, తప్పు, లేవండి" అంది తన కాళ్లను తన చేతులతో నొక్కుకుంటూ

"తప్పులేదు, గిప్పూ లేదు పడుకో"- అన్నాడు లలిత ఏమీ అనలేక అలాగే పడి ఉండి పోయింది అతను కాళ్లు, చేతులు పట్టడం మూలాన ఆమెబాధ చాలవరకు తగ్గిపోయింది

"లలితా . " జవాబు రాలేదు

ఆమెకు నిన్నటి దినమున వదినెతో అన్న మాటలే మరీ మరీ జ్ఞప్తికి వస్తున్నాయి "పతికి సతి సేవ చెయ్యాలి సతికి సేవచేసే వాళ్లెవరు?" అని తనడిగిన ప్రశ్న చచ్చు ప్రశ్నలా అనిపించింది

"పతి" అన్న జవాబు తనని వెక్కిరిస్తున్నట్లు తోచింది

"మధ్యాహ్నం లలితకు కొంచెం జ్వరం తగ్గటం వలన క్రిష్ణ కొట్టువద్దకు వెళ్ళిపోయేడు భోజనంచేసి సరళ లలిత గదికి వచ్చి కుర్చీలో కూర్చుంది క్షణం సేపు ఇద్దరూ నిశ్శబ్దంగా ఉన్నారు

"దోమ తెరలమధ్య వెచ్చగా నిద్రపోయే దానికి, దోమల మధ్య నిద్రపోయే గతి ఎందుకు పటిందో?" సరళ అన్న ఈ మాటలు తన్ను పరిహసిస్తున్నట్లు తోచాయి

"అవును గాని లలితా! క్రిష్ణ నీ కెటువంటి చాకిరీ కూడ చెయ్యలేదా?" ప్రశ్నించింది సరళ తనెందుకు తగ్గాలి అనుకుంది లలిత

"నెలకొక్కపూట చేస్తే, రోజూ ఆయనకి చెయ్యాలా?"

"పిచ్చిపిల్లా! నీ కింకా సంసార బాధలు తెలియలేదు భార్యలకు భర్త లెప్పుడూ సేవ చేస్తుంటారు వాళ్ల విశ్రాంతి గంటలు తప్పిస్తే వాళ్లు కష్టపడే ప్రతి నిమిషం కూడ భార్యకు చాకిరి చేస్తుంటారు" ఆశ్చర్యంగా తనకేమీ బోధ పడనట్లుగా చూసింది లలిత

"ఇదుగో, ఇటు చూడు ఆ బీరువా ఎందుకు కొన్నాడు?"

"నా బట్టల కోసం, నా సామాను కోసం"

"దానికి నిలువుటద్దం ఎందుకు వేయించాడు?"

"నేను అలంకరించుకోటానికి"

"ఆ కుర్చీ?"

"నేను కూర్చొని అలంకరించుకోటానికి"

"బీరువా పైనున్న ఆ లైటు ఎందుకు?"

"అక్కడ బాగుగా వెలుతురు రాదు పాపిట సరిగా కనపడదని వేయించారు"

"వాటి కెంతయింది?"

డబ్బుకు చాకిరికి ఉన్న సంబంధమేమిటో లలితకి అర్థం కాలేదు

(56-వ పేజీ చూడండి)

రాళ్ల నెక్లెస్

"జ్యేష్ఠ"

"అమ్మా! తలుపుకి ఏ తాళం వేద్దామే?"

శకుంతల అలంకరణ సరిగా ఉన్నదీ లేనిదీ నిలువుటద్దంలో చూసుకుంటూ అడిగింది. "తాళం ఎందుకు? సినీమాకి ఒదిన రాదుగా! పాపం తలనొప్పి తగ్గనేలేదు. దాన్ని తీసుకెళ్లకుండా వెళ్లడమూ అనుకున్నాను కాని కాంతమ్మగారికి ఒస్తున్నామని కబురు పంపించాను. మానేస్తే బాగుండదు" అన్నది సుబ్బమ్మ. రామం మహోత్సాహంగా ముందు నడుస్తుండగా సుబ్బమ్మ, శకుంతల గుమ్మం దిగారు. సుబ్బమ్మ రెండో పాదం గుమ్మాని కవతల పెట్టిందో లేదో సరస్వతి ఢభ్లున తలుపేసింది. సుబ్బమ్మ ఉలిక్కిపడి వెనక్కి చూసింది. "నిద్రపోతుంది కాబోలు" అనుకుంది. సరస్వతి తలుపు గడియవేసి మంచంమీద దభాలున పడి వెక్కి వెక్కి ఏడవసాగింది. ఏడుపుతో నిలువెల్లా కంపించిపోతూంది; తలగడ తడిసిపోతోంది; తలనొప్పి తీవ్రతరమైంది.

సరస్వతికి మధ్యాహ్నంనుంచీ తలనొప్పి వస్తోంది. వాళ్లు సినీమాకి వెళ్తున్నా తను వెళ్లకూడదనుకుంది. కాని సుబ్బమ్మ పరిస్థితిని చూసి ఆమె ఉద్దేశాన్ని ఊహించినందువల్ల, తనని "సినీమాకి వస్తావా?" అని అడిగి తన చేత "తలనొప్పితో ఎలా ఒస్తాననుకున్నారు?" అనిపించుకోలేదని సరస్వతికి ఉక్రోషం వచ్చింది! అందరూ తనని నిర్లక్ష్యంగా చూస్తున్నారని ఏడుపు మొదలు పెట్టింది!

బయట సైకిల్ బెల్ మోగింది. భర్త ఒచ్చాడని గ్రహించి ఏడుపు హెచ్చించింది సరస్వతి. దీర్ఘశృతితో, తీవ్రధ్వనితో రాగాలాపన చేసింది. శాస్త్రి దబెదబ తలుపుమీద కొట్టాడు. తలుపు తీసింది.

ఆమె అందమైన ముఖం కన్నీటి చారికలతో అసహ్యంగా తయారైంది శాస్త్రి నవ్వుతూ "ఏడుపుమొహం" అన్నాడు. సరస్వతి అతని ముఖంలోకి తీవ్రంగా చూసి తీరిగ్గా తడిసిన తలగడా స్థానంలో మరొకటి ఉంచి తలను మెత్తటి దిండులో దూర్చి సన్నగా ఏడవడం మొదలు పెట్టింది. శాస్త్రి చూపిన నిర్లక్ష్యమే ఈ నూతన విలాపానికి హేతువు. శాస్త్రి ఏడుపు మానుకుందేమోనని చూశాడు; కితకితలు పెట్టాడు. నవ్వొస్తున్నా ఏడిచింది సరస్వతి.

శాస్త్రి ఈజీ ఛైరులో పడుకుని కొత్తగా కొన్న 'వుడ్‌హౌస్' నిశ్చింతగా చదవడం మొదలుపెట్టాడు. సరస్వతి తన సత్యాగ్రహం విఫలమైందని గ్రహించింది. అతనేం చేస్తున్నది ఓరకంట చూసింది. అతను ముసిముసినవ్వులు నవ్వుతున్నాడు! సరస్వతి లేచింది కొంతసేపు అతనిపక్కనే నిలబడింది. శాస్త్రి తలఎత్తి చూడలేదు. గిరుక్కున వెనక్కి తిరిగి విసురుగా పెరట్లోకి నడిచి శుభ్రంగా ముఖం కడుక్కుంది. ఫ్లాస్కులో కాఫీ కప్పులోపోసి తెచ్చింది. "కాఫీ" అంది. శాస్త్రి కప్పు తీసుకుని చదువుతూనే తాగుతున్నాడు. సరస్వతి ఒక క్షణం సందేహించి వెనక్కి తిరిగింది. శాస్త్రి ఆమె చెయ్యి పట్టుకున్నాడు. సరస్వతి అతని ముఖంలోకి చూస్తూ నిలబడిపోయింది. శాస్త్రి కుర్చీలోంచి లేచి ఆమెను రెండుచేతుల్తోటి అందులో కూర్చోపెట్టాడు. తను పక్కనే ఉన్న స్టూలుమీద కూర్చున్నాడు. "నీలాలకా, ఏల నీ యలుకా!" అన్నాడు.

సరస్వతి మాట్లాడలేదు.

"పలుకరాదటే చిలుకా!" అన్నాడు శాస్త్రి. సరస్వతి ఎంత ప్రయత్నించినా నవ్వకుండా ఉండలేకపోయింది.

శాస్త్రి అడిగాడు "ఏల గాలను లాడిక కన్నీరు కార్చుటకు?" సరస్వతికి ఏం చెప్పాలో తెలియలేదు. నేలమాపులు చూస్తూ ఉండిపోయింది.

"చెప్పవేం?" శాస్త్రి కంఠంలో కారిన్యం కనపడుతోంది. సరస్వతి బెదిరిపోయింది. లేడి కళ్ళతో శాస్త్రి కళ్ళలోకి చూసింది. శాస్త్రికి ఆ ముఖం చూస్తుంటే ముద్దొచ్చింది. లాలనగా ఆమె చెయ్యి తన చేతులోకి తీసుకుని మృదువుగా అడిగాడు. "ఏందుకేడిచిందీ వివరిస్తే వీడుకూడా తోడుగా ఏడవడానికి వీలుంటేది కదా!" సరస్వతికి నవ్వాలో ఏడవాలో తెలియలేదు;

"మనం ఇల్లు మారిపోవాలండి" అన్నది సరస్వతి.

"ఏం? పెరట్లో చెట్లమీద వర్షం కురుస్తోందనా?" అన్నాడు.

సరస్వతికి కోపం వచ్చింది. అలా ప్రతీది తేలికగా తీసుకుంటున్నాడు అతను. తనెలాగ అతనికి నచ్చచెప్పడం?

"ఇంత మంచి ఇల్లు మరొకటి దొరుకుతుందా?" అన్నాడు శాస్త్రి. శాస్త్రి దారిలో కొస్తున్నా

> "నాకు రాళ్ల నెక్లెస్ కొనండి. మీరు సెర్జిసూట్లు వేసుకోండి. నాకు సిల్కుచీరలు తెండి. అప్పుడు మీ హోదాకి తగినట్లుంటుంది," గబగబా అనేసింది సరస్వతి. శాస్త్రి నిర్ఘాంతపోయాడు.

ఆంధ్రపత్రిక

సచిత్ర వారపత్రిక

సంక్రాంతి సంచిక

కథానికల పోటీ

మొదటి బహుమతి రు. 75 రెండవ బహుమతి రు. 50.

రచనలు చేరవలసిన ఆఖరుతేది 10-12-55

ఆంధ్రపత్రిక - సచిత్ర వారపత్రిక 1956 సంక్రాంతి ప్రత్యేక సంచిక ప్రచురణ పురస్కరించుకుని కథానికా రచనకు ప్రోత్సాహమివ్వవలెననే ఉద్దేశంతో పోటీ జరపాలని నిశ్చయించాము.

పోటీకి వచ్చే కథానికలలో శ్రేష్ఠమైన రెండు రచనలకు రు. 75, రు. 50 బహుమతు వ్వబడతాయి.

సామాజిక ఇతివృత్తాలుగల స్వతంత్ర రచనలే పోటీకి స్వీకరించబడతాయి.

పోటీ కథానికలు మా కార్యాలయానికి 1955 డిసెంబరు 10 వ తేదీలోగా చేరాలి.

బహుమతుల గురించిన తుది నిర్ణయాధికారం సంపాదకులకే ఉంటుంది.

పోటీకి పంపే కథానికలకు రేపర్లపైనా, రచన మొదటి పుట పైనకూడా స్పష్టంగా "ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక సంక్రాంతి కథానికల పోటీకి" అని వ్రాయాలి.

రచనలు తెల్ల కాగితాలలో సిరాతో ఒకే వైపున వ్రాసి పంపాలి.

బహుమతి నిర్ణయం అనంతరం ప్రచురణకు స్వీకరించబడని రచనలను త్రిప్పి పంపగోరే రచయితలు తమ రచనలతో పాటే తిరుగు పోస్టుకు అవసరమైన స్టాంపులు జతపరిచి పంపాలి.

సంక్రాంతి సంచికకు గాను ఇతర వ్యాసాలు, కథానికలు, చిత్రాలు, ఫొటోలు పంప దలచిన వారు కూడా 1955 డిసెంబరు 10 వ తేదీలోగా మా కార్యాలయానికి అందేటట్లు పంపాలి. చిత్రాలు ఇండియన్ ఇంక్‌లో వ్రాయాలి. ఫొటోలు గ్లాసీ ప్రింట్స్ మాత్రమే; కార్డు సైజుకి తక్కువ కాకుండా ఉండాలి.

రచయితలు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని మా సంకల్పాన్ని జయప్రదంగా నెరవేర్చగలరని ఆశిస్తున్నాము.

—సంపాదకుడు.

డని సరస్వతి సంతోషించింది. "ఉన్నాయిట" అంది.

"ఉంటాయి. కాని ఆరుగురికి సరిపోయే ఇల్లంటే ముప్పై రూపాయలేనా అడుగుతారు. ఈ ఇంటి యజమాని మన బంధువు కనుక ఇరవై ఇస్తే ఊరుకుంటున్నాడు" అన్నాడు శాస్త్రి. "ఇద్దరు మనుషులకోసం ఆరుగురికి సరిపడే ఇల్లెందుకు?" అంది సరస్వతి. శాస్త్రి తెల్లపోయాడు.

"అయితే - వేరే కాపరం - అంటావా" అన్నాడు. "నేనేం మహారాణీని కాను నా మాట చెల్లించాల్సి వస్తుందని బెదిరిపోవడానికి." అని విసురుగాపోయి దుప్పటి ముసుగు పెట్టుకుని పడుకుంది. తలనొప్పి కొద్దిగా తగ్గిందేమో నిద్ర పట్టేసింది. శాస్త్రి ఆందోళనగా పచారు చేస్తున్నాడు.

ఒక గంట అలా గడిచాక సరస్వతికి మెలకువ వచ్చింది. చాలా ఆకలిగా ఉంది. వంట ఇంట్లో ఎలకలు రొద చేస్తున్నాయి. లైటు వేయగానే తలో దారిని పరుగెత్తాయి.

శాస్త్రికి భోజనం చెయ్యాలని లేదు. ఆఫీసునుంచి రావడం ఆకలిగానే వచ్చాడు. భార్య మాటలు, చేతలు చూడగానే కడుపు నిండిపోయింది.

"వడ్డించాను. లేవండి" అన్నది సరస్వతి. "ఆకల్లేదు" అన్నాడు శాస్త్రి అతనికి ఆకలి ఎందుకులేదో గ్రహించిన సరస్వతి "ఇంకెప్పుడూ అలా చెయ్యనులెండి" అన్నది. ఆమె కంఠంలో జీరలు కనపడి తల పైకెత్తాడు శాస్త్రి. సరస్వతి ఏడుస్తోంది. "ఎవరీ సరస్వతి!" అనుకున్నాడు శాస్త్రి. "దీని హృదయాన్ని లక్కతో చేసి ఉండాలి దేవుడు!" "నువ్వూ వడ్డించుకో!" అన్నాడు. సరస్వతి బుద్ధిమంతురాలులా కూర్చుంది.

"ఎప్పుడూ లేనిది గ్లాసులు తళతళా మెరుస్తున్నాయేమిటి?" అన్నాడు శాస్త్రి. "ఈ వేళ పనిమనిషి రాలేదు." శాస్త్రికి నవ్వొచ్చింది. "అయితే - ఎవరు తోమేరు వీటిని?" "దాసీదాన్ని నేనున్నానుగా" అంది సరస్వతి. "అంతఇష్టం లేకపోతే ఎందుకు తోమేవు?" శాస్త్రి తీవ్రంగా అన్నాడు. "ఎవరిపనులు వాళ్లు చేసుకోడంలో వింతఏముంది?" అంది సరస్వతి.

శాస్త్రి అర్థం చేసుకున్నాడు, అంట్లు తోమవద్దని తనతల్లి చెప్పిందని సరస్వతి ఏడుస్తోందిగాని అంట్లు తోమడం ఇష్టంలేకా, కష్టంఅనీ, కాదు అని. జాలిపడ్డాడు సరస్వతినిచూసి. "రేపు అమ్మతో చెప్తాను రేపు సరస్వతిని అంట్లు తోమడంలాంటి పనులు చెయ్యనివ్వకు. అని" అన్నాడు.

సరస్వతి మొదలు పెట్టింది "మీ జీతం ఎంతండీ?"

"ఎంతయితేనేం?"

"రామమ్మగారు ఆవిడ కొడుకుజీతం మీదానికంటే ఎక్కువంటోంది." శాస్త్రి పకలపడి నవ్వాడు. "అవునే! వాడి ఏడాది జీతం నాజీతానికి రెట్టింపు ఉంటుంది" అన్నాడు.

"రామమ్మగారు నెక్లెసు చేయించుకుంది మరి!"

సరస్వతికి శాస్త్రి నెక్లెస్ చేయించలేడు; నెక్లెసేకాదు ఏ నగా చేయించలేడు. అందుచేత నోరుమూసుకుని గబగబా అన్నం తినడం సాగించాడు.

"ఏమండీ నాకూ అలాంటి నెక్లెస్ చేయించుకోవాలనుందండీ!"

"మజ్జిగపొయ్"

"చాలాబావుంది. ఎంత శాంతం వహిస్తున్నారు! చవకకూడాను"

"ఉప్పు"

"మూడుకాసులు చాలు"

"పచ్చడీ?"

"అవును. నేనడిగేసరికి ఉండదు. వాళ్లకి వాళ్లకి అయితే ఉంటుంది."

★ రాళ్ల నెక్లెస్ ★

శాసనసభ్యుడొకాయన ఒక షాపువాడికి చాలా బాకీ ఇవ్వ తేలాడు. ఒకరోజున బజార్లో షాపువాడు ఆయనకి తటస్థ పడ్డాడు.

షాపువాడు: "సార్, మీకు మొన్న బిల్లు పంపించాను. అందిందా అండి".

శాసనసభ్యుడు: "అందింది కాని, మూడుసార్లు పరిశీలిస్తే గాని ఏ బిల్లూ పాస్ చేయడం మాకు అలవాటు లేదోయ్."

"మతిఉంటే మాట్లాడుతున్నావా? పైవాళ్లెవరు?"

"కట్టుకున్న పెళ్ళాం అంటే అలాగే ఉంటుంది"

చిదానంద స్వరూపుడు శాస్త్రి!

ఆమె మాటలకి నవ్వేశాడు.

"నేను నిన్ను కట్టుకున్నానా? మావాళ్లు నన్నే నీకట్టబెట్టేశారు"

"అవును. అన్నట్టు నా—మన కట్నం సొమ్ము ఏమైంది?"

"నాన్న అక్క పెళ్లికి చేసిన అప్పు తీర్చేశాడు."

"అది నా డబ్బు."

"ఏ అమ్మాయ్! ఆ డబ్బు ఇక నీదెలా అవుతుంది? డబ్బిచ్చేస్తానన్నా దిరేస్తావా?" సరస్వతి తల దించుకొని మెత్తగా నవ్వుతూంది.

"నీ డబ్బూ కావాలి, నీ 'పీడా' కావాలంటే ఎలా?" అన్నాడు.

"ఆ డబ్బొద్దులెండి. ఇప్పుడు మీ సంపాదన ఏం చేస్తున్నారు? అదంతా నాది. తెలుసా?"

"అందులో సగమే నీది."

"అదిల్లా పడెయ్యండి. నెలనెలా నా డబ్బు నాకియ్యండి. ఆ డబ్బంతా వెడితే పది నెక్లసులొచ్చేవి"

"పిచ్చిపిల్లకి లెక్కలు కూడా ఒచ్చున్నమాట!"

"మనం వేరే ఉంటే ఆ డబ్బు మిగులుతుంది" అంది సరస్వతి.

శాస్త్రి వివరించాడు: "నాన్నకొచ్చే జీతం వంద లోపు.. రామం చదువు, శకుంతల పెళ్ళి, అమ్మకి మందులూ, అందరికీ తిండి, ఎన్నింటికి సరిపోతుంది చెప్పు? శకుంతల పెళ్లి అవనీ తరవాత వేరే ఉందాం. నీకుమాత్రం ఒక్కర్తివీ ఉంటే ఏం తోస్తుంది? నేను రోజూలో సగం వీధిలోనే ఉంటాను కదా..." ఇంత లెక్చరూ సరస్వతి మంచి పిల్లలాగే వింది. శాస్త్రి చేతులు కడుక్కుంటూంటే "నాకు వేరే ఉండాలనే ఉంది" అంది. శాస్త్రి తెల్లపోయాడు.

"సినీమా ఏం బాగులేదు. ఒదిన మంచి పని చేసింది" అంటూ రామం వచ్చాడు.

*　　*　　*

"బీచి కొస్తావే సరస్వతీ?" శాస్త్రి అడిగాడు. సరస్వతి ఒస్తానంది. "రామం బీచికి పోదాం బట్టలు వేసుకో" అన్నాడు శాస్త్రి. సరస్వతి తన పెట్లో ఉన్న వాసన నూనె ఆప్యాయంగా వాడి జుత్తుకిరాసి అతి శ్రమతో సూర్యకిరణాలకన్నా తిన్నగా ఉండే పాపిడి తీసింది. అదంతా ఎంతో ఆనందంతో చూస్తున్నాడు శాస్త్రి.

బీచిలో ఓ చోట జేబురుమాలు పరిచి దానిమీద కూర్చున్నాడు శాస్త్రి. రామం దూరంగాపోయి పిచ్చిగూళ్ల నిర్మాణంలో మునిగిపోయాడు......

..."రామం ఇంజనీరు అవుతాడు" సరస్వతి వాణ్ణిచూస్తూ అంది. సముద్రాన్ని చూస్తూన్న శాస్త్రి అటు చూసి నవ్వి, "నాన్న చదివించక్కర్లేదూ!" అన్నాడు. సరస్వతి ఆలోచనలో పడింది: "ఆ ఖర్చు మీరు భరించండి" అంది. "మనిద్దరం వేరే ఉండాలంటావు..." అన్నాడు శాస్త్రి.

"రామాన్ని మనతో తీసుకుపోదాం" అంది సరస్వతి.

ఒక కొంకిరంగు అమ్మాయి తన రాళ్ల నెక్లసును వీలైనంత 'ఎక్స్పోజ్' చేస్తూ కనిపించింది. వయ్యారంగానడవాలని ఆఅమ్మాయి పడే శ్రమచూసి శాస్త్రి నవ్వేడు. "ఆభరణాలు అందానికి దోహదంచేయకపోయినా ఆత్మవిశ్వాసాన్ని అధికంగా పెంచుతాయి. నేను కాలేజీలో చేరిన కొత్తలో అందరూ నన్నుచూసి హేళనగా నవ్వుతున్నారనుకునేవాణ్ణి. మావయ్య ఈవాచీ కొనిచ్చాడు. దాంతో రొమ్మువిరుచుకు నడవడం అవీ అలవాటయ్యాయి" అన్నాడు. "ఆడవాళ్లకీ అంతేకదూ!" అని అడిగింది సరస్వతి. "అవును." పరధ్యానంగా అన్నాడు శాస్త్రి. "అయితే నాకు రాళ్ల నెక్లస్ కొనండి. మీరు సెకెండ్‌హాండ్ సూట్లు వేసుకోండి. నాకు సిల్కు చీరలు లెండి. అప్పుడు మీ హోదాకి తగినట్టుంటుంది." గబగబా అనేసింది. శాస్త్రి నిర్ఘాంతపోయాడు.

"ఇక లేద్దామా?" అన్నాడు. 'రామం రారా!' అని పిలిచాడు.

రామం అప్పుడే నాలుగుగూళ్లు కట్టేశాడు. అయిదోది నిర్మాణంలో ఉంది. పాదంమీద తడిఇసకపోసి మెత్తుతున్నాడు. అన్నయ్యకేకవిని తొందరగా నిలబడి పరుగెత్తాడు. గూడు కూలిపోయింది. వెనక్కి చూసి బట్టలు దులుపుకుంటూ ముందుకు పరుగెత్తాడు.

తండ్రితో ఆ విషయం ఎలా చెప్పడమా అని ఆలోచిస్తున్నాడు శాస్త్రి. ఆయన ఆఫీసునుండి రాగానే చెప్పేద్దామనుకున్నాడు. కాని ఆయన అలిసిపోయిన ముఖాన్ని చూసేక నోరు మెదపలేకపోయాడు. "శాస్త్రీ! ఆఫీసుపనిమీద ఒక టెలిగ్రాం ఇవ్వాలి వెళ్లలేను; నువ్విచ్చిరా నాయనా" అన్నాడాయన. శాస్త్రి టెలిగ్రాంఇచ్చి పార్కులోకిపోయి కూర్చున్నాడు.

అతని చుట్టుపక్కల ఎవరూ లేరు, పైన మెర్క్యురీలైటుచుట్టూ భజనచేసే పురుగులు తప్ప. ఏడుపు ముంచుకొచ్చింది. అసలు ఆ వయస్సులో ఉద్యోగం చేయనివ్వడమే సిగ్గుచేటు; పైగా ఆయన దగ్గర్నుంచి వెళ్లిపోవడమా...? వెళ్లకూడదు అన్నాడు పళ్లు బిగించి...కాని సరస్వతి ఊరుకోదు.

వేరే ఉండాలని ఆమె ఆరాటం. ఇల్లంతా నరకం చేసేస్తోంది తన మాట నెగ్గించుకోడానికి. వేరుగా ఉంటే వాళ్ళ జీతంలో చాలా భాగం మిగులుతుందని ఆమె ఊహ! కాని అప్పుడు కూడా నెల నెలా వాళ్ళకి కొంత సొమ్ము ఇస్తూనే ఉండాలని నిర్ణయించుకున్నాడు శాస్త్రి. ఆ రాత్రి భోజనాలయ్యాక ఆ విషయాన్ని గురించి ప్రస్తావించాలనుకున్నాడు.

*　　　*　　　*

కుటుంబం రెండు ముక్కలైన పదిహేను రోజుల వరకు తండ్రికి మొహం చూపించలేక పోయాడు. శాస్త్రి. శాస్త్రి బిక్కు బిక్కుమంటూ 'వాళ్ళ' ఇంట్లో అడుగు పెట్టాడు.

"అలా చిక్కిపోతున్నావేమిరా నాయనా" అన్నది తల్లి. ఏం మాట్లాడలేదు శాస్త్రి. "సరస్వతి కులాసాగా ఉందా? అంత పనీ ఒకర్తే చేసుకోవాలి." "ఆ కులాసాగానే ఉంది. నీ ఒంట్లో ఎలా ఉంటోంది? నడుం నొప్పి తగ్గినట్టుందా?" అడిగాడు శాస్త్రి. ఆవిడ కాఫీ కలుపుతోంది. ఆవిడ ఆరోగ్యమే తిన్నగా ఉంటే తనేం అడిగి ఉండేవాడో! శాస్త్రికి తెలియదు.

రామం దూరంగా నిలబడి బిక్క మొహం వేసుకూర్చున్నాడు. వాడికి అన్నయ్య కొత్తవాడై పోయాడు. శాస్త్రి సంచీలోంచి బిస్కట్ల టిన్ను తీసి వాడికిచ్చాడు. 'నాన్న గారికి...' అని రెండు ఓవల్టిన్ టిన్నులు తీసి ఇచ్చాడు సంచీలోంచి రెండు చీరలు తీసి 'నీ కేది కావాలే?' అని శకుంతల నడిగాడు. శకుంతల ఓ చీర చూపించి ఖరీదడిగింది. "నలభై" అన్నాడు శాస్త్రి. "ఒద్దు బాబూ! అంత ఖరీదు నాన్న భరించలేరు" అన్నది శకుంతల.

శాస్త్రి తను ఆ క్షణంలో చచ్చిపోతే బాగుండుననుకున్నాడు. తన డబ్బు వేరు. తన తండ్రి డబ్బు వేరు. తన టూత్ పేస్టు దగ్గర్నుంచీ అడక్కుండా ఉపయోగించుకున్న శకుంతల—ఇలా అయిపోయింది! చిరునవ్వు తెచ్చి పెట్టుకుని "నేనే కొన్నాను. పండుగ పదిహేను రోజుల్లో ఉంది" అన్నాడు.

తండ్రి చెప్పుల చప్పుడు విని శాస్త్రి తల వంచుకున్నాడు.

"శాస్త్రీ! రావడమే లేదేంరా? నేను ఆఫీసునుంచి రావడమే వచ్చి ఒస్తాను. నువ్వు కూడా......" ఆయన కంఠం రుద్ధమైంది. ఆయన ఒచ్చినట్టు ఎలా పసికట్టేడో చిరాలతో ప్రత్యక్షమయ్యాడు షావుకారు. "అరవై రూపాయలండి ఈ నెల" అని నల్లిలా నిలబడ్డాడు.

శాస్త్రి తండ్రివేపు చూస్తున్నాడు. ఆయన భార్యవేపు చూశాడు. ఆవిడ శాస్త్రి వేపు చూసింది.

'అబ్బాయి దగ్గర ఏమైనా ఉందేమో?' అన్నది సుబ్బమ్మ. 'వాడి దగ్గర ఉందో లేదో. కొత్త సంసారం —" అన్నాడు తండ్రి. శాస్త్రి నోట్లు తీసి షావుకారుకిచ్చాడు.

"మీ రెప్పుడూ ఇబ్బంది పడకండి...వీడింకా సగం బతికే ఉన్నాడు" అన్నాడు శాస్త్రి. "భోంచేసి వెళ్దువుగాని..." అన్నది తల్లి. రామం ఆనందంతో గంతులు వేశాడు.

సరస్వతి వండిన తిండి తిని జీవాన్ని చంపుకున్న శాస్త్రికి తల్లి వడ్డించగా తిన్నది అమృత తుల్యంగా ఉంది.

శాస్త్రి ఇంటికి వెళ్ళేసరికి తొమ్మిదైంది. సరస్వతి తలుపులు తెరచిఉంచే నిద్రపోతోంది.

శాస్త్రికి గుమ్మంలో ఓ ఊరకుక్క ఎదురైంది.

శాస్త్రి ఆకు చెప్పుల్ని ఛిన్నాభిన్నం చేసి, మెజోళ్ళని చీల్చి చెండాడి తొందర పనిమీద నిష్క్రమిస్తోంది అది.

దానికి పాడుపనులు మాత్రమే చాతవును అందుకే శాస్త్రి దాన్ని బూటుకాలితో తన్నాడు.

అది అరచింది. సరస్వతి కంగారుగా లేచింది.

వంట ఇంట్లో లైటు వెలుగుతోంది.

సామానుల గదిలో లైటు వెలుగుతోంది.

పెరట్లో పెరటి తలుపు వేసిఉన్నా లైటు వెలుగుతోంది.

కుంపటిమీద పాలు ఎన్ని మార్లు పొంగేయో బొగ్గులు ఆరిపోయాయి; కంపు ప్రబలంగా ఉంది.

"మీరింత ఆలస్యంగా వస్తే ఏలా వచ్చేది!" అన్నది సరస్వతి.

అందుకని ఇలా లైట్లు వెలిగించి, కుంపటిమీద పాలుంచి తలుపులు తెరచి నిద్రపోతారా? ఎంత కరెంటు ఖర్చు? ఇంట్లోకి కుక్క దయచేసింది. మనిషేనా అంతే.." అన్నాడు శాస్త్రి.

సరస్వతి మాట్లాడకుండా వంట ఇంట్లోకి నడిచింది. ఉట్టిమీద గిన్ని తలక్రిందుగా ఉంది. మూలనో ముసలిపిల్లి పవ్వళించి ఉంది.

"ఇలాటివన్నీ అమ్మ జాగ్రత్తగా చూసేది. దీనికి ఏకోశానా జాగ్రత్తనేది లేదు" అనుకున్నాడు శాస్త్రి. సరస్వతి దబ్బలాడుతుందని కంచం ముందు కూర్చున్నాడు శాస్త్రి. "ఛీ! ఏం బాగులేదు" అని లేచిపోయాడు. సరస్వతి ఏడుపు మొదలు పెట్టింది తీరికగా కూర్చొని.

సరస్వతికి శోకదేవత వరం ఉంది.

కన్నీరు సరస్వతికి విధేయురాలు.

సరస్వతికి ఏడుపులో అన్ని రాగాలూ వచ్చును.

'తనకి వంట చేతకాదు. నిజమే. కాని పదిహేనురోజులనుంచి నోరు మూసుకుతిన్న మనిషికి ఈవాళేం వచ్చింది?'

సరస్వతి ఈ ఆలోచనలో స్థాయి పెంచింది.

ఆడవాళ్ళకి దేవుడిచ్చిన ఆయుధం ఏడుపు.

ఏడుపు శాస్త్రిని లొంగతీయగలదు.

సరస్వతి కన్నిటిలో శాస్త్రి మనసు కరిగిపోయింది.

సరస్వతి వంట బాగానే చేస్తుందన్నాడు.

సరస్వతి నమ్మనట్లుగా చూసింది.

కాని తను ముందే భోజనం చేశానన్నాడు.

సరస్వతి కోపం వచ్చింది.

ఇంకెప్పుడూ అలా చెయ్యనన్నాడు.

సరస్వతి కన్నీరు స్వయంగా తుడిచాడు.

సరస్వతి అతని కోరిక నిరాకరించలేక తిన్నట్టు తింది.

నెల గడిచింది ఆరోజు తర్వాత.

శాస్త్రి ఇల్లు నరకంలా తయారైంది సరస్వతి యాజమాన్యంలో.

కొత్తగా పార్టీలో చేరిన సభ్యుడు: "తిరోగామి అంటే ఎవరండీ?"

కార్యదర్శి: మనపార్టీ విడిచి విడిచి అవతల పార్టీలో చేరే వాడు తిరోగామి."

సభ్యుడు: "అయితే అవతల పార్టీనుంచి మన పార్టీలోకి వచ్చే వాడు?"

కార్యదర్శి: "పురోగామి."

★ రాళ్లనెక్లెస్ ★

అక్కడ తండ్రి తను దగ్గరలో లేనందు వల్లనే బెంగతో చిక్కి శల్యమైపోతు న్నాడు.

అక్కడ డబ్బులేదు.

ఇక్కడ సుఖంలేదు.

తిరిగి ఏకకుటుంబంగా ఉండాలని శాస్త్రి కోరిక. సరస్వతి గృహకృత్యాలు కొన సాగించడంలో తన చేతకానితనానికి అత్త గారి దగ్గర చెప్పుదెబ్బలు తింటుతున్నా ఒప్పు కుంటుందికాని అందరూ కలిసి ఉండడానికి ఒప్పుకోదు.

రెండు నెలలు సెలవు పెట్టాడు శాస్త్రి.

సాయంత్రం ఇంటికొచ్చి సరస్వతిని పిలి చాడు. రాళ్లనెక్లస్ స్వయంగా ఆమె మెడలో తగిలించాడు.

సరస్వతిముఖం ఆనందంతో వెలిగి పోయింది. ఆమె అందమైనమెడ నెక్లస్ కాంతికి మెరిసిపోయింది.

"డబ్బెక్కడిదండీ?" అడిగింది నవ్వుతో.

శాస్త్రి సీరియస్‌గా మొహంపెట్టి "మా కంపెనీ సొమ్ము కొట్టేశాను" అని నెమ్మ దిగా చెప్పేడు.

> **చిత్ర నిర్మాత దర్శకునితో:** "ఏమిటి, మన హీరో, హీరో యిన్‌లు ప్రేమదృశ్యాల్లో అలా చప్పగా నటిస్తున్నారేం?"
>
> **దర్శకుడు:** "వాళ్ళిద్దరూ కిందటి నెలే పెళ్ళిచేసుకున్నారు లెండి."

సరస్వతి నిర్ఘాంతపోయింది. "అలా... ఎందుకు... చేశారు? కొంపతీసి..."

శాస్త్రి నవ్వేడు.

"ఆ కంపెనీలో నన్నడగడానికి నోరెవరికి వస్తుంది? నాలుగు నెలల క్రితం పడిపోయే కంపెనీని ఒంటిచేత్తో నిలపెట్టిందెవరు?" అన్నాడు గంభీరంగా.

"నాకు భయంగా ఉంది" అన్నది సర స్వతి నెక్లసును వేళ్లతో సవరిస్తూ.

"నీ క్కావలసిన వస్తువు నీ కొచ్చింది. తర్వాత ఏమైతేనేం?" అన్నాడు శాస్త్రి.

సరస్వతి అతని ముఖంలోకి జాలిగా చూసింది.

ఎనిమిది గంటలైంది.

తలుపు తట్టారెవరో. శాస్త్రి మంచం క్రిందదూరి కూర్చున్నాడు. సరస్వతి భయ పడుతూ తలుపుతీసింది. శాస్త్రి స్నేహి తుడు శంకరం!


శంకరం కుర్చీలో కూర్చొని: "శాస్త్రి గాడు ఏమైనాడు? సినిమాకి వెళ్లుదా మన్నాడు" అన్నాడు. శాస్త్రి మంచం క్రిందినుంచి వచ్చాడు. "అదేమిట్రా గాడిదా!" అన్నాడు శంకరం. "కింద డబ్బులు పడిపోయాయిలే" అన్నాడు శాస్త్రి.

శాస్త్రి, శంకరం ఇంగ్లీషులో నెమ్మ దిగా మాట్లాడుతున్నారు.

"ఈ ప్లాను జయప్రదం అవుతుందనే నమ్మకంలేదురా. తీరా నువ్వు పోలీసులతో పోతే శ్రీమతి పుట్టింటికి దయచేస్తుందేమో!" అన్నాడు శంకరం.

"ఫరవాలేదు. పుట్టింటికెళ్లినా ఏ ప్రాణం మీద కొచ్చిందనో టెలిగ్రాంఇచ్చి రప్పిం చవచ్చు. అసలు వెళ్లదు సిగ్గుచేత. వాళ్లది పల్లెటూరు. అక్కడివాళ్లు ఇతరుల గొడవ లంటే ప్రాణంగా చూస్తారు. నా గురించి తరిచి తరిచి అడుగుతారని తెలుసు దానికి" అన్నాడు శాస్త్రి.

బూట్లచప్పుడు విని సరస్వతి ఉలిక్కి పడింది. పోలీసు ఇనస్పెక్టరు ఇంట్లోకి



పిగిలిపోయినవల్ల
పొగమంచు తెరలెల్ల

—ఫొటో: ఎస్. కె. విఠల్.

వచ్చాడు. ఓపోలీసు మాత్ ఆర్గన్ ఊదాడు. (సినీమాల్లో ప్రభువులరాక సూచించేధ్వని). శాస్త్రి నవ్వుతున్నాడు. "ఇటువంటప్పుడు నవ్వేలా ఒస్తుందండీ" అన్నది సరస్వతి. "ఏడిచి ఏం చేస్తాం!" అన్నాడు శాస్త్రి. 'ఉత్తరాలురాస్తూ ఉంటానులే' అని పోలీసులతో నిష్క్రమించాడు శాస్త్రి, శంకరంతోడుగా.

సరస్వతి కూలబడిపోయింది. సిన్సియర్ గా ఏడిచింది. నెక్లస్ తీసి విసురుగా (పరుపు మీదకే) విసిరేసింది. మంచంమీద పరుండి గట్టిగా ఏడవడం మొదలు పెట్టింది. పన్నెండుదాటాక నిద్రపట్టింది సరస్వతికి.

ఎన్నో పీడకల లొచ్చాయి.

ఓ కలలో నెక్లెసు పెద్ద మండ్రగబ్బగా మారిపోయింది.

ఆ రోజున రోజూకంటె ముందు తెల్లవారింది. తనెక్కడ లేపుతుందోనని దొంగ గుర్రుపెడుతూ ఆయన కనిపించలేదు మంచంమీద.

సరస్వతి 'స్టౌ' వెలిగించలేదు.

ఏం తోచటంలేదు. తీరికగా ఏడవాలని ఉంది. కాని ఓపికలేదు. అలాగే ఇంటికప్పు వేపు మాస్తూ పడుంది.

రామం మనస్సులో మెదిలాడు. వాడెప్పుడూ తనని వాగిస్తూ ఉండేవాడు.

తనకి తోడుగా శకుంతల ఉండేది. తను కాఫీ కాచకుండా కాఫీ ముందుకొచ్చేది.

తను వాళ్ళతో ఉంటే ఇంత బిక్కుబిక్కుమంటూ ఉండేదా? అక్కడనుంచి వచ్చేయడం పెద్ద పొరపాటు అనుకుంది.

వాళ్లకి తెలుసునో తెలియదో ఆయన జైలు కెళ్లినట్లు. తెలియక పోవడమే మంచిది. కాని తెలియకుండా ఉంటుందా?

తెలుస్తుంది. తన నే తిట్టి పోస్తారు.

"నీ నెక్లస్ కోసమే వాడు దొంగతనం చేశాడు" అంటారు.

అనేకేమిటి? నిజం కూడా అదే!

తను దొంగిలించమన లేదు.

కాని నెక్లస్ కోసం గొడవ చేసింది. అంత పట్టుదల ఎందుకొచ్చిందో తనకి!

అందుకే ఇప్పుడు ఏడుస్తోంది.

చేసుకున్న దానికి అనుభవించాలి.

ఒంటిగంట అవుతుంటుంది. 'కీ' ఇవ్వక టైంపీసు ఊరుకుంది.

శంకరం వచ్చాడు కేరీర్ పట్టుకొని. హోటలు నుంచి తెచ్చాడుట పాపం.

శంకరం చెప్పాడు "జైలు కెళ్లే ముందు తల్లి తండ్రుల్ని చూడాలనుంది" అన్నాడుట శాస్త్రి. పోలీసులు ఒప్పుకున్నారట.

"పోలీసులు మంచివాళ్లే" అనుకుంది సరస్వతి.

★ రాళ్ల నెక్లెస్ ★

వాళ్ళందరికీ జ్వరాలుట. తను అక్కడికి వెళ్తే . . . !

ఏ మొహం పెట్టుకుని?

భోజనం చేస్తుంటే శాస్త్రి జ్ఞాపకం వచ్చాడు. ఏడుపు ముంచుకొచ్చింది

సూర్యుడు తిరుగుతున్నాడు. సైకిళ్లు తిరుగుతున్నాయి.

చీకటి పడింది.

ఏడు కొట్టగానే తలుపును మూసింది సరస్వతి పిటికి సరస్వతి!

నాలుగు రోజులు పోయాక ఉత్తరం వచ్చింది. "నాకు ఆరు నెలలు వేశారు జైలు భోజనం బాగుంది. నెక్లసుకు నా నమస్కారములు. అందరూ క్షేమమని తలుస్తాను" అని.

సరస్వతి భోరున ఏడ్చింది.

ఒకరాత్రి పన్నెండు గంటలకి మెలుకువ వచ్చింది. పక్క వీధిలో ఏదో గోల. "పట్టుకోండి పరుగెత్తండి" అని. దొంగలు పడ్డారు కాబోలు.

సరస్వతికి దడా, వణుకూ పట్టుకున్నాయి. అరగంట గడిచేక ఆ కోలాహలం వాళ్ల వీధిలోకే వచ్చింది. దొంగలు కాదు వాళ్లు. ఆడుకుంటున్న కుర్రవాళ్లు.

మరునాడు బట్టలూ, ముఖ్యమైన వస్తువులు రిక్షాలో వేసుకుని అత్త వారింటికి బయలుదేరింది సరస్వతి. అందరూ మంచాల మీద ఉన్నారు. "రామ్మా! రా కూర్చో." అన్నది అత్తగారు హీన స్వరంతో. రామం కళ్ళు తెరిచి చూసి కళ్లు మూసుకున్నాడు. శకుంతల నిద్రపోతోంది. ముసలాయన పలవరిస్తున్నాడు.

డాక్టరొచ్చి ఏవో మందులిచ్చాడు. శకుంతలకి కాఫీ ఇవ్వచ్చన్నాడు. రామానికి హార్లిక్స్ ఇవ్వమన్నాడు. సుబ్బమ్మ భోజనం చెయ్యవచ్చన్నాడు. ముసలాయన ఓవల్టిన్ మాత్రం తీసుకోవచ్చన్నాడు.

ఎవరి కేది కావాలో అది అమర్చే సరికి సరస్వతి అలసిపోయింది. కాని ఆమె అలసటను లెక్క చేసేస్థితిలో లేదు.

తనని ఆయన ఎందుకు జైలుకెళ్ళిందీ అడిగి తేతినుబాధపడుతుందనిసుబ్బమ్మఅడగలేదు.

అసలు ఆ విషయమే ప్రస్తావించలేదు. ఎంత మంచిదో ఆవిడ!

తన ఆరోగ్యం గురించి మాత్రం అడిగింది.

సరస్వతికి అత్తగారంటే భక్తిభావం జనించింది!

శంకరం అక్కడికి వచ్చాడు.

వాళ్ళ కొత్త ఇంటికి వెళ్తే అక్కడ సరస్వతి లేదుట. ఏం జరిగిందోనని తనెంతో కంగారు పడ్డాడుట. సరస్వతి కనపడటం లేదని శాస్త్రికి టెలిగ్రాం ఇచ్చేడుట!

"టెలిగ్రాం ఎందుకిచ్చారు. ఆయనెంత కంగారుపడతారో" సరస్వతి కన్నీరు కార్చింది.

"శాస్త్రి వస్తానన్నాడు మరి" శంకరం చిన్నపిల్లాడిలా అన్నాడు.

పుట్టింటికి వచ్చిన కూతురు తల్లితో అంటోంది: "అమ్మా! మీ అల్లుడు వట్టి నాస్తికులైపోతున్నారమ్మా! పాపం పుణ్యం ఏమీ లేవంటారు. మొన్న, 'నరకం అంటూ లేదు, అది మనవాళ్లు ఊరికే ఊహించుకున్నదే' అని నాతో గంటసేపు వాదించారు."

తల్లి అంది: "అలాగు అయితే ఇంకా చెప్పవేం? ఆయన చెడిపోతుంటే చూస్తూ ఊరుకుంటామా? ఇక్కడ ఒక నెల రోజులపాటు ఉండమను. ఇద్దరం కలిసి ఆయనచేతే ఒప్పిద్దాం నరకలోకం ఉందో లేదో."

"ఎలా వస్తారు" సరస్వతి అమాయకంగా అడిగింది.

"ఎలాగేమిటి? రైలుమీద" అన్నాడు శంకరం.

ఆర్రాత్రే వచ్చాడు శాస్త్రి

సరస్వతి అతనిపాదాలమీదపడిపోయింది తెలివితప్పి.

ఏవో ఉపచారాలు చేశారు.

సరస్వతికి కళ్లు తెరవాలని లేదు. చెవులు వింటున్నాయి.

శాస్త్రి సెలవుపెట్టి స్నేహితులఇళ్లమీద పడ్డాడుట ఆంధ్రలోఉన్న స్నేహితులందర్నీ దర్శించాడుట! వాళ్లు ఎంతో ఇదైపోయి ఇంకా ఉండమన్నారుట. టెలిగ్రాం రాకపోతే ఇంకా అక్కడే నిద్రపోతూ ఉండేవాడుట!

"సరస్వతి ఎప్పుడు వాళ్ళఇంటికెళ్తే అప్పుడు తనకి టెలిగ్రాం ఇవ్వమని శాస్త్రి చెప్పాడు!

ఆ నెక్లసు డబ్బు స్నేహితులు తీర్చిన బాకీలబాపతు సొమ్మట!

"మనఇంటికి పోదాంపద" అన్నాడు శాస్త్రి "నేనుమాత్రం ఇక్కణ్నుంచి రాను. మీ కంపెనీగారిలో సామానులన్నీ తీసుకొచ్చెయ్యండి" అన్నది సరస్వతి. గడియారం ముళ్లు రెండూ పన్నెండుమీద కలుసుకున్నాయి. ★

ఒకకథలో మూడు సంగతులు

ఈ కథ ఒకడు చెప్పగా నేను విన్నాది.

దీని నిజా నిజాలు అరసేకన్న ఈ రోజుల్లో ప్రయాణంచేసేవాళ్ళ హడావిడి రైలుబంప్లె ఆలస్యాలు అవీ ఎలా వుంటాయో ఆలోచించడం ఉత్తమం. అయినా కథ చెప్పినవాడు ఒక 'కప్పు' 'కాఫీ'కోసం చెప్పినా చెప్పవచ్చు, వినేవాడు విస్తుపోతూ ఇష్పించేటప్పుడు, 'కప్పు' 'కాఫీ' కోసం చెప్పినా కథ కథే. అంతలో అందట్నీ కదిపి పారేస్తుంది అనుకోండి!

మొదట్లోనే హంసపాదు! ఆమె ఏ కులంరా అంటే చెప్పలేకపోయినాడు. కాని ఏ కులం అయితేం ఏ మతం అయితేం చూచిన పరిస్థితి ఎవణ్ణైనా సతిమతం గావిస్తుందన్నాడు. బురకాలో కప్పడివుండి పట్టాలమీద పడుకునివుందట తలొట్టుకుని. చచ్చిపోదామనే ఆమె వూహా అనుకోంటాను, ఏ రైలు క్రిందైనాసరే పడి. అయితే ఎంగుకంతి యిది ఆమెకు కలగాలో ఇప్పటికీ తన కనూహ్యమన్నాడు కథకుడు కథకునికే అనూహ్యమైనప్పుడు మనకు ఊహించడానికి సాధ్యమౌతుందా?

అయితే బురకా శరీరాన్నే కప్పివుంచింది కాని మెడను తలకట్టును కప్పివుంచలేదు. ఆ రెండూ చూస్తే ఒకటె బంగారు చాయ రెండోది నల్లని రాతుసిబొగ్గు చాయ. మెడ క్రిందయి తలకట్టు పైనవడంచేత పై వర్ణందే పైచెయ్యి అయి కదులుతూవున్నట్టుంది. ఎంచేతా? రైలు 'జనతా' మదరాసునుంచి బెజవాడ వస్తూ వుంది, దడదడా గణ గణా. పట్టాలమీద చెవులాంతే చప్పుడవుతూవుంది. గాలి కల్లల్లాటే పదారాలు చలనంగంటూ వున్నాయి.

ఆమె తలకట్టు అంతో యింతో వదులవుతూ వుంపడాన్ని బట్టి మెడకూడా కనిపిస్తోంది.

మరి రైలు వెళ్ళడమే తరువాయి ఆమె మరణించడానికి. అయితే భగవంతుడిలా 'డ్రైవరు' కనుక్కొన్నాట్ట ఎదర ఒక వ్యక్తి పడివున్నదని, చటక్కున సేవనులేని చోటు అదైనా వేగం తగ్గించి, బ్రేక్ వేసి, ఆమె లేచేటట్టు చేశాట్ట! ఆమె మాట్లాడకుండా బురకాతో, తాను బొందిలీవో బూబావో తెలియకుండా, పలాయనం కాజొచ్చిందట! డ్రైవరు వెనకాల ఆమె ముందు ఆ పట్రమీద ఒక కొంత మేర గడచన్నారట! ఈ "జనతా" 'జనతా' ఇల్లాగే వుంటట! ఈ జనం ఇల్లాగే వుండిపోయారట! ఆ విడ్డూరం మాస్తూ కొన్ని గంటలు! ఎంత దూరమని పరుగెడతాడు డ్రైవరు? పిల్ల అడివి లేడిలాగు మాపులూ అదీ, గాలి

గంటకు ఏభై-సుమ్మారి "స్పీడ్"న పోతూ వుందట. బండీ ఎంతవేగంగా వెడుతూ వుందంటే అంతవేగంగా వెడుతూవుందట!, మరి దారి, గోదారి తెలియకుండా! పట్టా ఒక్కటి తప్పిస్తే "హరోహరి" అందరూ పోయుంటే, సర్వనాశనమైనట్టే!

అయితే, పట్టాలు, సిగ్నల్సు, లైను క్లియర్లు, ఇవిమాత్రం మాసుకుంటూ వేగం

లేడిలాగు పరుగెడుతూందట! పైనిగల బురకా ఏకరూపాన్ని కనిపించేలా! చూపటకు తెరచాపెత్తుకు రంయి రంయి పోయే నావలాగ కనిపించిందట! డ్రైవరిక తలమలేక ఒగురుస్తూ వెనుమళ్ళాట్ట! కథ చెప్పేవాడు ఒగిర్చాడు ఆ ఘట్టంరా! అయితే కథ చెప్పేవాడు ఒకటి కనిపెట్టినట్టనిపిస్తుంది. పిల్లకే యిరవైయేళ్ళో యుంటాయని, ఎందుకు ఆ వయస్సులో పట్టాలమీద పడుకుందో అని సందేహంట అందరికీని. ఆ సందేహం అలా వుండగానే 'బెజవాడ' స్టేషన్ వచ్చేసిందట.

మరి ఇటు అటూ మాడకుండా కథకుడు ఆ రోజునే అక్కడవున్న '9 డౌను' ఎక్కి నిడదవోలు దాకా వచ్చాట్ట! నిడదవోలు దాకానే వచ్చావేమి అని అంటే దానికో పెద్దగాథ చెప్పాడు. 9 డౌను ఆపొద్దు ఆలస్యమై రేటు ఎంతమాత్రం గమనించకుండా సరిసమానంగా నున్నగా పట్టాలమ్మట వడుస్తూ వుందేమో ఆ నడుస్తూవున్న బండిని "ధడేల్" మని ఒక నల్లని బొబ్బిలిగేదె తాకుకుంది. తాకుకోవడమేమిటి గేదె రెండుముక్కలై పోవడమేమిటి! రెండు ముక్కలైపోవడమేమిటి, మాంసం నెత్తురు కండకండలుగా, ముండిగముండిగలుగా పడిపోవడమేమిటి! గేదె చనిపోవడమేమిటి? రైలు కంతవేగం వుంటుందా అనిపించిందట ఆపొద్దు! మరి ఆ దృశ్యం మాస్తూ కళ్లు తిరిగినట్టై మన కథకుడు నిడదవోలుస్టేషనులో దిగిపోయాట్ట! గేదె నెత్తురుచిమ్మిన ఎంజిన్ పైభాగము, లోపల ఎంజిన్‌పొయి మంటలు ఒకేచాయనున్నాయిఅన్నాడు. ఆ ఆడదానిమృత్యువు ఈ ఆడగేదెకు వచ్చిందికాబోలు అని ఒక పెద్దనిట్టూర్పు విడిచాడు కథకుడు! అయితే మనుష్యులకు రావలసిన మృత్యువు జంతువులకు, జంతువులకు రావలసిన మృత్యువు మనుష్యులకు రావడంకూడా వుందా అని వినే మేము అడిగాము. యముడు దున్నపోతువాహనంమీద ప్రయాణం చేస్తున్నాళ్లు పసుప్రాయుడే అనుకోండి అన్నాడు ఆ కథకుడు అంటూ మరో

కవికొండల వేంకటరావు

★ ఒక కథలో మూడుసంగతులు ★

గాథలో పడ్డాడు.

ఆడగేదెలు గాక మగగేదెలు ఇక వస్తాయేమో అని, విన్నదానికన్న విడ్డూరపు మృతి ఏమి వుంటుందో అని మేమంతా ఆలకించేం! మేమున్నూ అతనున్నూ ౨ వ ౹ పురం ప్యాసెంజర్లో ఆపాటే ఎక్కి కొవ్వూరు నుండి రాజమండ్రి పోతున్నాము ఆసాయంకాలమే. ఈ పైని చెప్పిన గాథలన్నీ ఆబండిలో ఆపాటే అతగాడు ప్రవచనం చేస్తూ వినిపించాడు. మరి మూడో విడ్డూరం పూర్తిఅయేసరికి రాజమండ్రి స్టేషను చేరుకున్నాం. ఆ స్టేషను ప్లాటుఫారమ్‌మీద కాబోలు కథకు దాపరికంగా, వేళ రాత్రి ఎనిమిదైనా ఒకకప్పు కాఫీ తాగాడు. మేమంతా కలిసి ఇప్పించాం అన్నా తప్పులే. అంత తమాషాగావుంది కథ ముగింపు! ఆలాంటిది నిజంగా జరిగివుంటుందా అని అనిపించింది. అయితే నిజము కావచ్చు. అంత చేటు కప్పుర్తి మనుష్యు లుండవచ్చు! వింటారుగా! వింటే మీకే తెలుస్తుంది ఎలాంటివాళ్లీలోకంలో వుంటారో!

ఒక - పెద్ద హేండ్ - బ్యాగ్ - ఆ చేతి సంచీ పుచ్చుకుని గబగబా ఒకయిల్లాలు, ఇక బండీ కదులుతుంది అనగా, ఎక్కిసిందట! ఎక్కీసీ ఎక్కేయసంలో ఆమె తన హేండ్ - బ్యాగును ఆపైని బల్లమీద ఉంచబోయిందట. ఆక్రిందనే కూర్చున్న ఒక సంగీతవేత్త తనవీణవుంది అక్కడదానిమీద గాని ఆబ్యాగ్ పెట్టేవుకనుకఅన్నాట్ట! ఆమె అంతకన్న భద్రమైన పదార్థం తన బ్యాగ్‌లో వుంచెంటూ అక్కడే పెట్టిందట, ఆ వీణమీదే తీగ లూగేలా! వెంటనే ఆ బ్యాగును ఆ సంగీత సరసుడు తీసి కిటికీలోంచి ప్లాట్ ఫారమ్ మీదికి గిరాటు వేసివాట్ట! ఇంకా బ్యాగ్ ప్లాటు ఫారమ్‌మీద పడిందో లేదో బండి కదిలిందిట! ఇంకేముంది ఈమె బండిల్లో, లబో దిబో, మన సాగింది! ప్లాట్ ఫారమ్‌మీది బ్యాగ్ విచ్చివడి అందులోంచి ఒక అయిదేళ్ల కుర్రాడీవల పడ్డాట్ట గంతువేసి. ప్లాట్ ఫారమ్ ప్లాట్ ఫారమ్ పక్కున నవ్విందట! ఈమె చాగల్లు దాకా ఒకే లబాయి దబాయి. అక్కడిగాని డ్రైవరు బండి ఆపలేదట! అదాకా ఆమె గొలుసు కూడా లాగనే లేదట!

ఈలా చెబుతూవుంటే మే మడిగాం — ఏ మయ్యాడు ఆ కుఱ్ఱవాడు, ఏమైంది ఆ బ్యాగ్! ఆమె ఏమైంది! అని మా ప్రశ్నలకు జవాబు చెప్పలే కథకుడు. కుఱ్ఱవాడికి అర టిక్కెట్టు వసూలు చేస్తారు కదా అని హేండు బ్యాగులో దాచేసింది తన చిన్నవాణ్ణి కాని ఆ మగవాడున్నాడే ఆ బండిలో కూర్చున్న సైసికుడు ఆ కాస్త బయలు పెట్టేశాడు అన్నాడు. హేండ్ బ్యాంగ్‌లో పిల్లాణ్ణి దాచడమేమిటి? హేండు బ్యాగ్‌కు సద్యో గర్భమైందన్నాం మేం! మేమన్న మాటకు ఒకటే నవ్వు ఆ కథకుడు!

కథ కంచికి వెళ్లింది మేం మా యింటికి సురక్షితంగా చేరుకున్నాం! ★

బొంబాయి సినిమా లేఖ

దీపావళినాడు, బొంబాయి తారావళిలో హైందవ నటీనటులంతా అతి ఉత్సాహంగా సంప్రదాయానుగుణంగా పండుగ చేసుకున్నారు. పండుగకళ ఉట్టిపడేటట్లు ఇళ్లు అలంకరించారు.

నళినీజయవంత్ రంగురంగుల బుట్ట దీపాలు తయారుచేయించి, చెంబూర్‌లో ఉన్న తన ఇల్లు 'అలంకార్'ను మనోహరంగా అలంకరించింది. వాళ్ళ తమ్ముడిని పక్కన కూర్చోపెట్టుకుని, సలక్షణంగా దేవీపూజ చేసుకుంది.

ఇటీవల జబ్బుపడ్డ ఉషాకిరణ్ పండుగనాటికి బాగా కోలుకుంది. శాస్త్రోక్తంగా దేవీపూజ చేసుకుని, ప్రమిదలతో ఇల్లు వాకిలీ అలంకరించింది. అస్వస్థత కారణంగా, విశ్రాంతికోసం మొన్నటివరకూ ఉషాకిరణ్, మహాబలేశ్వర్‌లో కాలక్షేపం చేసింది. అక్కడఉన్న పదిరోజులు, ఆమె ఉనికి ఎవ్వరికీ తెలీదు. మామూలు నూలుచీర కట్టుకునేది. మేలిముసుగు వేసుకునేది. ఎందుకైనా మంచిదని ఒక పెద్ద కళ్ళజోడుకూడా తగిలించుకుని మరీ తిరిగేది ఆ ఊళ్లో. ఈ అజ్ఞాతవాసం ఇంచుమించు జయప్రదం అయేదేకాని, ఒక్కసారిమాత్రం ఒకచోట కొందరు అమ్మాయిలు ఎదురుపడ్డారు. 'అదిగో ఉషాకిరణ్' అని ఇద్దరు ముగ్గురు అన్నారు.

మొత్తానికి ఉషాకిరణ్‌కు ఇప్పుడు బాగా స్వస్థత చేకూరింది.

ఈ జంటతోపాటు, మహాబలేశ్వర్‌కు మరొక జంటకూడా వెళ్లింది. అయితే వాళ్లు విలాసార్థం వెళ్లారు. ఎవరేనా గుర్తుపడతారన్న బెంగా బెడదా లేకుండా బజారులో తిరిగారు. అయితే వాళ్ళ నెవరూ గుర్తించనూ లేదు. గుర్తించినా ఆటోగ్రాఫ్‌లకోసం ముట్టడించనూ లేదు. ఈ జంటలో చిలకమ్మ పేరు వినితాబోస్. ఆమెభర్త జిమ్మీ హైనింగ్.

నర్గీస్, రాజ్‌కపూర్, వైజయంతిమాల, నిరూపరాయ్, పూర్ణిమ, మహారాష్ట్రతార శశికళ, బెంగాలీనటి సుమిత్ర, నర్తకిసితారా మొదలైన వాళ్ళంతాకూడా ముచ్చటగా పండుగచేసుకున్నారు. ముఖ్యంగా నిరూపరాయ్ గుజరాతీ ఫక్కీలో అలంకరించుకొంది. పెద్దలు చెప్పిన పద్ధతిలో సలక్షణంగా పూజా పునస్కారాలు చేసింది.

ఈ మధ్యనే పెళ్లిచేసుకున్న గీతాబాలీ షమ్మీకపూర్, ఈ తొలి దీపావళినాడు, గీతాబాలి స్వగృహం 'జుహూ' బంగళాని శోభాయమానంగా అలంకరించి, బంధుమిత్రులు పదిమందినీపిలచి ఉత్సాహంగా పండుగ చేసుకున్నారు. మొన్న అక్టోబరు 21 న షమ్మీకపూర్ పుట్టినరోజు. ఆ వేళ, గీతాబాలికి అతను ఒక పెద్ద 'స్టేషన్‌వాగన్' బహూకరించాడు.

* * * *

బొంబాయిలో గత వారం నాలుగు కొత్త చిత్రాలు విడుదలయ్యాయి. అవి జెమినీవారి ఇన్సానియత్, సెలస్టియల్‌వారి జగద్గురు శంకరాచార్య, పి. ఆర్. ఫిలింస్ బహు, వాడియావారి శ్రీ కృష్ణభక్తి. వీటిలో దిలీప్ కుమార్, దేవానంద్, బినారాయ్, మోహనా, ఆగా, విజయలక్ష్మి, నటించిన 'ఇన్సానియత్' బాక్సాఫీస్ చిత్రం అయింది. ఇందులో తారలందరినీమించి, ప్రేక్షకులను ఆకర్షించినది హాలీవుడ్ చింపంజీతార జిప్పీ. శ్రీ వాసన్ దర్శకత్వంక్రింద, ఇది బాగా రాణించింది. కన్నవారు చెప్పిన వింతలు విశేషాలూ విన్నవారంతా, కుతూహలం కొద్దీ వెళ్లి చూస్తున్నారు. బాక్సాఫీసు కిటుకు తెలుసుకుని, చెయ్యితిరిగినవారు తీసే పంథాలోనే ఈ చిత్రం భారీఎత్తున ఆకర్షణీయంగా నిర్మించబడింది. అయితే, మన చలనచిత్ర నిర్మాణరంగం ప్రగతికి 'ఇన్సానియత్' వల్ల జరిగిన దోహదం ఏమీ కనబడదు.

* * *

జగద్గురు శంకరాచార్య, సనాతనవాదులకు, పెద్దలకూ, విద్యావంతులకు, విమర్శకులకూ మాత్రమే నచ్చుతుందని చెప్పవచ్చు. శంకరుని జీవితచరిత్రను అవకతవకలు లేకుండా, జాగ్రత్తగా చిత్రించడానికి నిర్మాతలు శ్రద్ధాసక్తులువహించి కృషిచేశారు. అభిభట్టాచార్య, సులోచనాచటర్జీ, ఆశామధుర్, సప్రూ, దుర్గాఖోటే ఈ చిత్రంలో నటించారు.

ఉషాకిరణ్, కరన్‌దివాన్, శశికళ, బిపిన్ గుప్త, ప్రాణ్, జాన్‌వాకర్ నటించిన 'బహు' అంతంతమాత్రంగాఉంది. ఏ విషయంలోనూ శిల్పనైపుణి ప్రతిభ కొట్టవచ్చినట్టు కనిపించదు.



"శ్రీ 420"లో" ఒక దృశ్యం.

ఈ నెల విడుదలకానున్న చిత్రాలలో అంతా ఎదురుచూస్తున్నది సొహ్రాబ్ మోడీ చిత్రం "ఘుర్‌ఘుర్ మె దివాలీ" శ్యామ, సజన్, జాగిర్దార్ నటించారు. శ్రీ జి. జాగిర్దార్ దర్శకత్వం వహించారు. సంగీత దర్శకుడు రోషన్. సంభాషణలు సంగీత ప్రాశాస

డి. డి. కాశ్యప్ తీస్తున్న 'ఆన్ బాన్' త్వరలో విడుదలకు సిద్ధం అవుతుంది. నళిని జయవంత్, ఉషాకిరణ్‌లు నటిస్తున్నారు.

(ఆంధ్ర వారపత్రిక విలేఖరి)

తారలా, ★ ★ ఖర్చుతీరులా

కంటికి నదరుగా ఉన్నదల్లా కొనాలనుకోవటం; కొనాలనుకున్నదల్లా కొనుక్కోవటం దేవానంద్‌కి చాలా ఇష్టం. ఇంకా చాలామందికికూడా ఈ ఏర్పాటు బోలెడు ఇష్టం. బోలెడు ఇష్టాలున్నప్పుడు బోలెడంత డబ్బు కావాలి.

"సినిమానటులకి చాలా డబ్బుంటుందిగా. ధారాళంగా మంచినీళ్ళలా ఖర్చుపెట్టుకోవచ్చు" అన్నాడొకాయన.

"నిజమే దొరికినంతధారాళంగా డబ్బు దొరికితే అలాగే చెయ్యొచ్చుకాని, వచ్చిన చిక్కల్లా తీర్చే ఎక్కువవున్నాయి. అందుకని, డబ్బుని నీళ్ళలాగే ఖర్చుపెడతాను. అవసరమైనంతవరకే వాడతాను" అంటాడు భాంతె నాయన.

"ఉంటేమాత్రం కొలాంవెర్రిగా ఖర్చుపెట్టడం అర్థరహితం" అని వర్ధమాన



రత్నదీప్ పిక్చర్స్ వారి "జయశ్రీ" హిందీచిత్రంలో ఒక దృశ్యం.

★ బొంబాయిసినిమా లేఖ ★

నటుడు కిశోర్ కుమార్ ప్రవచనం. పుట్టనికేవుకోసం జెంగ బెట్టుకోనేల? అనే తరహా కిశోర్‌కి నచ్చదు.

"తెరతారలకి డబ్బూ పేరూ కూడా స్థిరంగా నిలిచేవి కావు. రేపూ మాపూ ఉందా లేదాఅన్న మీమాంస ఎలా ఉన్నా, నేనూ, నాకుటుంబం ఉన్నాం. నాకు బాధ్యత ఉంది. అందుకని నేను డబ్బు దాచుకుంటాను" అంటాడు కిశోర్.

వాళ్లన్నయ్య అశోక్‌కుమార్ అరనిమీలిత నేత్రుడై, ఒక్కరవ్వభుజాలుఎగురవేసి ఆపైన పంకావంక చూసి మందహాసం చేస్తాడు. "బహు కుటుంబీకుడిని పిలిచి, డబ్బు ఎలా ఖర్చవుతుంది అని అడిగితే చెప్పే దేముంది. కుటుంబం ఉంది. అవసరాలు బోలెడు. నటుడు అయినా కాకపోయినా కుటుంబీకుడు కుటుంబీకుడే." అంటాడు అశోక్ కుమార్. టపాద్వారా ఆటోమొబైల్ ఇంజనీరింగు, వ్యవసాయశాస్త్రం నేర్చుకుంటున్నాడు. ఇంకా అనేకం నేర్చుకోవాలని సరదా. పుస్తకాలు కొనడం, కొన్నవన్నీ చదవడం భరతభూషణ్‌కి చాలా ఇష్టం. అశోక్ కుమార్‌లా బహు కుటుంబీకుడు కాకపోయినా, అతనికి ఇద్దరు కుమార్తెలున్నారు. వాళ్ళకి ఏ విషయంలోనూ రవ్వంత కొరత రానివ్వకుండా చూస్తాడు.

అందరూ అదీ ఇదీ అంటే, హాస్యనటుడు డేవిడ్ అన్నదిది.

నాకు రావలసిన డబ్బు రాబట్టుకోవడానికి, నా చేతికి అందిన డబ్బంతా ఖర్చు అవుతుంది. నాకు నచ్చినా మానినా, నా ఖర్చులలో పెద్ద పద్దు రాబడి పన్ను. అది మాత్రం నేను న్యాయంగా చెల్లించివేస్తాను. అందుకు గర్విస్తాను. దేశాభివృద్ధి కార్యక్రమాలలో ఏ మూలో, నేను పన్ను కట్టిన డబ్బు—పని కొస్తున్నదికదా అని సంతోషిస్తాను."

* * *

తీరిక దొరికినప్పుడల్లా బజారుకి వెళ్లి కంటికి నదురుగా కనబడ్డవన్నీ కొనెయ్యడం నళినీజయవంత్ కిసర్దా. అయితే, హాడావుడిలో కొనాలనుకున్నది మాత్రం మర్చిపోయి, అక్కడ లేనిపి చకచక కొనేస్తు ఉంటుంది. ఒక బ్లౌజ్ చాలా బాగుంటుంది. అదికొనాలి. దానికి ఫలానారంగుచీర అయితే బాగా నప్పుతుంది. ఈ రెండిటికీ తగినట్టు అమరేది ఒకానొక తరహాలో తయారైన జోడు. ఇవన్నీ ఆలోచించి, ఎన్నికచేసి, చీరా జోడూమాత్రం కొనుక్కు వెళ్ళిపోతుంది నళినీజయవంత్.

నిరూపరాయ్‌కికూడా నగలు, మంచి మంచి చీరలు, చాలా ఇష్టం. పెద్దపెద్ద కారులు మరీ ఇష్టం.

"వీటన్నిటికన్న, పొలాలూ లోగిళ్ళూ కొనుక్కోవడం నాకు చాలా ఇష్టం" అంటుంది నిరూపరాయ్.

మధుబాల తీరు వేరు. జలతారుటంచు చీరెలు ఇలలోని మంచి కారులు కొనుక్కోవాలన్న మోజు లేదు. సినిమాలవల్ల డబ్బు వస్తున్నది కాబట్టి, దాన్ని ఆ పరిశ్రమకే వినియోగించాలని అభిలాష. "ఇందులో ఆశ్చర్యపడడానికేముంది?" అంటుంది మధుబాల. ఈ మనస్సుతోనే ఈమె ఒక చిత్రంనిర్మించడానికి పూనుకొంది. దర్శకత్వానికి కూడా ఉపక్రమించబోతోంది.

గీతాబాలికి డబ్బుని ఎన్ని విధాల ఖర్చు పెట్టవచ్చునో తెలుసు. మంచి చీరెలు, నగలు, పరిమళద్రవ్యాలూ అన్నీ కొనుక్కోవచ్చు. కొత్త ముందు చూపు, తెలివితేటలు ఉంటే, ఇల్లు వాకిలీవంటి స్థిరాస్తులు సమకూర్చుకోనూ వచ్చు. ఊహాలు ఉపాయాలు బోలెడున్నాయి.

"అయితే నేం. నా కంటికి కనబడేఖర్చు రాబడి పన్ను ఒక్కటే" అంటుంది గీతాబాలి. (ఫిలింఫేర్ ఆధారంగా)



"బాప్ రే బాప్" చిత్రంలో స్మృతి బిశ్వాస్.



అభినేత్రి సావిత్రి

ఆంధ్ర - వారపత్రిక
30-11-55



ఆంధ్ర - వారపత్రిక
30-11-55

[illegible]



“బాంగారాబాడీ” చిత్రంలో నిరూపారాయ్.



"శ్రీ 420"లో నర్గీస్

★



శ్రీ రాజరాజే
శ్వరీవారి "శ్రీ
కృష్ణతులా
భారం"లో
సత్యభామగా
ఎస్. వరలక్ష్మి,
రుక్మిణిగా
శ్రీరంజని.


★



★

పి. ఎస్. అరో
నిర్మించిన "ఏ
దశి" హిందీ
చిత్రంలో
రతన్ కుమారి
త్రిలోక కపూ
సులోచన.


★



మత్తేభ ద్వయం

మహాబలిపుర శిల్పం, ఫొటో: వి. కేశవశర్మ.

రహా బసహా బసహా వృషాధిపా!”
మహాబలిపుర శిల్పం,
ఫొటో: వి. కుటుంబరావు.





తరువులబారు—నీడలసారు

ఫొటో: ప్రఖ్య ఈశానదేవ్—సికింద్రాబాద్.



నాలుగో అధ్యాయం

మర్నాడు ఆఫీసుగేటుదగ్గరకు రఘు చేరినసమయానికే కమలకూడా వచ్చింది. కమల నమస్కారం చేసింది. రఘు ప్రతినమస్కారం చేసి, తన వెనుకటిపద్యాల కాపీ ఆమె కందిచ్చాడు. కమల ఒకసారి ఆ కాగితాలకేసి చూసి "చాలా బాగా వ్రాశారే! చదవడానికేకాకుండా చూడడానికికూడా చాలా అందంగాఉన్నాయే" అంది.

ఇద్దరూ లోపలికి నడిచారు. లోపలనుంచి సుబ్బారావు, కోటేశ్వరరావు, నరసింహమూర్తి, దఫేదారు కళ్ళద్దాల రామలింగయ్య వగైరాలు మెడలుసాచి వాళ్ళిద్దరికేసి చూస్తున్నారు. మళ్ళీ వెంటనే వారు తమను కని పెట్టారేమోనని చటుక్కున వంగి కూర్చున్నారు. కమల లోపలికి వెళ్ళి చిరునవ్వుతో ఒక్కొక్కరికి నమస్కరించింది. వాళ్లు కంగారుగా లేచి ప్రతి నమస్కారాలు చేశారు కమల తనస్థానానికివెళ్లి కూర్చుంది. ఇప్పుడు ఆఫీసులోవాళ్లెవరూ మాట్లాడడం లేదు. ఎవరిస్థానాల్లో వారు మౌనంగా కూర్చొని, పేలనో బల్లనో అర్థంలేనిపరీక్ష చేస్తున్నారు.

రఘు వాళ్ల మొగాలనుంచి గ్రహించగలిగాడు వాళ్లు తనకూ కమలకూ ఏర్పడిన పరిచయం గురించే మాట్లాడి ఉంటారని. సుబ్బారావు చెప్తుంటాడు వాళ్ళ నేర్పించడానికి రఘు ప్రశ్నించాడు. "ఈ వేళ నేను రావడం కొంచెం ఆలస్యమయింది, ఈ వేళ దేనిమీద సాగింది చర్చ?" అని. ఎవరూ మాట్లాడ లేదు. "దేనిమీదా చర్చ సాగలేదా? నేను వచ్చేవరకూ విగ్రహాల్లా కూర్చునేఉన్నారా" అని రఘు ప్రత్యేకంగా నరసింహమూర్తిని అడిగాడు. "ఆఁ, ఏముంది మా మాటలు లోకాభిరామాయణమే" అన్నాడు నరసింహమూర్తి. "మీరేమి మాట్లాడేఉంటారో నాకు తెలుసు" అన్నాడు రఘు. అందరూ అతనివైపు అనుమానంతో చూసి తలలు వంచుకున్నారు. ఇంతలో మేనేజరు వచ్చి వాళ్లను కొత్తప్రశ్నలనుంచి రక్షించాడు. మధ్యాహ్నం రీసెస్ వేళకూడా ఎవరూ మాట్లాడలేదు సుబ్బారావూ, రామలింగయ్యా ఏదో పనిఉందని చెప్పి ఆఫీసునుంచి బయటకు పోయి మళ్ళీ టైముకు తిరిగి వచ్చారు. మిగిలినవారు లేనిపని కల్పించుకొని చిట్టావర్జాలు తిరగేస్తున్నారు రఘు తన కొత్తకవిత సరిచేయడంలో మునిగి పోయాడు.

సాయంత్రం రఘు ఇవతలకు వచ్చి కమలతో "ఈ వేళ నేనొక కొత్తకవిత వ్రాశాను. అది మీకు చదివి వినిపించి మీ అభిప్రాయం తెలుసుకోవాలని ఉంది. ఆమీదట వీలైతే పత్రికకు పంపుదామని ఉంది. నిన్నట్లాగానే పార్కుకు పోదాం, వస్తారా" అన్నాడు. కమల వెంటనే జవాబీయలేక పోయింది. రోజూ ఈయనతో తిరిగితే బాగుండదేమో! కాని తనేం తప్పుచేస్తోంది? పట్టపగలు బహిరంగస్థలాలకు తిరిగినంతలో ఆక్షేపణ ఏమి ఉంటుంది? తన కింకా కొత్త స్నేహితు లేర్పడలేదు ఈయన స్నేహం ఎందుకు పాడుచేసుకోవాలి? ఈయన భార్యను కలుసుకొని ఆమె స్నేహం సంపాదించి, ఆమెద్వారా ఇతరస్త్రీల పరిచయం సంపాదించుకోవచ్చు. పైగా రఘు అలా అడుగుతూంటే కాదనడం ఏంబాగుంటుంది? అది కాక తనకు అంతకుముందు కలిగిన సందేహాలు అడిగి తెలుసుకోవాలనిపిస్తోంది. ఇవి అన్నీ ఆలోచించుకొని అంది: "అలానే వెళ్దాం కాని నే నీఊరు బాగా చూడలేదు కాబట్టి ఈ వేళ కృష్ణఒడ్డుకువెళ్తే బాగుంటుందేమో" "తప్పక అట్లాగే వెళ్దాం" అన్నాడు రఘు. ఇద్దరూ సిటీబస్సు ఎక్కి, స్టాపుదగ్గర దిగి ఒడ్డుకు నడిచి వెళ్లారు. శుభ్రమైన చోటుచూసుకొని కూర్చున్నారు. నదినుంచి చల్లని పిల్లవాయువు వీస్తోంది. దూరాన చాకళ్లు పాటలు పాడుకుంటూ బట్టలుతుకుతున్నారు. బ్రిడ్జిమీద గుడ్సుబండి ఒకటి చప్పుడుచేసుకుంటూ పోతోంది. సూర్యుడప్పుడే కొండలప్రక్కకు పోతున్నాడు. ఇద్దరూ కొంతసేపు నదికేసీ, కొండలకేసీ చూస్తూ కూర్చున్నారు. బ్రిడ్జిమీదనుంచి గుడ్సుబండి దాటిపోయిన తరువాత రఘు కొత్తకవిత చదివి వినిపించాడు. కమల బాగానేఉంది అంది. ఇద్దరూ మళ్ళీ కొంతసేపు మౌనంగానే కూర్చున్నారు.

ఒక లాయరు: "నా చిన్నతనంలో నేను బోలెడు డిటెక్టివ్ నవలలూ అవీ చదివి నేను కూడా పెద్ద గజదొంగనైపోతే ఎంత బావుండునని కలలు కనేవాణ్ణి."

ఆయన క్లయింటు: "అరె, తమాషాగా ఉందే. మీ చిన్ననాటి కలలు ఫలించడం నిజంగా మీ అదృష్టం."

★ అబల ★

కమల కొంతసేపుంకి అంది: "నిన్న నాకొక సందేహం కలిగిందండి, అడగనా?"

"అడగండి. సందేహమెందుకు?"

"కళామయం చేసుకోకపోతే జీవితం వ్యర్థమన్నారుగదా, మరి కళమాట అటుంచి బ్రతుకు నిల్పుకోవడమే కష్టసాధ్యమయ్యే కష్టజీవుల విషయంలో ఏమంటారు?" అని అడిగింది కమల.

"అవునండీ. అధిక సంఖ్యాకులు కడుపునిండా తిండికే నోచుకోలేకపోతున్నారు. అట్టివారు కళనుగురించి ఆలోచించాలని ఆశించడం అర్థం లేనిది. నేను వారిమాట అనడంలేదు. కడుపుమంట లేనివారూ, తమ జీవితం కళామయం చేసుకోగలిగి కూడా చేసుకోనివారిని గురించే నేనేది. అటువంటివారినే నే నసహ్యించుకునేది. కష్టజీవుల బ్రతుకులు తలచుకొని నేనూ బాధపడుతాను. అసలు ఇంకొక విషయం చూశారా? కళాపిపాసి హృదయ మతిసుకుమారంగా ఉంటుంది. బాధనుమాసి బాధపడిపోతుంది. ఉదారభావాలతో ఉప్పొంగిపోతూఉంటుంది. అట్టి హృదయంలో కాపట్యానికీ, కాఠిన్యానికీ, క్రౌర్యానికీ తావుండదండి. అందుకే ఒక రిక్షావాడి దిండుకుపోయిన డొక్కలుచూసి మనం ఎంత తల్లడిల్లిపోతామో చూడండి. మనం వాడిపట్ల నిర్దాక్షిణ్యంగా ప్రవర్తించగలమా? అందుకే కలవారందరూ కళాపిపాసులై ఉంటే కష్టజీవులు కష్టజీవులుగానే ఉండిపోరనుకుంటాను. కళకు ప్రాధాన్యమున్న ప్రపంచంలో అన్యాయం, పీడన, సంఘర్షణ అనేవే ఉండవేమో - ఏమంటారు?"

కమల వెంటనే జవాబు చెప్పలేదు. కొంచెం ఆలోచించింది. ఆమె కొక కొత్త ఆక్షేపణ తోచింది. అది చెల్పితే ఏమనుకుంటాడో అనుకుంది కాని అతను కలుగజేసిన ధైర్యంవల్లనే అంది: "క్షమించాలి, నా సందేహం పూర్తిగా తొలగలేదండీ. ప్రతివాడూ కళాపిపాసి అయినంతలో కష్టజీవు లుద్ధరింపబడుతారా? రాజ్యాలు రాజ్యాలు కొల్లగొట్టి, నాశనంచేసి, ప్రజలను హింసించి తెచ్చిన ధనం వెచ్చించి అత్యంత సుందరమయిన భవనాలూ, ఉద్యానవనాలూ, కళాఖండాలూ నిర్మింపజేసి, పండితులనూ, కవులనూ, గాయకులనూ ఆస్థానంలో ఉంచుకొని కళను పోషించిన చక్రవర్తు లెటువంటివారంటారు? - అదేకాక రిక్షావాడి లోతుకు దిండుకుపోయిన డొక్కలు చూసి మనం బాధపడవచ్చు. మరొక అణా ఎక్కువ ఇవ్వవచ్చు. కాని వాడి బాధలకు మూలమైన హేతువులను తొలగించగలమా అవి. మన సుకుమార భావాలే మనల్ని భయంకరమైన వాస్తవిక పరిస్థితుల నెదుర్కోకుండా చేస్తాయేమో?"

రఘు మాట్లాడలేదు. ఆలోచనలో మునిగిపోయాడు. ఎంతసేపటికీ జవాబీయకపోయేటప్పటికి కమలే అడిగింది: "ఏమిటీ అంత ఆలోచిస్తున్నారు? - నేను తెచ్చిన సమస్యను గురించేనా అండి?"

"ఆఁ, అవునండి" అన్నాడు రఘు.

అయిదో అంతస్థులో ఉన్న ఆఫీసులోకి ఉద్యోగార్థం వెళ్లి మేనేజర్ను కలుసుకున్నాడు యువకుడు. మేనేజరు కొంతసేపు సంభాషించి "నన్ను చూడండి. నేను స్వయంగా పైకి వచ్చినవాణ్ణే గాని, నాకెవ్వరూ సహాయం చేయలేదు. మీరు కూడా అదే విధంగా పైకి రావాలి గాని......" అంటూ ఉండగా.

"నాకు స్వయంగా పైకి రావడం బాగా అలవాటేనండి. నేనెప్పుడూ లిఫ్టు ఉపయోగించను," అన్నాడు యువకుడు.

"ఇప్పుడు మీరు చెప్పినది విన్న తరువాత నాకు కొత్తభావాలు కలిగాయండి. ఇంతవరకూ కళే జీవితం అనే భావంతో ఉన్నాను. జీవితం కళామయమైతే చాలు మరింకేమీ అవసరంలేదని భావించేవాడిని. ఇప్పుడు తెలిసింది కళే జీవితం కాదని. జీవితం కళకన్న విస్తారమైనదనీ, కళ జీవితంలో ఒక పక్షంమాత్రమేననీ. జీవితానికి సాంఘికపక్షం కూడా ఉంటుంది. ఈ రెండుపక్షాలూ సమగ్రంగా ఉన్నప్పుడే జీవితం సంపూర్ణమయ్యేది. కళాజీవి అయినంతలో సాంఘికంగా ఆదర్శవ్యక్తి అవుతాడని అనుకోడానికి వీలులేదు. అందుకే కళాభిమానులైన చక్రవర్తులూ, విజేతలూ ప్రజలను హింసించడంలో వెనుదీయకపోవడం జరిగిఉంటుంది. మనిషి పుట్టి పెరిగి చనిపోయేది సంఘంలోనే కాబట్టి మనిషిని సంఘంనుంచి విడదీయలేం. కాబట్టి ప్రతిమనిషీ తన సాంఘిక బాధ్యతలు నెరవేర్చనిదే సంపూర్ణ మానవుడు కాలేడండి. ఇదివరకు విప్లవ కవిత్వమంటే కొంత దూరంగా ఉండేవాడిని. ఇప్పుడర్థం చేసుకుంటున్నాను ఆ కవిత్వం యొక్క ప్రయోజనమూ, ఆవశ్యకతా. సాంఘిక పక్షాన్ని మరచిపోకుండా చేస్తుందా కవిత్వం. ఇకముందు నేను కూడా విప్లవ కవిత్వం వ్రాయాలనిపిస్తోందండి— ఏదీ ఆ కాగితం ఇలా ఇవ్వండి" అని తన కొత్తగయాం వ్రాసిన కాగితం తీసుకొని

...ంగా చించివేసి గాలిలో ఎగరవేశాడు.

కమల 'ఆఁ ఆఁ' అంటూ వారించబోయింది. కాని అతను చించివేయడం అయిపోయింది. ఆశ్చర్యంతో అడిగింది: "అయితే ఇకముందు ప్రేమగీతాలు వ్రాయకూడదనే నిశ్చయించుకున్నారా?"

"లేదండీ. కళాపక్షమే జీవితం కానట్లు సాంఘికపక్షం కూడా సంపూర్ణ జీవితం కానేరదు. సాంఘిక పక్షంతోబాటు కళాపక్షం కూడా అవసరమే. మనం విప్లవం కోరేది దేనికి? విప్లవంకోసం విప్లవం కాదు గదా. ఒక ఆదర్శానికోసం. ఆ ఆదర్శ విషయంలో కళకు పూర్తి ప్రాధాన్య ముంది. ఒక మూల సకల సంపదలతో తులతూగే ధనవంతులని, మరొక ప్రక్క కూటికికూడా గతిలేక క్రుంగిపోయే కష్టజీవులను చూసి మనం ఎందుకు బాధపడుతాము? కలవారి కున్న అవకాశాలూ, ఆనంద సాధనాలూ లేని వారి విషయంలో ఎందు కుండకూడదనేగా? కాబట్టి ప్రేమకవిత్వం, విప్లవ కవిత్వం కూడా వ్రాయవచ్చునంటాను. ఒకొక్కప్పుడు ఒకటి అమిత ప్రాధాన్యం పొందవచ్చు కాని రెండూ మానవుడికి కావలసినవే. ప్రగతిపథాన పురికొల్పడానికి విప్లవకవిత్వం, ఆనందింపజేయడానికి ప్రేమకవిత్వమూను. మానవుడెప్పుడూ పొట్టనింపుకోవడంతో తృప్తి చెందడు. తీయని కలలు కంటాడు. ప్రేయసి చిరునవ్వు చూడగోరుతాడు. కోకిల కమనీయాలాపం వినగోరుతాడు— ఇదివరకు ప్రేమకవిత్వం విశేషం వ్రాశాను కాబట్టి ఇప్పుడు విప్లవ కవిత్వం సాగిస్తాను. ఇప్పుడే నా మనస్సులో నూతన భావాలు పొంగి పోతున్నాయి" అని రెండు పుస్తకం తెరచి మధ్య కాగితం దగ్గరనుంచి వ్రాయడం మొదలు పెట్టాడు. విప్లవం, పోరాటం, కాయకష్టం, ఘర్మజలం, ఉష్ణ రక్తంవంటి కొత్త పదాలు పరుగెత్తుకున్న కలంమీద నుంచి కాగితం మీదకు జారుతున్నాయి. అతనికి అడ్డు రాకుండా ఉండేందుకు కమల లేచి ఎవరకు నడిచి భయంలేని చోట కృష్ణలో మోకాలి లోతు వరకూ దిగి, ఆ ప్రకృతి సౌందర్యం తిలకిస్తూ గడిపింది.

ఆమె తిరిగి వచ్చేటప్పటికి రఘు కొత్త కవిత తయారై ఉంది. రఘు చదివి వినిపించాడు. కమల నిజంగానే ఆశ్చర్యపోయింది. చాలా ఉత్సాహంతో "ఎంతో బాగుందండి. పత్రికకు పంపండి. తప్పక వేసుకుంటారనుకుంటాను" అంది.

"తప్పక పంపిస్తాను. ఎప్పుడో ఇలాంటి గీతాలు కొన్ని వ్రాసి పుస్తకం క్రింద ప్రకటించి నప్పుడు ఆ పుస్తకం మీ కంకితం చేస్తాను" అన్నాడు రఘు.

కమల అదిరి పడింది. "మీ శ్రీమతిగారి కంకితం చేయాలి కాని—" అంది.

"ప్రేమ కవిత్వం మా శ్రీమతికీ, విప్లవ కవిత్వం మీకూ" అన్నాడు రఘు నవ్వుతూ.

"అలాంటి విభాగాలేమీ చేయకండి. మీకు నమస్కారం పెడతాను. నన్నిట్లా మీ పుస్తకాలలోకి ఈడవకండి" అంది కమల. మళ్ళీ ఇద్దరూ మౌనంగా కూర్చున్నారు.

కమల అంది. "నేనీ ఊళ్లో ఇంకా ధైర్యంగా ఉండలేకపోతున్నానండి. నాకు మీరు తప్ప మరొక మిత్రులు లేరు. ముఖ్యంగా మా స్త్రీ లెవరూ స్నేహం కాలేదు. అంతవరకూ నా మనస్సుకు పూర్తి ధైర్యం చిక్కడంలేదు. మా యింటావిడ చాలా మంచిదే. కాని మీ శ్రీమతిగారికి కూడా పరిచయమైతే ఆవిడ ద్వారా ఇతరుల పరిచయం కూడా సంపాదించగలను. రేపు మహిళా సంఘానికి వెళ్దామనుకుంటున్నాను. మీ భార్యాబిడ్డలను కలుసుకోవాలని ఎంతో ఉబలాటపడుతున్నాను. వారిని కలుసుకొనేటట్లు చేయరా?"

"తప్పకుండా పరిచయం చేస్తాను. మీనుంచి మా ఆవిడ నేర్చుకోవలసింది చాలా ఉంది—"

"ఆవిడదగ్గరనుంచి నేను నేర్చుకోవలసింది కూడా చాలా ఉందేమో?"

"లేదనుకుంటాను. అంటే మా ఆవిడను నేనేదో తక్కువగా చూస్తున్నాననుకుంటున్నారేమో. అదేమీ కాదు. మా సుశీలను కలుసుకుంటే మీరు ఆమెనంటే చాలా ఇష్టపడతారనే నా నమ్మకం. రేపొక పని చేస్తాను. రేపు సెలవుగదా, రేపు పొద్దున్న మా ఆవిడనూ పిల్లలనూ తీసుకువస్తాను. అందరమూ కలిసి దుర్గగుడికి వెళ్దాం. దుర్గగుడి మీరు చూడలేదుకదా" అన్నాడు.

కమల ఉత్సాహంతో "అలాచేస్తే చాల బాగుంటుంది. తప్పక తీసుకువస్తారు కదూ. నేను మావీధి మొగదగ్గర మీకోసం ఎదురు చూస్తాను. తప్పక తీసుకువస్తారుకదూ" అంది. తప్పక తీసుకువస్తానన్నాడు. ఇద్దరూ లేచి తిరుగుదారి పట్టారు.

రఘు ఇంటికి చేరుకునేసరికి ఇంట్లో సీతారామయ్యగారి భార్య వెంకటలక్ష్మమ్మ గారూ, సుబ్బారావుభార్య రామమ్మ, జానకమ్మ వగైరాలు సమావేశమైవున్నారు. లోపలికి పోవడానికి దారిలేక గుమ్మంలో చిరాకుతో నిలబడిపోయాడు రఘు. వాళ్లు రఘును చూసి కంగారుగా లేచి వెళ్ళిపోబోయారు. "వాళ్లో కూర్చుందాం, రండి" అంది సుశీల. "కాదమ్మా ఇంక పిల్లలకన్నాలు పెట్టే వేళఅయింది" అని ఒకరివెనక ఒకరు వెళ్ళిపోయారు. సుశీల వంటింట్లోకి వెళ్ళిపోయింది. ఈ అమ్మలక్కలు తరుచు తనయింటికి రావడం రఘుకు చాలా చిరాకు కలిగించింది. సుశీలమీద కూడా కోపం వచ్చింది. తన ఛాదస్తానికితోడు ఇలాంటి వారి సంపర్కం చేరనిచ్చి వారు చెప్పే ఆశమ్మ పోశమ్మ కబుర్లన్నీ నమ్మేస్తుంది. గట్టిగా

సముద్రంలో పొగమంచు దట్టంగా పట్టింది. ఓడ ఆగిపోయింది. కొందరు ప్రయాణీకులు కెప్టెన్‌ను అడిగారు ఓడ ఎందు కాగిపోయిందని.

"ముందుకు పోవడానికి దారి కనిపించనక్కర్లేదా?" అన్నాడు కెప్టెన్.

"పైన నక్షత్రాలు కనిపిస్తున్నాయికదా?" అడిగాడు ఒక ప్రయాణీకుడు.

"అవును కనిపిస్తున్నాయి. కాని ఓడ మునిగిపోయిన తరవాత గాని మనం అక్కడికి పోలేము" అని జవాబిచ్చాడు కెప్టెన్.



చిరుతరగల నదిలో
చిన్నిపడవ ఇదిగో!

—ఫోటో: —వి. కేశవ శర్మ

★ అబల ★

ఏకరేయా లనుకున్నాడు సుశీలను. కాని తాను కమలకిచ్చినమాట జ్ఞప్తికి తెచ్చుకొని సుశీల నిప్పుడు కేకలువేస్తే రేపు రానని భీష్మించుకూర్చుంటుం దేమోనని సందేహించి మెల్లగా ఆమెతో మాట్లాడి కమలను కలుసుకోడానికి వచ్చేటట్లు చేయాలనుకొని కోపం తగ్గించుకున్నాడు. నవ్వుతూనే సుశీలను పిలిచి గులాబీపూ లందిచ్చాడు. పిల్లల్ని ముద్దుపెట్టుకొని పద్యాలొప్పచెప్పించుకొని ఆడించి, నిద్రకు పంపాడు. భోజనం దగ్గర కూడా తాను చెప్పదలచుకున్న విషయం ఎత్తక ఖులాసాగా కబుర్లు చెప్తూ, నవ్వుతూ వంటకాలన్నీ జాగ్రత్తగా రుచి చూసి ఆరగించాడు. సుశీల సంతోషంతో పొంగిపోయింది. రఘుకు సుశీల అమృత స్వరూపిణిలా కనిపించింది. ఆ సుందరిని మొగమూ, చెదరిపడుతున్న ముంగురులూ, జాలికళ్ళూ కొంతసేపు రెప్పపాటులేకుండా చూసి, నిండిన హృదయంతో పోయి తానం తకుముందు రాసిన కొత్తగీతానికి 'ఫెయిర్' రాసి మర్నాడు పోస్టుచేయడానికి తయారు చేశాడు. ఇంతలో సుశీల వంటింటికి గొళ్ళెం పెట్టుకొని వచ్చింది. ఆమెను ప్రక్కన కూర్చోబెట్టుకొని ఆమె వేళ్ళతోనే తమల పాకులు నోటికి అందించుకొని నములుతూ, ఆమె చెక్కిళ్ళు నొక్కుతూ అన్నాడు: "నీతో కొత్తస్నేహం చేయబోతున్నాను సుశీ. ఎవరో కాదు మా ఆఫీసులో కొత్తగా చేరిన ఆవిడ. ఇంటర్మీడియేట్ వరకూ చదివింది. ఎంతో తెలివైనది. ఎన్నో విషయాలు తెలిసినది. అయినా ఎంతో మర్యాద తెలిసినది. చాలా మంచిఆవిడ. ఆవిడ నీతో స్నేహంచేయాలని ఎంతో ఆతురత చూపుతోంది. ఆవిడఅంటే పెద్దదికాదు. బాగా చిన్నదే. ఇరవైయేళ్లుకూడా ఉండవు—"

సుశీలకళ్ళల్లో మార్పువచ్చింది: "నాతో స్నేహమేమిటి? ఆ చదువుకున్న వాళ్ళకు చాలాగర్వముంటుంది. ఆవిడతో నేనేం మాట్లాడగలను?" అంది.

"కాదు సుశీ. ఆమెకేమీ గర్వం లేదు. ఆమె నొకసారి కలుసుకున్నావంటే ఆమె అంత మంచిది ఇంకొకరు లేరని నీవే అంటావు. ఆవిడ ఈవూరు బాగా తెలియదు. ఈవేళ నేనే కృష్ణానదిఒడ్డుకు తీసుకువెళ్ళి చూపించాను. రేపు దుర్గగుడిచూడాలనుకుంటోంది. నిన్నూ పిల్లల్నీ తప్పకుండా తీసుకురమ్మంది. అలాగే తీసుకువస్తానన్నాను. రేపు మనం అందరంకలిసి వెళ్దాం, ఏం సుశీ" అన్నాడు. రఘు ఆమె ముంగురులు సవరించి జడమీదుగా చేయిపోనిస్తూ.

"నేను రాను బాబూ. కొత్త వాళ్ళతో తిరగడానికి నాకు భయంగా ఉంటుంది. చక్కా మీరే వెళ్ళండి" అంది సుశీల.

ఒక రాజకీయ నాయకుడు ఉపన్యసిస్తూ: "కష్టపడి పని చెయ్యడంకంటె గౌరవప్రదమైనది మరొకటి లేదు......"

సభికుల్లో ఒకడు: "మీరు పని చెయ్యకపోవడానికి అదే కారణమా?"

"అయితే ఈ వెంకటలక్ష్మమ్మ గారితోనూ, రామమ్మ గారితోనూ స్నేహం చేస్తానంటావు. వీళ్ల స్నేహంవల్ల ఏమైనా ప్రయోజనముందా అని. ఆశమ్మ పోశమ్మ కబుర్లు చెప్పుకోవడమూ, వాళ్లమీదా వీళ్లమీద గుసగుసలాడడమేనా? చెపుతున్నాను సుశీ. ఇక వీళ్ళెప్పుడో కాని మన ఇంటికి చేరనీయకు. తరుచు పని కట్టుకు వచ్చి పడుతూ ఉంటారు. నీవు పెట్టే ఫలహారాలకోసం. ఆ కమలతో నీవు స్నేహం చేస్తే నీవు ఎంతో బాగుపడతావు."

"ఇప్పుడు నేను చెడ్డదాననేకదూ" అంది సుశీల మూతి ముడుచుకొని కనుబొమల మీదుగా చూస్తూ.

"కాదు సుశీ. నీకే ఛాదస్తం, పాతకాలపు వేషాలూపోయి నీవుకూడా ఆధునికురాలుగా తయారవుతావని నా ఆశ. ఆమెతో తప్పక స్నేహం చేయాలి. రేపు తప్పక రావాలి"

"నేను రానండీ. ఆవిడతో స్నేహం చేస్తే ఇక్కడ నలుగురూ ఏమనుకుంటారు?"

"నలుగురూ ఎవరూ? సీతారామయ్య గారిభార్యా, సుబ్బారావుభార్యా వగైరా లేనా. అనుకుంటే అనుకోనీ. నీవు తప్పక రావలసిందే. తరువాత ఆవిడకూడా మన ఇంటికి వస్తుంది. ఆమెతో స్నేహంచేస్తే ఎవరాక్షేపించగలరు? ఆమెమాత్రం మర్యాదా మంచీ తెలియనిదా? నిజంగా సుశీ ఆమెకున్న సుగుణాలలో నూరోవంతు కూడా ఈ పొరుగమ్మలలో లేవు. తెలుసునా?"

సుశీలకళ్లలో ఈర్ష్యా, అనుమానమూ స్పష్టంగా తొణికిసలాడుతున్నాయి. మూతి ముడుచుకు నే "ఆవిడకు సిగ్గంటే ఇట్లా మగవాళ్ళతో తిరుగుతుందా? ఆవిడతో నేను కూడా స్నేహం చేయనా నేనుకూడా మగదాన్ని అనిపించుకుందుకు" అంది.

రఘుకు చాలాకోపం వచ్చింది "నీవు ఈ తప్పూర్వకాలపుమనిషివి, సుశీ" అన్నాడు గట్టిగా. సుశీల అతనికళ్లలోకి చూసింది. ఆమె కళ్లలో నీరు నిలిచాయి. అలాగే అతనిపొమ్ములోకి సర్దుకుంటూ "నేను పూర్వకాలపు మనిషినే. నన్నిలాగే ఉండనీయండి. ఒక్కసారి ఆకాశానికి ఎత్తుదామనుకుంటే లేవలేను. ఈ వెర్రిసుశీని వెర్రిసుశీగానే ఉండనీయండి" అని మెల్లగా పక్కమీద వాలి ఇట్టే నిద్రపోయింది.

ఆమెనుమాస్తే రఘు ఏమీ చేయలేకపోయాడు. కోపం కూడా నిలవలేకపోతోంది. కాని ఎలా ఈమెను మార్చడం అన్నదే ప్రశ్నగా ఉంది. అలాగే ఆలోచించుకుంటూ నిద్రపోయాడు.

ప్రొద్దున అతను తలంటు స్నానంచేసి బట్టలు వేసుకున్న తరువాత సుశీల వచ్చి "ఈ వేళ బంగాళాదుంపలూ, టొమాటోలు తీసుకురండి" అంది; ప్రతి ఆదివారం అతనికి కూరల మార్కెట్టుకు పోయే అలవాటుంది కాబట్టి ఆ వేళ కూడా అక్కడికే వెస్తున్నాడనుకొని. రాత్రిమాట మరచిపోయింది. రఘు అన్నాడు: "ఈ వేళ మార్కెట్టుకు పోవడంలేదని చెప్పానుగదా దుర్గగుడికి వెళ్దామన్నాను గదా. నీవుకూడా త్వరగా బయలుదేరు."

"నే నెక్కడికీ? నేను రానని చెప్పాను గదా."

"నేను మళ్ళీ రమ్మని చెపుతున్నాను. వస్తావా రావా సూటిగా చెప్పు"

సుశీల తలుపు కానుకొని నిలబడి మెల్లగా అతని కళ్ళలోకి బెదురుగా చూసింది. మళ్లీ తలవంచేసుకుంది.

"ఏం సుశీ చెప్పవేం."

"నేను రాలేనండి. నన్ను బలవంతపెట్టకండి" అంది చివరికి.

సరేనని రఘు తనొక్కడే పోదామని బయలుదేరాడు. గుమ్మం దిగబోతుంటే పిల్లలిద్దరూ పరుగెత్తుకు వచ్చారు "నాన్నా మేము కూడా వస్తాము"ని అరుస్తూ. "సరే రండి" అని పాపనెత్తుకొని, సుకుమార్‌ను నడవమని బయలుదేరాడు. సుశీల వాళ్ళను చూసి పరుగెత్తుకువచ్చి "అయ్యో వాళ్ళను కూడా ఎందుకండీ. వాళ్ల తలలకు నూనె రాసి దువ్వనేనా లేదు. పోనీ ఒక్కక్షణం ఆగండి, తల దువ్వి పంపుతాను" అంది. కాని రఘు ఆమె వైపుకేనా తిరగకుండా ముందుకు నడచి వెళ్ళిపోయాడు.

కమల రఘునూ పిల్లలనూ చూడగానే "ఆవిడ రాలేదేమండి" అని అడిగింది.

"ఆవిడకు వీలులేదట. రానంది. ఇంటి వద్ద చాలా పనులున్నాయట" అన్నాడు రఘు

కమల పిల్లల్ని చూసి పాపనూ సుకుమార్‌నూ చెరో చేతితో ఎత్తుకొని ముద్దాడి, బుగ్గలు చిదిమి పేర్లేమిటని అడిగింది వాళ్లను. చెప్పారు. కమల మళ్ళీ ముద్దుగా ఉన్నారో, ఇం కన్న తల్లి మరి ఎలా ఉండాలా చూసేవరకూ నాకు తోచదు ఎప్పుడో అప్పుడు త్వరలోనన్ను మీయి తీసుకువెళ్ళాలండి" అంది. రఘు అలాగనని తన పిల్లలను పద్యం అప్పజెప్పమన్నాడు. వాళ్లు చెప్పారు. రఘు గర్వంగా తన పిల్లలకేసి చూశాడు. కమల మరింత ముచ్చటపడి వారి నెత్తుకొనే ముందుకు నడిచింది.

సిటీబస్సుకోసం నిలబడ్డారు. కాని ఎంతసేపటికి బస్సు రాకపోయేటప్పటికి విసుకుపుట్టి రఘు "ఈ బస్సు ఈ యుగంలో వచ్చేటట్లు లేదండి. వచ్చినా చోటుంటుందో ఉండదోకూడా చెప్పలేము. దానికన్న

అన్నాడు.
మల. రఘు
డు. కమ
వె. రఘు రెండో
... రిక్షాలు బయలు
తనతో కూడా తెచ్చిన
పెట్టూ పిల్లల్ని కబుర్లలోకి
ఉంది. వాళ్ళ మాటల ప్రవాహానికి ఇంక అంతులేకపోయింది. ఏవేవో వాళ్ళకు తోచినవన్నీ చెప్పివేసున్నారు. వాళ్ళ మాటలు వింటూ వాళ్ళతోబాటు నవ్వుతూ రిక్షా వెళ్తున్న సంగతే గుర్తించలేకపోయింది కమల. రిక్షా ఆగేటప్పటికి "అప్పుడే వచ్చేసిందా కొండ" అంటూ దిగింది. జనం చాలా మంది పైకెక్కుతున్నారు. ముష్టివాళ్లు కమలావాళ్ళను చుట్టివేశారు తలో కాని పడవేసింది కమల పిల్లలిద్దరినీ ఎత్తుకొని నడవబోయింది కమల రఘు ఆపి సుకుమార్‌ని ఎత్తుకున్నాడు. ఇద్దరూ ముందుకు సాగారు. ఏభై మెట్లు దాటేటప్పటికి పైనుంచి ఏడుగురుపిల్లలతోబాటు వస్తున్న దంపతుల్ని చూసి కమల ఆగిపోయింది. ఎవరూ - సీతారామయ్యగారూ, భార్యా పిల్లలే! అవిడసంగతి జ్ఞాపకంవచ్చేసరికి కమలకు భయం వేసింది తననిలా చూస్తే ఏమనుకుంటుందో అని. కాని తప్పించుకోడానికి కూడా వీలు లేకపోయింది. వెంకటలక్ష్మమ్మగారు చూడనే చూసింది. అవిడకూడా కమలకేసి ఆశ్చర్యంగా చూస్తూ నోరు తెరచుకొని చూస్తూ ఉండిపోయింది. పిల్లలు కమల దగ్గరకు పరుగెత్తి వచ్చారు. కమల చేసేదేమీ లేక సీతారామయ్యగారికీ, వెంకటలక్ష్మమ్మగారికీ నమస్కారం పెట్టింది. సీతారామయ్యగారు "ఆవేళ రైలులో వచ్చింది నీవేకాదూ తల్లీ?" అన్నారు. "ఔనండి" అంది కమల.

వెంకటలక్ష్మమ్మగారినోట కొంచెం మాట రాగలిగింది. "అదేమిటమ్మా ఈ రఘురామయ్యగారెలా తెలుసు నీకు. వీరు కూడా నీకేమన్నా బంధువులా? ఎన్నడూ చెప్పారుకాదే రఘురామయ్యగారు" అంది రఘువైపుకు తిరిగి అవిడ.

రఘు తనే చెప్పాడు: బంధువులు కాదండి మా ఆఫీసులో పనిచేస్తున్నారు. అంగున్న పరిచయమైంది ఈ ఊరు తెలియదంటే చూపిస్తున్నాను"

వెంకటలక్ష్మమ్మ గారి నోరు మరింత తెరచుకుంది. "ఏమిటే ఆఫీసులో పనిచేయడమా! ఎవరూ? నీవేనమ్మా? అయితే బంధువులింటికి చూడటానికి వచ్చానన్నావుకదూ?"

"అవునండీ, అలాగే అన్నాను మీరేమనుకుంటారోనని" అంది కమల వెంకటలక్ష్మమ్మగారిపిల్లవాడి బుగ్గలు నొక్కుతూ

"అయితే నీవీ ఊరు వచ్చింది ఉద్యోగం కోసమేనన్నమాట" అంది వెంకటలక్ష్మమ్మగారు మళ్ళీ.

మాట్లాడకుండా తల ఊపింది కమల. వెంకటలక్ష్మమ్మగారు మరికొన్ని క్షణాలు కమలకేసే చూసి మూతి బిగించుకొని "సరే వెళ్లొస్తానమ్మా" అంటూ పిల్లల్ని "రండర్రా వెధవల్లారా" అని కేక వేసి త్వరత్వరగా దిగసాగింది పిల్లలమూక వెంటరాగా సీతారామయ్యగారుమాత్రం కమలదగ్గరే కొంచెం సేపాగారు "ఉద్యోగం చేస్తున్నావన్నమాట, తల్లీ" అన్నారు.

కమల మౌనంగా ఊరుకుంది. ఈయనకూడా ఏమన్నా అంటారేమోనన్న భయంతో.

"చాలామంచిపని చేస్తున్నావు తల్లీ నీలాగే అందరుపిల్లలూ చేస్తే మనలాంటివాళ్లకిన్ని సమస్యలుండక పోవునేమో సంసారాలు ఇంకా సుఖంగా సాగడానికి వీలవునేమో. లోకు లేమనుకున్నా భయపడవలసినపని లేదమ్మా వాళ్లు మనకష్టంలో ఏమీ సాయపడరు - " అంటూండగానే "ఏమండోయి, కదలిరారేమండీ, రండీ" అంటూ భార్య క్రిందనుంచి కేకలు వేయసాగింది ఊరంత గొంతుకతో.

"వస్తానమ్మా. ఆవిడగారికి భక్తి ఎక్కువ, పాపం. ఆ భక్తితో చాలా బాధలు పడవలసివస్తోంది. వస్తాను, నాయనా, సుశీలనుకూడా తీసుకురాకపోయావా, ఈవిడకీ సుశీలకీ పరిచయమైతే బాగుండును" అంటూ సీతారామయ్యగారు తన విశాలకాయాన్ని మెట్లమీదనుంచి దింపుకుంటూ వెళ్లిపోయారు.

రఘూ కమలా ముందుకు సాగారు. గుడి దాపుకు పోతున్నారు. ఇంతలో వాళ్ల దగ్గరకు ఒకడు పరుగెత్తుకు వచ్చాడు. "బాబుగారూ, ఈ అరటిపళ్లు తీసికొండి, మీకూ అమ్మగారికీ, పిల్లలకీ ఒకడజను ఇస్తానండీ" అని ఒక డజనుతీసి యిచ్చాడు. రఘు డబ్బులిచ్చి తీసుకున్నాడు. కమల ఏదో ఆలోచనలో పడిపోయింది. మెల్లగా అంది. "రఘుగారూ, మీరు ముందు గుడిలోకి వెళ్లి రండి. మీరు వెళ్ళివచ్చిన తరువాత నేను పిల్లలతో వెళ్ళి వస్తానం"ది రఘు కొంచెం సేపామెకేసి చూసి ఆమెకు తోచిన దేమిటో గ్రహించి, "నేను వెళ్ళనక్కర్లేదండి. మీరు వెళ్ళిరండి" అని ప్రక్కన ఉన్న ఒక పిట్టగోడమీద కూర్చున్నాడు. కమల పిల్లల్ని తీసుకొనివెళ్లి గుడికి ప్రదక్షిణ చేసి, లోపలికి పోయి పిల్లలచేత పళ్ళిప్పించి, తనూ పళ్లిచ్చి, దక్షిణ ఇచ్చి ఇవతలకు వచ్చింది. తిరిగి దిగడం మొదలు పెట్టారు కమలా రఘూ కొండమెట్ల క్రింద ఒకమనిషి కొండపల్లి బొమ్మలమ్ముతున్నారు. కమల ఆ మనిషిదగ్గర ఏనుగు బొమ్మ, ఆవుబొమ్మ, కొని పిల్లలకిచ్చింది. చివరికి వాళ్ళను వదలలేక వదలలేక వదిలింది. రఘు పిల్లలను తన రిక్షాలోకి ఎక్కించుకున్నారు. "మీ భార్యగారిని తీసుకురాలేకపోయారు వారు నేనీనాయంత్రం రావా" అంది కమల.

"ఈ వేళ మీరు మహిళాసభకు వెళ్తానన్నారుకదా నేను చెపుతాను ముందుగా. మరొకరోజున తప్పక తీసుకువస్తాను." అని ఆమెదగ్గర సెలవు తీసుకున్నాడు రఘు రిక్షావాడిని పోనీయమన్నాడు. ఇంటికి వెళ్ళి భోజనంచేసి కొంచెంసేపు నిద్రతీసి, లేచి మొగం కడుక్కొని భార్యతెచ్చిన కాఫీ త్రాగి, బట్టలు వేసుకొని బయలుదేరబోయాడు రామమోహన లైబ్రరికి పోయి అక్కడనుంచే లీలామహలుకు పోదామని. భర్త బయలుదేరడం చూసి సుశీల ఎదరకు వచ్చింది భర్తకేసి ప్రశ్నార్థకంగా చూస్తూ, ఎక్కడికి వెళ్తున్నాడో చెప్తాడేమోనని. తాను స్వయంగా అడగదు అలా అడగడం అపశకునం అనే దృష్టితో. ఎప్పుడూ చెప్పేవాడు రఘు ఆవేళ మాట్లాడకుండా, ఆమెకేసైనా చూడకుండా వెళ్ళిపోబోతున్నాడు. ఎలాగో తెగించి అడిగింది సుశీల "సాయంత్రం సినిమాకు తీసుకు వెళ్తానన్నారు కదూ. ముందుగా వస్తారుకదూ?" అని. "లేదు" అన్నాడు ముక్తసరిగా రఘు. వెనక్కి తిరగకుండానే వెళ్లిపోయాడు. మొదట్లో భార్యను సాయంత్రం సినిమాకు తీసుకువెళ్లాలనే అనుకున్నాడు. ప్రొద్దున్న తనతో రాలేదని కోపంలో ఒంటరిగా మాటినీ ప్రోగ్రాము పెట్టుకున్నాడు. సుశీలకు రఘు ఇలా ఎందుకు ప్రవర్తిస్తున్నాడో పూర్తిగా అర్థం కావడంలేదు. ఈసాయంత్రం సినిమాకు తీసుకువెళ్తానని నాలుగు రోజులక్రిందట తనే చెప్పాడు. ఇప్పుడిలా



ప్రొద్దుతిరుగుడు పూలు
ముద్దులొలుకును చూడు!

—ఫొటో: వి. తంబి.

★ అబల ★

కాదని ఇంతత్వరగా ఎక్కడకు పోతు న్నట్లు? ఆవిడ ఎవరోకాని ఆవిడకు మళ్ళీ ఏకొండో చూపించడానికి కాదు కదా. ప్రొద్దున్న పిల్లలిద్దరూ రిక్షాలోనుంచి దిగీ దిగగానే ఇంట్లోకి పరుగెత్తుకువచ్చి బొమ్మలు తల్లికి చూపించి "ఆవిడ ఇచ్చింది. ఆవిడ చాలా మంచిదమ్మా. మమ్మల్ని ముద్దుపెట్టుకుంది, మాకన్నీ పెట్టింది" అంటూ తెగ చెప్పుకుపోయారు. వాళ్ళమాటలు జ్ఞప్తికి తెచ్చుకుంది. సుశీల హృదయంలో మంట బయలుదేరింది. ఎవరీమె తనపిల్లల్నింతగా చనువుచేసుకుందుకు, తన భర్తను కూడా తిప్పుకుందుకు. పిల్లలు కొండపల్లి బొమ్మలతో ఆడుతూనే ఉన్నారు. సుశీల మాత్రం బాధాకరమైన ఆలోచనలతో మనస్సుచెడి అలాగే మంచంమీదకు వాలి మొగం తలగడమీద ఆన్చి ఆలోచిస్తూ ఉండి పోయింది.

వెంకటలక్ష్మమ్మగారు ఇంటికి చేరేవరకూ కమలనుగురించి పూర్తిగా ఆలోచించలేక పోయింది. అంతవరకూ ఆమెకు కలిగిన ఆశ్చర్యం ఆమెకే ఆలోచనా తట్టకుండా చేసింది. ఇప్పుడు రైలు ప్రయాణంలో విశేషాలన్నీ కూడా జ్ఞాపకం తెచ్చుకుంది. కమల తనను మోసంచేసిందని, పెద్ద మాయలో పడవేసిందని నిర్ణయించుకుంది. ఎంత కపటం! ఎంత నంగనాచితనం! ఎంత అమాయకురాలిగా ప్రవర్తించిందా నాడు. ఈ వేళ నిజంరంగు బయటపడింది! ఎంత సిగ్గులేనిమనిషి! పరాయి మగవాడివెంట ఎలా తిరుగుతోందో. ఉద్యోగంకూడా వెలగబెట్తోందట! తననే మోసంచేసింది ఎంత మాయలాడి! ఉక్రోషం పట్టలేక పోయిందావిడ. ఎలాగో అలాగ తన మన సులోని ఆక్రోశాన్ని వెళ్ళబుచ్చాలి. ఇరుగు పొరుగు అమ్మలక్కలతో చెప్దామంటే వాళ్ళ భర్తలింట్లో ఉండేవేళ. పైగా తను వంట చేసుకొని భోజనాలతంతుచూసు కోవాలి. అందువల్ల వంటసంబంధంలో ఆ ఉబలాటం ఎలాగో ఆపుకుంది. భర్తకు భోజనం వడ్డిస్తూ ఇక ఆగలేకపోయింది: "ఏమండీ చూశారా" అంటూ ఎదరకు వచ్చింది నేతిగిన్నెతో.

"ఎవరినీ—నిన్నా, నేతిగిన్నెనా? ఏం, నెయ్యి నిండుకుందా ఏమిటి?" అన్నారు సీతారామయ్యగారు.

"అబ్బ మీ ధోరణి మీరు వదలరుకదా, నేను చెప్పేది కమలమాట. అంత మోసకత్తె మరొకటి ఉంటుందా?" అంది.

సీతారామయ్యగారు అదే స్వరంతో "అంత మంచి అమ్మాయి మరొకతె ఉంటుందా?" అన్నారు.

వెంకటలక్ష్మమ్మగారు మూతి మూడు వంకరలు చేసింది. మెటికలు విరిచింది: "ఏం మంచి? — దాని మంచి మంటబెట్టి నట్టే ఉంది. నన్ను ఎంత మోసంచేసింది!" అంది.

"నిన్నేం మోసంచేసింది. నీకు తెలియ కుండా నీ డబ్బు పట్టుకుపోయిందంటా వేమిటి?"

"అదికాదండి. ఎంతవినయం నటించిందా రోజు! ఊరికే చుట్టాలను చూడడానికి వచ్చానని చెప్పింది. వచ్చింది ఉద్యోగం కోసం! ఎంతమోసం!"

"ఆవిడ ఉద్యోగంచేస్తే నీకేం మోసం మధ్య?"

"అయితేమాత్రం ఆ వేళ ఎందుకలా చెప్పాలి—ఎంత దొంగబుద్ధిదీ కాకపోతే"

"ఏం చెప్పింది. అసలామెను ఏమన్నా చెప్పడానికి అవకాశమిచ్చావా నీవు? నీవే అంతా చెప్పావు. నిన్ను కాదనడానికి ధైర్యంచాలక అలా చెప్పింది," అన్నారు సీతారామయ్యగారు.

వెంకటలక్ష్మమ్మగారు కోపంతో నేతి గిన్నె భర్తదగ్గర నేలనుపెట్టి కొట్టింది 'మీరే వడ్డించుకోండి' అన్నట్లు. భర్తకేసి కోపంగాచూస్తూ: బాగుందండీ మీరామెను వెనకవేసుకురావడం! అయినా దాని బుద్ధి తెలుస్తూనేఉంది. ఎంత చెడుబుద్ధిదీ కాక పోతే అలా ఆ సుశీల మొగుడితో తిరగడ మేమిటి—సుశీల పచ్చనికాపురం పాడు చేయడానికి. ఆ రఘురామయ్యగారికి మాత్రం ఏం వచ్చిందంట దానితో తిరుగు తున్నాడు. ఎంతసిగ్గు! ఎంతసిగ్గు! అసలు ఆ మనిషిఉన్న ఊళ్ళో ఏదో అభాసుపని చేసిఉంటుంది. నలుగురూ నాలుగూ అనే టప్పటికి ఇలా పారిపోయి వచ్చిఉంటుంది. దాని వాలకం అలాగే ఉంది" అంది.

"ఆ అమ్మాయివాలకానికేం సరస్వతి లాగుంటే. ముందు నీ వాలకం బాగుండ లేదు నాకిప్పుడు. నీవేమీ ఎవరికో సంకంగా రుపడకు. నీవు కంగారు పడకుండా ఉంటే సుశీల కాపురానికికానీ మరొకరి కాపు రానికికానీ ప్రమాదమేమీ రాదు" అంటూ లేచి చేయి కడుగుకొని వగరసంచారానికి బయలుదేరారు సీతారామయ్యగారు భార్య ఏదో సన్నాహంమీద ఉందని శంకిస్తూ.

వెంకటలక్ష్మమ్మగారు మళ్ళీ మూడు వంక రలు తిప్పింది మూతి. మెటికలు విరిచింది.

సాయంత్రం కాస్త చల్లబడి వీధిలోకి సుశీల పోవచ్చునిపించిన తరువాత ఆవిడ పిల్లల్ని వేసుకొని వీధినబడింది సుశీల యింటికి పోవ డానికి. దారిలో రామమ్మగారినీ, జాన కమ్మగారినీ, సుబ్బమ్మగారినీ, మారమ్మ గారినీ, వెంకమ్మగారినీ కూడా కేక వేసింది. అందరూ ఇదే వస్తున్నామంటూ పరుగెత్తుకు వచ్చారు కబుర్లె వాళ్ళకు తేలికగా దొరికే కాలక్షేపం కాబట్టి. వారంతా సుశీల వాకిట్లో అడుగు పెట్టేసరికి సుశీల కంగా రుగా లేచి పమిటకొంగుతో కళ్ళు తుడుచు కొని చాప పరచింది వారు కూర్చోవడానికి. వాళ్ళు సుశీల మొగం తుడుచుకోవడం గమ నించారు. ఒకరి మొగా లొకరు చూసు కొన్నారు సాభిప్రాయంగా. చాపమీద చతికిలబడ్డారు. సుశీల మనస్సులో ఉన్న ఆందోళన ఇంకా పోక వెలవెలబోతున్న మొగంతో అలాగే కూర్చుంది. "మీ ఆయన ఏరమ్మా" అని ఉపక్రమించింది ఇంటిదగ్గర కోడల్ని కాసి పెట్టే సుబ్బమ్మగారు.

"ఏమోనండి, ఎక్కడికో వెళ్ళారు" అంది

ఒక యువకుడు మరొక యువకునితో : "నేను కమలని ప్రేమించినట్లు నీకు తెలుసుగా. ఆమె బీదపిల్ల అని మా నాన్న ఆ సంబంధం వద్దంటున్నాడు. వేరే ధనవంతుల సంబంధం ఒకటి ఉంది. వాళ్లు పదివేలు కట్నం ఇస్తామంటున్నారు, ఆ సంబంధం చేసుకోమని మా నాన్న పోరుతున్నాడు. నీఉద్దేశం ఏమిటి? ఏ పిల్లని చేసుకో మంటావు?"

"అదేమిటోయ్. డబ్బుకోసం ప్రేమను వదులుకుంటావా? కమలనే పెళ్లిచేసుకో."

"నేనూ అదే అనుకుంటున్నానులే."

"భేష్. మంచివాడివికాని, ఆ రెండో సంబంధంవాళ్ల ఎడ్రసు కాస్త చెబుదూ."

"అయితే నువ్వు అలా ఉన్నావేమమ్మా" అని అడిగింది రామమ్మగారు.

సుశీల తన ఇంటిగుట్టు రచ్చ కెక్కించడానికి ఇష్టపడక మొగంమీదకు లేని నవ్వు తెచ్చుకొని "నేనెలా ఉన్నాను? మామూలుగానే ఉన్నానే" అంది.

"మాముందు దాస్తావెందుకమ్మా, నీ మొగం ఈవేళ కలకలలాడుతూ లేంకే. ఏదో వెలవెలబోతున్నట్టుగా ఉంది" అంది రామమ్మ విషయ సేకరణలో భర్తకేమాత్రం తీసిపోక.

"నా మొగం వెలవెలపోతుండడానికి నాకేమన్నా లోటుంటేగదా. దేవుడి దయవల్ల అంతా బాగానే ఉంది" అంది సుశీల.

"నాకు తెలుసునమ్మా నీవు లోపల ఎందుకు బాధపడుతున్నావో" అని రంగంలోకి దూకింది వెంకటలక్ష్మమ్మగారు. "కాని తల్లీ, మీ ఆయనను ఓ కంట కనిపెట్టున్నావా?" అని అడిగింది.

ఆవిడ అలా అడగడంతో సుశీలకు అభిమానం వచ్చింది. తన భర్త నడతనుగురించి ఇతరులు విమర్శించడం ఆమె కేమాత్రమూ నచ్చలేదు. "మా ఆయనకేం? ఎందుకు కనిపెట్టాలి?" అని అడిగింది తీక్ష్ణంగా.

"అయ్యో తల్లీ, నీదాకా రాలేదమ్మ ఇంకా. ఊళ్ళో అంతా గుప్పుమంటూంటేనూ? ఎవళ్ళు చెప్పకున్నా ఇదే సంగతి. మీ ఆయన ఒకదానివెంబడి తిరుగుతున్నాడటమ్మా" అంది వెంకటలక్ష్మమ్మగారు అసలు విషయానికి దిగి.

"మాఆయన అలాంటివారు కారు" అంది సుశీల తన భర్తమీద మాటపడనీయకూడదనే పట్టుదలతో.

"మీ ఆయన అలాంటివారు కారూ? ఎవరి మట్టుకు వారు అలాగే అనుకుంటూ ఉంటారమ్మా తమ కళ్ళదాకా వచ్చేవరకూ. నే నబద్ధం చెపుతున్నా ననుకుంటున్నావా? అసలు నే నెన్నడేనా అబద్ధం చెప్పి ఎరుగుదునా, చెప్పు. ఈవేళ ప్రొద్దున ఈ నా కళ్ళతో స్పష్టంగా చూశాను. దుర్గగుడినించి వస్తూంటే మీ ఆయనా అదీ ఇద్దరూ కలిసి పైకి వస్తున్నారు. మీ పాప నావిడ ఎత్తుకుంది. సుకుమార్ని ఆయన ఎత్తుకున్నారు. ఎంత మిడిసిపడుతోంది మీ ఆయనప్రక్కన అది! ఇద్దరూ ఒకటే ఇదిగా కబుర్లు చెప్పుకుంటూ నవ్వుకుంటూ వస్తున్నారు. నేను చూసి కొంతసేపు నా కళ్ళు నేనే నమ్మలేకపోయాను. కాని స్పష్టంగా కనిపిస్తూంటే చేసేదేమిటి? అయితే నీ పిల్లలున్నారుకదా, వాళ్ళు చెప్పలేదూ నీతో?" అని అడిగింది వెంకటలక్ష్మమ్మగారు.

సుశీల గాంభీర్యం ఎగిరిపోయింది. ఆదుర్దాతో పెదవులు వణికిపోయింది. బిక్క మొగం వేసి "అవును చెప్పారండీ" అంది వణుకుతున్న కంఠంతో.

అంతవరకూ ఈ ఉదంతం బాగా తెలియని అమ్మలక్కలు ముందుకు జరిగారు ఏమి టేమిటి అంటూ. వెంకటలక్ష్మమ్మగారే అంది: "అయినా అస్తమానూ ఆ ఆడదానితో అలా తిరిగితే ఏం బాగుంటుందమ్మా? పోనీ కుర్రాడా ఏమన్నానా, ఇద్దరు పిల్లల తండ్రి. అందులోనూ సాక్షాత్తూ లక్ష్మిలాంటి భార్య ఉండగా. ప్రొద్దున్న అదరిబాటున చూసి నువ్వేనేమో ననుకున్నాను, సుశీలమ్మా. కాని తీరా చూసేసరికి అది. అప్పుడు నేనెలా బాధపడిపోయాననుకున్నావు? నీవు మీ ఆయన ప్రక్కన వుంటే చూడడానికి ఎంత ముచ్చటగా ఉండేది. అటువంటిది దానిని వేసుకొని తిరుగుతున్నాడమ్మా."

"తిరగడ మేమిటి?" అంటూ తన కందిన సమాచారం తానందచేసింది సుబ్బారావు భార్య రామమ్మ. "మొన్న మీ ఆయన ఆ మనిషి పార్కులో దగ్గర దగ్గరగా కూర్చొని ఉండగా మావారు చూశారట. అప్పుడు వారు కంగారుగా ప్రక్కకు తప్పుకొని వచ్చేశారట. అది ఎంత దుర్బుద్ధిది కాకపోతే ఇలా పరాయి మగవాడికి దగ్గరగా కూర్చుంటుందమ్మా."

"ఇంతకీ అది ఎవరు, సంసారపు మనిషా, మరోక రకమా" అని అడిగారు సుబ్బమ్మగారు.

"అదికూడా వీరంతా చేసే ఆఫీసులోనే పనిచేస్తోందటమ్మా. దాన్ని నేను బాగా ఎరుగుదును. మొన్న రైలులో మాతో కూడానే ప్రయాణం చేసింది. అప్పుడెంత వినయం, ఎంత మర్యాద నటించింది." చుట్టాలని చూడడానికి వస్తున్నానని చెప్పింది. దాని మాటలకు మోసపోయి నేను నా ప్రక్కనే కూర్చుందుకు చోటిచ్చాను. నేను తెచ్చుకున్న ఫలహారాలు కూడా పెట్టాను. ఎత్తుకోవడానికి మా పిల్లవాడినికూడా ఇచ్చాను. ఇలాంటిదని తెలిస్తే దగ్గరకు చేరనిచ్చేదాన్నా? పిల్లలమీద చేయి వేయనిచ్చేదాన్నా? ఇదుగో నమ్మావ్ సుశీలమ్మా, మీ పిల్లల్ని చేరదీస్తోంది అది వాళ్ళను దానిదగ్గరకు వెళ్ళనీయకు. ఇలాగే వాళ్ళు మగాళ్ళను బుట్టలో వేసుకునేది. ఆ వేళ నాతో ఉద్యోగం చేయడంకోసం వస్తున్నానని చెప్పిందా? ఎంత మాయలాడి! అది మంచిదే అనుకున్నాను - నాకేం తెలుస్తుంది. ఈవేళ దానిరంగు తేలింది. వినయం, అణకువ, సిగ్గూ అన్నీ ఎగిరిపోయి ఎంత మిడిసిపడిపోతోంది. కట్టుకున్న పెళ్ళానికేనా చాలదా తీరు! నన్ను చూసి తప్పించుకోబోయింది. కాని పోవడానికి వీలులేక ఆగిపోయింది."

"అట్లాంటిదాని కేబుద్ధీ లేకుండా ఎట్లా ఉంటుంది? ఇక ఆలస్యంచేస్తే లాభంలేదమ్మా" అంది రామమ్మ సుశీలతో, సుబ్బమ్మా, వెంకమ్మ, జానకమ్మ కూడా అవునన్నారు.

సుశీల పూర్తిగా డీల అయిపోయింది. కళ్ళనుంచి అశ్రుప్రవాహం పొంగివచ్చింది. మూసుకుపోతున్న గొంతుకతో వెంకటలక్ష్మమ్మగారిని ప్రతిమాలింది: "పిన్నిగారూ, నాకేమీ తోచడంలేదు. రెండు రోజులనుంచీ ఆయన మాటలు వింటూంటే నాకూ అనుమానం తట్టిందండీ. కాని ఇప్పుడు మీరు చెప్పేవరకూ పూర్తిగా నమ్మకం కలగలేదు. నాకు చాలా భయంగా ఉందండీ. బాబుగారితో చెప్పి ఆయనను దారిలో పెట్టించమనండి, బాబుగారంటే ఆయనకు చాలా గౌరవం."

"సరేనమ్మా, బాబుగారే దారికొరు నీకు. మా రోజుల్లో మఱికీ వచ్చాయి మా ఆయనకూ వచ్చాయి ఏళ్ళు. ఏం లాభం? అది అంతే



★ అబల ★

ఆయన కూడా పొంగి పడిపోతున్నారమ్మా, అది చాలా మంచిదట. చాలా తెలివైనదట. సరస్వతిలా ఉంటుందట మంచిపనే చేస్తోందట. అసలు నిజానికి మా ఆయనకు వలభైఏళ్లు దాటి, ఇంతమంది పిల్లలు పుట్టాక ఇటువంటి బుద్ధులు పుట్టవని ఊరుకుంటున్నాను కాని, పడుచుతనంలో అవే మాటలు మాట్లాడిఉంటే, ఇంట్లోనుంచి వెళ్ళగొట్టేసి ఉందును," అందావిడ.

"మరి ఎట్లా పిన్నిగారు ఆయన దారిలోకి వచ్చేటట్లు చేయడం? నేను చిన్నదాన్ని. నాకేమీ తెలియదు. ఆయనతో గట్టిగా మాట్లాడలేను కూడా. నాకేమీ తోచడం లేదు" అంటూ సుశీల కన్నీళ్లు తుడుచుకోసాగింది.

"ఏమీ లేదమ్మా, నీవు మీ పుట్టింటికి ఒక ఉత్తరం రాయి ఎవరినో ఒకరిని బయలుదేరి రమ్మని. రేపు ప్రొద్దున్న మా పెద్దవాడి చేత పంపించి పోస్టులో వేయిస్తాను. మీ అమ్మో అన్నగారో చెప్తేనేకాని ఆయన వినరు" అంటూ వెంకటలక్ష్మమ్మగారు ఇంకా ఏదో చెప్పబోతూ దూరాన రఘు రావడం చూసి కంగారుగా లేచింది. అందరూ హడావుడిగా లేచి వీధిలోకి పరుగెత్తడం మొదలుపెట్టారు. వాళ్లు వెళ్లిన తరువాత రఘు లోపలికి ప్రవేశించాడు. భార్యకు సినిమాకథ చెప్పి, సినిమా విశేషాలన్నీ చెపుదామని ఉత్సాహంతో వచ్చాడు కాని ఇప్పుడు ఈ వెంకటలక్ష్మమ్మగారూ వగైరాలు తన యింట్లో తిరిగి సమావేశం కావడంచూసి అతనికి మళ్ళీ మంట పుట్టుకు వచ్చింది. ఎన్నిసార్లు చెప్పినా సుశీల వీళ్లను చేరనీయకుండా ఊరుకోవడంలేదు కోపంతో దడదడా దొడ్లోకి పోయి కాళ్లూ చేతులూ కడుగుకొని సుశీల నేమీ పలకరించకుండా తిన్నగా తన గదిలోకి వెళ్లి పుస్తక పఠనంలో మునిగిపోయాడు. కొంతసేపటికి సుశీల భోజనానికి పిలిచింది. రఘు లేచి మాట్లాడకుండా వెళ్లి పీటమీద కూర్చొని తినసాగాడు.

సుశీల వడ్డించి ఒక ప్రక్క నిలబడి కళ్ళనీళ్లు పెట్టూ, అతనికేసి జాలిగా చూస్తూ ఉంది. తన మొగంకేసి చూస్తాడేమోనన్న ఆశతో. రఘు తల ఎత్తనేలేదు. భోజనం అయిన తరువాత పిల్లలు వచ్చి పద్యాలు చెప్తే విన్నాడు కాని వాళ్ళను ముద్దుపెట్టుకోకుండానే వెళ్ళిపోయాడు. సుశీల అలాగే కూలబడిపోయింది. అనుకున్నదంతా అయింది. బాధతో దహించుకుపోసాగింది ఆమె. ఎన్నడూ ఇంత రుసరుసలాడుతూ భోజనం చేయలేదు భర్త. ఈ వేళ తానేమేనా అతని కక్కరలేకపోయింది. తనకు రోజురోజుకూ దూరమైపోతున్నట్లున్నాడు. సుశీల వెళ్ళి పీటమీద కూర్చుంది. కాని అన్నం సహించలేదు. కంచం అలాగే పట్టుకువెళ్ళి మూతపెట్టి వంటయిల్లు సవరించి గొళ్లెంపెట్టి వచ్చింది. రఘు మంచంమీద పడుకొని ఏదో ఆలోచనలో మునిగిఉన్నాడు. సుశీల వెళ్ళి అతని కాళ్ళవైపు తలవంచుకొని నిలబడింది. కాని రఘు ఆమెకేసి చూడలేదు. ఆమె రావడం, కాళ్ళవైపు నిలబడడం గమనించే ఉన్నాడు కాని ఆలోచనల్లోపడి కదలలేదు రఘు. సుశీల చాలాసేపలాగే నిలబడిఉంది. ఇంతలో కాళ్ళమీద కన్నీరు బొట్లు పడేటప్పటికి రఘు ఉలిక్కిపడిలేచి సుశీల మొగంకేసి చూశాడు. ఆమె తన కన్నీళ్ళలో నిండిన మొగం అతనికేసి ఎత్తి దీనంగా చూసింది. రఘు ఒక క్షణం మాట్లాడలేకపోయాడు. వెంటనే తేరుకొని: "ఏమిటిది, ఎందుకిట్లా ఉన్నావు' అని అడిగాడు ఆశ్చర్యంతోనే. "నేనేం తప్పుచేశానండి, నన్నిట్లా శిక్షిస్తున్నారు" అంది సుశీల గొంతుక పెకలించుకుంటూ. "నీవు తప్పేం చేశావు? ఎవరన్నారు? ఎవరు శిక్షిస్తున్నారు? నేనా! ఏమిటి, నాకేం బోధపడడంలేదు, సుశీ" అన్నాడు రఘు మరింత ఆశ్చర్యంతో.

"నేనంటే ఎందుకింత అసహ్యం కలిగింది మీకు? ఆ పరాయి ఆమెతో—" అంటూ ఆగిపోయింది సుశీల.

రఘు తెల్లబోయాడు. ఆమె చెప్పదలచుకున్న దేమిటో గ్రహించాడు. తనకూ కమలకూ మధ్య ఏర్పడిన స్నేహంపైన అప్పుడే ఊళ్ళో గుసగుసలు బయలుదేరాయన్న మాట. రఘు కొంతసేపు నిశ్చేష్టుడైపోయాడు. తిరిగి వెంటనే కోపం పొంగుకు వచ్చింది అతనికి. కుద్ర సంఘం! ఉచితానుచితాలు తెలియవు! తనకూ కమలకూ ఏర్పడిన స్నేహంమీదనా గుసగుసలు! తమ నడతలో ఒక్క తప్పు ఎత్తి చూపించగలరా ఎవరేనా? తప్పు లేనిచోట తప్పు ఆరోపిస్తున్నారు లోకులు. కాకులవంటి లోకులతో పాటు సుశీల కూడా తనను శంకించడమా. ఇలా జరుగుతుందని అతనింతవరకూ ఊహించలేకపోయాడు. అతనికి అసహ్యమూ కోపమూ ఎక్కువై అలాగే ప్రక్కకు తిరిగి పడుకున్నాడు. సుశీల అతని కాళ్లు పట్టుకొని వాటిమీద తల ఆన్చి వెక్కి వెక్కి ఏడవసాగింది. ఆమె ఈ దాస్యపు చేష్టలూ ఏడ్పూ అతనిని కరిగించే బదులు మరింత రోత కలిగించాయతనికి. తన కాళ్లను విసురుగా విదిలించుకున్నాడు. ఆ విదిలించుకోవడంలో సుశీలకు దెబ్బ తగిలి అలాగే నేలమీద పడిపోయి కన్నీటిమడుగు చేస్తూ ఉండిపోయింది.

ప్రొద్దున్నే లేచిన తరువాత రఘు నేలమీద సుశీలను చూశాడు. ఆమె మొగంమీద కన్నీటి చారికలు కట్టిఉన్నాయి. మొగం దగ్గర నేల అంతా తడిసిఉంది. అతని హృదయం కదిలిపోయింది. ముందుకు వంగి జాగ్రత్తగా ఆమెను చేతుల్లోకి ఎత్తాడు. "పిచ్చి సుశీ, ఎందుకిట్లా బాధపడతావు?" అన్నాడు. సుశీల మేల్కొని, భర్త అనురాగపు చేష్ట చూసి అతని రొమ్ముమీద తల ఆన్చి తిరిగి వెక్కి వెక్కి ఏడవసాగింది. "ఏడవకు సుశీ. నాకు ఏడుపులూ, బ్రతిమాలుకోవడాలూ, కాళ్లమీద పడడాలూ వంటి దాస్యపు చేష్టలంటే అసహ్యం. నీ వనవసరంగా లేనిపోనిదానిని గురించి క్షోభపడుతున్నావు. ఈ హృదయం నీది. ముష్టెత్తుకుంటే ఇచ్చేది కాదు. నీ అధికారం చలాయించుకొని నీదిగా చేసుకోవలసింది. నన్ను భర్తగా చూడు సుశీ, యజమానిగా చూడకు. ఏదీ పోయి నీళ్లుపోసుకొని ఆ నీలపుసిల్కు చీర కట్టుకొని కాఫీ తెచ్చిపెట్టు. నీ కొకటిస్తాను," అన్నాడు నవ్వుతూ. సుశీల కళ్లలో తిరిగి ఆనందం చిందులాడసాగింది. లోపలికి పరుగెత్తింది. కొంతసేపటికి నీలంచీర కట్టుకొని వెడల్పు జరీఅంచున్న ఎర్రసిల్కు జాకెట్టు తొడుగుకొని బెదురుగా చూస్తూ కాఫీ తెచ్చింది. రఘు ఆమె చేతిలో కాఫీ కప్పు టీపాయిమీద పెట్టి చటుక్కున సుశీలను దగ్గరకు లాగుకొని ఆమె పెదవులు తన పెదవులతో నొక్కాడు. సుశీల కిచకిచలాడుతూ ఎవరేనా చూస్తారేమోనన్న భయంతో వదిలించుకొని వెనకకు పరుగెత్తబోయింది. రఘు పోనీయలేదు. "నే నిస్తానన్నది ఇచ్చానా? ఇంకా నా మీద నీ కనుమానమా సుశీ" అన్నాడు. సుశీల నవ్వి తలవంచుకొంది.

(ఇంకా ఉంది)

వనితాలోకం

నాగులచవితి ★

నాగుల చవితికి నాగేంద్ర! నీకు
పొట్టనిండా పాలు పోసేము తండ్రి!
నీపుట్టదరికి నాపాప లొచ్చేరు
పాపపుణ్యముల వాసనే లేని
బ్రహ్మస్వరూపులౌ పసికూనలోయి!
కోపించి బుస్సలు కొట్టబోకోయి!
నాగులచవితికి నాగేంద్ర! నీకు
పొట్టనిండా పాలు పోసేము తండ్రి!
....
అటుకొండ ఇటుకొండ ఆ రెంటినడుమ
నాగులకొండలో నాట్యమాడేటి
దివ్యసుందరనాగ! దేహియన్నాము
కనిపెట్టి మమ్మెపుడు కాపాడవోయి!

(బసవరాజు అప్పారావు)

కార్తీక శుద్ధ చవితినాడు తలారస్నానము చేసి, పచ్చి ఆవుపాలు, పచ్చి చలిమిడి, చిమ్మిలి అరటి, చేమ, సీతాఫలాలను తీసుకొని బిడ్డలసమేతముగా స్త్రీలు నాగపూజకు బయలుదేరుతారు. ఊరిబయట చెట్లసందున, గట్లమీద కోవలు దేరిన పుట్టలలో పాలు పోసి, వాటికి పూజచేస్తారు. ప్రతి పిల్లచేత పుట్టలో పాలుపోయించుతారు. దూరాన ఉన్న ఆప్తుల, బంధువులపేర్లు చెప్పి, పాలు పోసి పూజచేస్తారు. అక్షాలగోపాలమూ పుట్టమట్టి చెవులకు రాసుకుంటారు. ఆరోజున స్త్రీలందరు ఉపవసించి అపక్వాహారాన్ని భుజిస్తారు. మరునాడు బ్రహ్మచారికి భోజనము పెట్టి గాపంచా దక్షిణ సమర్పించుతారు.

ధనధాన్యజనులను ఉత్పత్తిచేసేది భూమి. దానిభారము వహించేవారు శేష నాగాదులు. వీరందరినీ గోక్షీరములతో నానుబాలతో పూజించి ఆరాధించే ఆచారము మనదేశములో అతి ప్రాచీనమైనది. కార్తీక శుద్ధ చవితినాడు తలారస్నానముచేసి ఉపవసించి, ఆవుపాలు క్రొత్తధాన్యముల నానుబాలు అపక్వాహారము భుజించుటతో స్త్రీలకు సంతానోత్పత్తికి అవసరమయిన శక్తులు వృద్ధి అవుతాయి. పుట్టయొక్క దర్శన స్పర్శన ఘ్రాణాదిక్రియలవల్లనూ, క్రొత్తధాన్యాల అపక్వాహారము భుజించుటచేతను, స్త్రీలకు నాడీమండలములోని శక్తులు వృద్ధి అవుతాయని మహాభారతములో చెప్పబడ్డది. ఈ కారణముచేతనే కావచ్చు - మనదేశములో సంతానము లేకపోయినా, నష్టమయినా, సర్పదోషమువల్లనే నను విశ్వాసము ప్రబలముగా ఉన్నది. ఈ దోషాలను పోగొట్టుకొనటానికి సర్పపూజలూ నాగప్రతిష్ఠలూ చేయటముకూడా ఆచారమే. సంతానము లేనివారూ, సంతాననష్టము కలవారూ, రామేశ్వరములో నాగప్రతిష్ఠచేసి, ఆదేవుని ఆరాధించి, మనశ్శాంతిని పొందటముకూడా సాధారణముగా జరుగుతున్నదే.

సంతాననష్టమయినవారు తరువాత పుట్టిన బిడ్డకు శేషుడిపేరు పెట్టుకొనటము సర్వసామాన్యము. పురుషులకు సుబ్బారావు, శేషగిరిరావు, సుబ్రహ్మణ్యము మొదలైనవీ, స్త్రీలకు శేషమ్మ సుబ్బమ్మ నాగరత్నం మొదలైనపేర్లు పెట్టుతూ ఉంటారు. చెవిలో పోటువచ్చినా, చీమువచ్చినా శేషుడికి మొక్కుతారు. చవితినాడు ఉపవసించి పూజలు చేస్తారు.

హిందువులలో కొన్ని ప్రాంతాలలో కార్తీకశుద్ధ చవితినాడు నాగపూజలు జరిగితే, కొన్ని ప్రాంతాలలో శ్రావణమాసములో నాగులపంచమి గరుడపంచమి దినాలలో శేషుడికి పూజలు జరుగుతాయి. ఆంధ్రదేశములో నాగారాధన కార్తీకమాసములో శుద్ధచవితినాడు జరుగుతుంది కనుక శ్రీనాథుడు—

'చలిప్రవేశించు నాగులచవితినాడు
మెఱయు వేసవి రథసప్తమీదివసమున'

అని శివరాత్రి మాహాత్మ్యములో వ్రాశాడు. తెలంగాణా మహారాష్ట్ర ప్రాంతాలలో

ఇల్లిందల సరస్వతీదేవి

> నాగపూజలు మనదేశములోనేకాక అమెరికాలోని ఆటవికుల లోను, పర్షియా, ఈజిప్టు, గ్రీసుదేశాల్లోను కూడా ఆచరించేవారని పరిశోధకుల నిర్ణయం.

నాగులపంచమి శ్రావణమాసములో చేసి పూజ చేస్తారు. మొత్తముమీద కాలము భేదించినా ఈ పూజలు మాత్రము హిందువులు మానరు. అనాదినుండీ చేస్తూనే ఉన్నారు.

స్కాందపురాణమునుండి ఉదహరింపబడిన వ్రతచూడామణి యను గ్రంథములో నాగపూజకు సంబంధించినకథ ఒకటి ఉన్నదని కే. శే. ప్రతాపరెడ్డిగారు వ్రాసిన 'హిందువుల పండుగలు' లో ఉదహరింపబడ్డది. 'చవితినాడు ఉపవసించి, పంచమినాడు బంగారము లేక వెండితో చేయబడిన పంచముఖముల సర్పమును పూజించి, అన్నదానము సువర్ణాదిదానములను చేయవలెను. ఆనాడు దివారాత్రములలో భూమిని త్రవ్వరాదు. సన్నిహితులకుగాని బంధువులకుగాని పాముకాటువల్ల బాధలు కలిగినట్లయిన, నాగపంచమీవ్రతమును నిష్ఠతో చేసినయెడల ఆ బాధలు తొలగిపోవును' అని చెప్పబడ్డది.

భవిష్యత్పురాణములో ఉదహరింపబడిన కథ భారతకథ ననుసరించినదే. సముద్రమథనమందు ఉద్భవించిన శ్వేతాశ్వాన్ని కశ్యపప్రజాపతి భార్యాద్వయము చూసెటము తటస్థించింది. ఆ గుఱ్ఱము తెల్లగా ఉన్నదని వినత అంటుంది. తోకదగ్గర నలుపు ఉన్నదని కద్రువ వాదిస్తుంది. ఈ వాదనలు ప్రబలమయి పందేలక్రిందికి మారినవి. ఓడిపోయినవారు రెండవారికి దాస్యము చేయవలెనని నియమ మేర్పరచుకొన్నారు. కద్రువయింటికీ వచ్చినతరువాత, నల్లటి తోకగల అశ్వరూపము దాల్చవలసినదని తన సంతానముతో చెప్పింది. కాని - అది ధర్మవిరుద్ధమైనకార్యము కనుక వారందుకు సమ్మతించలేదు. దానికామె కోపించి, సర్పరూపములోనున్న తన సంతానాన్ని జనమేజయుని సర్పయాగములో నశించునట్లుగా శపించింది. అమె సంతానము బ్రహ్మదేవుని వద్దకుపోయి వేడుకొనగా, ఆయన కరుణించి ఆస్తీకుడనువాడు ముందు రక్షించగలడని వరమిచ్చాడు. బ్రహ్మదేవుడు పంచమీదివసమున వర మనుగ్రహించినాడు కనుక, ఆ దినము నాగులకు శ్రేష్ఠమయిన దినము. ఆనాడు నాగుల నెవరు పూజింతురో వారివంశమందు సర్పదష్ట భయము లేదు. అయిదుపాములను (బంగారువిగాని, వెండి, కొయ్యలతో చేసినవిగాని లేక మట్టితో చేసినవిగాని) గోక్షీరముల చేతను, పాయసముచేతను, పూజించి బ్రాహ్మణులకు రుచిరాన్న భోజనము పెట్టవలెను.

చారిత్రకపరిశోధకులు కొందరు 'సర్పములు మహాక్రూరమైనవి. పాముకాటుకు ఇంతవరకూ తగిన ఔషధము కనిపెట్టబడలేదు. ఈ సర్పాలు ఇతర క్రూరజంతువులవలె అడవులలోనే కాక, గ్రామాలలోను, చేలలోను, ఇండ్లలోను నివాస మేర్పరచుకొని ప్రజలను బాధిస్తాయి. వీటిభయమునుండి తప్పించుకోవటానికి ప్రాచీనులు ఈ పూజలను ప్రారంభించారని ఊహించారు.


నాగపూజలు మనదేశములోనేకాక అమెరికాలోని ఆటవికులలోను, పశ్చిమాదేశపు మాజీజాతిలోకూడా ఉన్నాయని చారిత్రక పరిశోధకులు నిర్ణయించారు. ఈజిప్టులోను గ్రీసులోను ఈ ఆచారము ఉండేదట.

ఆచారప్రాబల్యము విశ్వాసాలను విమర్శించుకోవటానికి అవకాశము ఇవ్వదు. ఈ నమ్మకాలను ఆచారాలను ప్రజలలో ప్రచారము చేయటానికి ఆ కాలములో గేయ వాఙ్మయము ఉపయోగింపబడ్డది. ఇవి పండితులకు ఆనందజనకముగాను, పామరులకు అర్థమయేటట్లూ రచింపబడ్డాయి. ఈ విధముగా ప్రచారము గావింపబడిన అనుశ్రుతగాథలలో ధర్మాంగదచరిత్ర లేక పాముపాట ఒకటి. ఈ కథలో చెప్పబడినవన్నీ విచిత్రాంశాలే. పరిశీలిస్తే అనుమానాలు సంశయాలు అనేకంగా బయలుదేరుతాయి. ఇది అభూతకల్పనలతో నిండిఉన్నదని పండితుల అభిప్రాయము. సత్యాసత్యాలవివాదము ఎట్లాఉన్నా ఈకథ స్త్రీలలో బహుళ ప్రచారము కలది. దీనిని నాగులచవితినాడు భక్తితో పాడుకొని ఆ శేషువిమహిమను స్మరించుకొంటారు. స్త్రీలు స్త్రీ జీవితములో దిక్కు ఎంతటి ఘనకార్యాలనైనా చేయిందగలదనే నమ్మకాన్ని ఈకథ కలిగిస్తుంది. ధర్మాంగదునికి శేషుడిమహిమవల్ల చిత్రాంగదుడు జన్మిస్తాడు. దేశమందంతటా రాజుగారికి పుత్రోదయమైనదని మంత్రి చాటుతాడు. కుమారుడిరూపమును తలచుకొని దుఃఖించే రాజదంపతులను ఊరడిస్తూ, అతడు మరొక సాహసకార్యానికి తలపడుతాడు. యువరాజుకు వివాహవయసు సమీపించినదని బ్రాహ్మణోత్తములను పంపి, చక్కని సాముద్రికలక్షణములూ ఉత్తమమైన పంచమ సప్తమభావములూ కల సద్వంశజాతనుచూచి రమ్మంటాడు. వారు తిరిగి తిరిగి సౌరాష్ట్రదేశపు రాజకుమార్తె - శుభలక్షణసంపన్న అందాలదొంతరని నిశ్చయిస్తారు. వధూవరులకు పెండ్లిచూపులు లేవు. కత్తికి బాసికముకట్టి వివాహం తంతు ముగిస్తారు. అత్తవారింటికి బిత్తరిచూపులతో అడుగుపెట్టిన వధువు, కొంతకాలము నోరు మెదపకుండా మసిలిపోయే హృదయాన్ని పైకి పొంగనీయకుండా కాలక్షేపము చేస్తుంది. ఒకనాడు మనసు నాపుకోలేక 'అత్తా నీకుమారుని చూపించవా?' అని కాళ్లమీద పడుతుంది. సుందరి అత్తగారు అర్మిలీదేవి ఈమాట వినగానే మూర్ఛపోయి కొంతసేపటికి తెప్పరిల్లి,

'ఏమందు నే తల్లి ఇక జూడు మనుచు
మూలనుండినపెట్టె ముందిట బెట్టి
కండ్లనీ రొలకంగ కొంతదా బలికె
పడతిరో! నీ విభుడు ఫణిరాజు చూడు
మనుచు సుందరిమోల నవని పైడించె
పెట్టెమూతనుదీసి ఇట్టటు కదుప
ఫణిరాజు బుస్సున పడగెత్తిలేచె'

నాగరాజును చూడగానే సుందరికి గుండెలవిసిపోయినవి. మొదలునరికిన వృక్షమువలె నేల కొరగిపోయినది. కొంతసేపటికి తెప్పరిల్లి ఎవరెంత వారించినా వినక, ఆ బుటను తలమీద పెట్టుకొని, ఏకాగ్రచిత్తముతో - పాదచారిణియై - ఆకలిదప్పులను నిగ్రహించి, కనబడిన రాతికి మ్రొక్కుచూ, ఎదురైన పుణ్యనదిలో స్నానమాడుతూ, దర్శనమిచ్చిన మహాత్ముల దీవనలుపొందుతూ ఫణిరాజుతో సుందరి దివ్యక్షేత్రాలన్ని తిరుగుతుంది. కాని ఆమె కోరిక ఫలించదు. కొంతకాలము సడలని ధైర్యముతో సుందరి తిరిగిన తరువాత, నైమిశారణ్యములోని మహాత్ముల ఆదేశాన్ననుసరించి, నాగరాజుతో నదిలో స్నానముచేస్తుండ ఆమె మున్మూరు మునిగి తలయెత్తగానే నవమన్మథ మూర్తివంటి సుందరుడు గళమున కృష్ణపాదములు మెరయగా కట్టెదుట నిలబడుతాడు. జరిగిన వృత్తాంతమంతా అతడికి నివేదించి, తనతండ్రి రాజ్యానికి తీసుకొనివెళ్లి మామగారికి కబురు పంపుతుంది. వారు పరుగుపరుగునవచ్చి ఈ అలేఖ్య తనూవిలాసుడిని చూచి విస్మయపడి కౌగలించుకుంటారు. పతికి మానుషరూపమిప్పించిన పడతిని గ్రామగ్రామాలనుండీవచ్చి ప్రజలు దర్శించుకొంటారు. సుందరీ చిత్రాంగదులకు ఆకాశమంత పందిరివేసి, ముత్యాల తోరణాలు కట్టి, దేశదేశాల రాజులను రావించి వివాహము చేస్తారు. ఈ పాట పాడుకొన్నా, విన్నా, సకలపాపాలూపోయి అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని ఫలశ్రుతి.

నాగులచవితినాటి పూజలూ ఉపవాసాలూ పూర్వమునుండీ పురుషులుకూడా చేసినా స్త్రీలకు సంబంధించినదిగానే భావించబడ్డది. ★



బంగారు వాన ★ ★

ఆంధ్ర పల్లవ రాజవంశము
నందు మాధవ వర్మ సుగుణుడు,
అతని ధర్మము లోక విదితము,
అతని కొక్కడె పుత్రరత్నము;

కొడుకునకు యువరాజ పట్టము
కూర్మి - మాధవవర్మ కట్టెను;
యువ మహారాజునకు నరదము,
ఉత్తమాశ్వ ద్వయము కలవు!

అత డొక సాయంత్రమున తన
అరద మెక్కి షికారుపోయెను;
అల సుదర్శన చక్రములవలె
అతని రథ చక్రములు తిరిగెను!

క్షణములో నొక యువకు డా రథ
చక్రముల క్రింద బడి చచ్చెను!
వాని రక్తము మడుగు కట్టెను!
వాని దేహము వికృతమాయెను!

అంతలోనే రాత్రియైనది;
అతని శవమును జేర్చి రింటికి;
వాని తల్లియు, చిట్టి భార్యయు
గ్లానితో, వంతతో, వడ్చిరి!

తెల్లవారిన పిదప నాతని
తల్లి - కొమరుని శవము బుజమున
పై చికొని కొలువున్న మాధవ
వర్మతో నిట్లని వచించెను:

"ఓయి, రాజా! ధర్మమూర్తివి!
ఈ యధర్మము జరిగె నేటికి?
వీనితో నే మరణమందెద
గాని - కోడ లికేమి కావలె?"

అని, హఠాత్తుగ నేలపైబడి
ఆమె తన ప్రాణములు విడిచెను!
అపుడు మాధవ వర్మ తన న్యా
యాధిపులతో నిట్లు పలికెను:

"కొడుకుతో తల్లియు గతించెను
క్రూరుడగు నా సుతుని కతమున!
తగిన దండన తెలియజేయుడు!
తనయుడని మొగమోటముంచను!"

న్యాయమూర్తులు, "హంతకుని ప్రా
ణములు తీయుట ధర్మ నిర్ణయ"
మని వచించిరి! రాజు గుండెలు
ఘన విచారముతోడ వణకెను!

అక్కటా! యువరాజు ప్రాణము
లా దినాంతమునందె పోయెను!!
తెలుగు మాధవవర్మ ధర్మము
వలన కురిసెను కనకవర్షము!

వజ్రపాణి

బాలసాహితి సీరియల్

మార్టిన్ రాట్లర్

మూలం ఆర్. ఎమ్. బాలన్‌టైన్

13

బ్రెజిల్ దేశపు అంతర్భాగాలను కూడా దర్శించాలనే వాంఛ మార్టిన్ రాట్లర్, బార్నీ ఓఫ్లానగన్‌లకు కలిగింది. ఆ దేశాన్ని గూర్చి సన్యాసి చెప్పే విశేషాలను విన్నకొద్దీ వారి వాంఛ మిక్కుటమైంది. అమెజాన్ మహావాహిని నెలాగైనా చూసితీరాలని మార్టిన్ మహా ఉబలాటపడిపోయాడు. అటువంటి నది, అంత పెద్దది ప్రపంచంలో మరోటి లేదు. ఆ నదిలోను, దాని పరిసరాల్లోను కనబడే విచిత్రాలు మరెక్కడా కనిపించవు. అందుచేత మార్టిన్ ఉబలాటపడడంలో ఆశ్చర్యం లేదు. బార్నీకి మరొక విధమైన ఉబలాటం కలిగింది. వజ్రాల గనులను చూడాలని అతని తహతహ. ఎత్తైన, లోతైన గుహ లుంటాయనీ, గోడల్లోనూ, కప్పులోను, నేలమీదను వజ్రాలు, వైడూర్యాలు తాపడం చేసిఉంటాయనీ, వాటిని నీగ్రోలు డజన్లకొద్దీ తీసుకుని వాడుకుంటారనీ అతని ఊహ. ఈ ఊహను మార్టిన్‌కు నివేదించాడు. ఆ గనుల కొకసారి వెళ్ళడమే తటస్థిస్తే, జేబులనిండా వజ్రాలు పోసుకుని ఐర్లెండు వెళ్ళిపోయి, చక్రవర్తులలాగ జీవించవచ్చునని అత డన్నాడు.

"కాని బార్నీ! మన సన్యాసిగారికి వజ్రపు గనులమీద సదభిప్రాయం ఉన్నట్లు లేదు. ఆయన ఏం చెప్పాడో విన్నావుగా?" అన్నాడు మార్టిన్.

"ఆ, సన్యాసికేం తెలుసు వజ్రాల సంగతి! ఆయన అలాగే అంటాడు. నేను చూడు, ఎలాగైనా సరే, నా తలకాయంత వజ్రం సంపాదిస్తాను," అన్నాడు బార్నీ.

దేశపు లోపలి భాగాల్లోకి ఏటా వ్యాపార యాత్ర చేయడం సన్యాసికి ఆనవాయితీ ఉన్నది. ఆ సమయం కూడా సమీపించింది. మార్టిన్, బార్నీ తమ అభిలాష ఎరుకపరచగానే, సన్యాసి వారిని తనతో కూడా తీసుకుపోతాననీ, అయితే సరుకులు మోసే గుర్రాలను వారు జాగ్రత్తగా నడిపించే పూచీ పుచ్చుకోవాలనీ కోరాడు. అదేమంత కష్టమైనపని కానందున దానికి వారొప్పుకున్నారు. తమకు ఆతిథ్యం, ఆశ్రయం ఇచ్చిన సాధువుకు ఈవిధంగానైనా సహాయపడగలిగినందుకు వారు సంతోషించారు. అమెజాన్ నదిమీద ప్రయాణం చెయ్యడం కూడా పెద్ద సమస్య కాదని సన్యాసి చెప్పాడు. ఆ నదిలో పడవలకు తగినంతమంది సరంగులు దబ్బున దొరకరనీ, అందుచేత ఏదో పడవలో సరంగులుగా చేరి ప్రయాణం చేయవచ్చుననీ చెప్పాడు.

మూడు వారాల అనంతరం ముగ్గురూ బయలుదేరారు. అక్కడికి ఇరవైమైళ్ల దూరంలో ఒక పట్టణం

అనువాదం: నండూరి రామమోహనరావు

కలలు ఎలా వస్తాయి?

‘‘టైమెంత అయిందండి?’’ అని ఒక పోలీసును అడిగినట్లుగా బాబురావు అనే అబ్బాయికి తరచుగా కల వచ్చేది. ఆ అబ్బాయికి పోలీసుతో మాట్లాడడం అంటే భయం. ఎలాగేనా ఒక్కసారి మాట్లాడాలని ఉబలాటం. అతని స్నేహితుడు ఒకసారి సరాసరి పోలీసు దగ్గరకి వెళ్ళి "టైమెంతండి?" అని అడిగేశాడు. అప్పటినించి, ఆ కుర్రాడు చాలా గొప్పవాడని తోటివాళ్లంతా మెచ్చుకున్నారు. బాబురావు రోజూ నిద్రపోయేటపుడు "రేపు ఎలాగేనా మాట్లాడెయ్యాలి" అనుకునేవాడు. నిజంగా మాట్లాడక పోయినా అలా నిజంగా మాట్లాడినట్లు కల వచ్చేది.

చందమామని చక్కా పట్టుకొచ్చి సందుగుపెట్లో దాచి మూత వెయ్యాలని కోరిక ఉందనుకోండి. అది సాధ్యం కాదని మనసుకి వెంటనే అనిపిస్తుంది. ఈ మనస్సు వెనక ఇంకో మనస్సు ఉంటుంది. దానికి సాధ్యం అసాధ్యం అనేవి ఏమీ లేవు. ఏం కావాలనుకున్నా సరే అది ‘సై’ అంటుంది. అయితే మనం మేలుకుని ఉన్నపుడు దాని వేషాలు సాగవు. ఎందుకంటే ‘ఛా. అదెలా వీలవుతుంది?’ అనిపించేస్తుంది. ఇలా సలహా ఇచ్చేది మన మనస్సు పైపొర అనుకోవచ్చు. అన్నిటికీ ‘సై’ అనేది లోపలి పొర అనుకోవచ్చు. అందువల్ల మనం మేలుకుని ఉన్నపుడు లోపలి మనస్సు గాలిమేడలు కట్టబోయినా, పైపొర దాని నోరు నొక్కేస్తుంది.

మనం నిద్రపోయినపుడు మాత్రం, ఈ పైపొర కూడా నిద్రపోతుంది. ఇదే అదనుకదా అని అపుడు లోపలి మనస్సు స్వేచ్ఛగా విహరిస్తుంది. మనం ఏం కోరుకుంటామో అవన్నీ తెచ్చి చూపిస్తుంది. ఎక్కడికి వెళ్ళాలనుకుంటే అక్కడకు తీసుకువెళ్తుంది. ఆ కాస్తసేపూ మనం అవన్నీ నిజమే అనుకుని సంతోషిస్తాం.

అదే కల.

కలలు మంచివీ వస్తాయి చెడ్డవీ వస్తాయి. చెడ్డవాటిని పీడకలలంటారు. పీడకల వస్తే పెద్దవాళ్లు కూడా భయపడిపోతారు. మనం దేన్నైనా చూచి భయపడితే చెడ్డకల వస్తుంది. అన్నం కాస్త ఎక్కువగా తిన్నా, తిన్నది జీర్ణం కాకపోయినాకూడా శరీరం ఒక విధమైన ప్రయాస పడుతుంది. అటువంటి సమయంలో కూడా చెడ్డకలలు వస్తాయి.

ఉంది. అక్కడినించి వారు దీర్ఘప్రయాణం సాగించారు. సరుకులు వేసిన గుర్రాలతో మైదానాలను దాటి పర్వతాలు అధిరోహించసాగారు. ఆ పర్వతాలు దాటితే అమెజాన్ నదిలో కలిసే అనేక ఉపనదుల ప్రవాహాలు ఎదురౌతాయి.

వారిదగ్గర మొత్తం పది గుర్రాలున్నాయి. ఒక్కొక్కదానిమీద రెండేసి చొప్పున సరుకుల మూటలు వేశారు. సన్యాసి, మార్టిన్, బార్నీ తలా ఒక గుర్రమూ ఎక్కి పయనంచేశారు. మిగతా గుర్రాలను నడిపించడానికి నీగ్రోలున్నారు. వారు పోయే మార్గం పర్వత మార్గం. కొంతదూరం చదునుగా, మరి కొంతదూరం ఎగుడుదిగుడుగా ఉన్నది. అలా ముప్ఫయ్ మైళ్లుపోతే పర్వతశ్రేణిదాటి మైదానాల్లో ప్రవేశిస్తారు.

ఆ సాయంత్రానికి వారు పర్వతశ్రేణి దాటి మొదటగా కనిపించిన సత్రంలో ఆగారు. అక్కడ పడుకోడానికి గదులేమీ లేవుగాని ఒక షెడ్ ఉన్నది. అందులోనే వారు ఆ పూటకి బసచేశారు. బార్నీ వంట చేశాడు. భోజనాలైన తర్వాత బార్నీ హాయిగా నడుము వాల్చి పైపు కాలుస్తున్నాడు. అప్పుడు సత్రం యజమాని వారివద్దకు వచ్చి దగ్గిర్లోనే ఒక గ్రామంలో తిరణాల జరుగుతోందని చెప్పాడు.

మార్టిన్ తిరణాల చూడాలనుందన్నాడు.

సన్యాసి కనుబొమలు ముడిచి "ఏమీ బావుండదు. వృథాగా కాలయాపన చెయ్యడమే. అయినా నీకు చూడాలనుంటే పోదాం," అన్నాడు.

ఒక గంటలో వారు గ్రామం చేరుకున్నారు. అది ఒక లోయలో ఉన్నది. వాయిద్యాల కోలాహలం పక్షుల కిలకిల ధ్వనులలో కలిసి గాలిలో తేలి వస్తున్నది. సూర్యాస్తమయమైంది. చీకటి పడింది. మిణుగురు పురుగులు సంచారానికి బయలుదేరాయి. ఇంతలో గ్రామంలోనుండి పైకిఒక పెద్ద 'ఝోటు' లేచి ఆకాశంలోకి ఎగిరి అక్కడ బద్దలై రంగురంగుల నక్షత్రాల మాదిరిగా వెలిగి ఒక క్షణంలో ఆరిపోయింది. ఆ క్షణంలోను ఆ కాంతి శకలాలు అసలు నక్షత్రాలకంటె దేదీప్యమానంగా ప్రకాశించాయి.మరుక్షణంలో ఆకాశపు నక్షత్రాలు తమ అనశ్వర కాంతితో ప్రకాశిస్తూ కనిపించాయి.

ఈ దృశ్యం చూసి బాలుడైన మార్టిన్ అమితంగా ఆనందించాడు. ఆ సమయంలో కొందరు యువతులు ఆవైపే నవ్వుకుంటూ పాడుకుంటూ వస్తున్నారు. వారు తెల్లని వస్త్రాలు ధరించారు. తలల్లో పువ్వులు పెట్టుకున్నారు. మెరిసిపోతున్న మణులవంటి ఆభరణాలు ధరించారు.

"అరె. ఆ మణులు ఎలా మెరుస్తున్నాయో. వీళ్లు చాలా ధనవంతులలాగా ఉన్నారే," అని మార్టిన్ ఆశ్చర్యపడ్డాడు.

"వీళ్లు వజ్రపుగనులనుంచి వస్తున్నారల్లేఉంది," అన్నాడు బార్నీ.

ఆ యువతులు మణుల ప్రకాశంతో నిజంగానే మెరిసిపోతున్నారు. తలల్లోకూడా ఈ మణులున్నాయి. వారు ధరించిన తెల్లని వస్త్రాలఅంచులవద్ద కాలిజోళ్ళపైన మణులు మెరుస్తున్నాయి. దేవలోకంనుండి వచ్చిన అప్సరసలవలె వారు ప్రకాశిస్తున్నారు.

సన్యాసి నవ్వుతూ అన్నాడు: "ఇవి మణులు కావురా పిచ్చివాళ్లారా! మిణుగురు పురుగులు!"

"మిణుగురు పురుగులా?" అని బార్నీ, మార్టిన్ ఒక్కసారిగానే అదిరిపడ్డారు.

"అవును. అవి సజీవమైన మిణుగురుపురుగులు. ఈ బాలికలు వాటిని పట్టుకుని దోమతెర గుడ్డలవంటి గుడ్డముక్కలలో చుట్టి తలలోను, బట్టలకీ పెట్టుకుంటారు. ఇవి వజ్రాలకంటె అందంగా ఉంటాయి. ఇండియన్లు రాత్రిళ్ళు ప్రయాణంచేసేటప్పుడు వీటిని కాళ్లకు చుట్టూ కట్టుకుంటారు. వాటి వెలుగులో దోవ చక్కగా కనిపిస్తుంది."

ఇలా మాట్లాడుకుంటూ వారు గ్రామంలో ప్రవేశించారు. తీర్థప్రజలతో కలిసిపోయి గ్రామ మధ్యానికి వెళ్ళారు. గ్రామంలో ఎక్కడ చూసినా పొదలు, తుప్పలూ, మొక్కలు. ఇళ్ళమీద, ఇళ్లల్లో, గోడల్లో ఎక్కడ చూసినా ఏవో లతలూ, మొక్కలూ పెరిగి ఉన్నాయి. గ్రామస్థులు సోమరిపోతులు అని ఆ మొక్కల్ని చూస్తేనే తెలిసిపోతుంది. దోవకడ్డంగా పెరిగినా, వాటిని తీసివేసే శ్రద్ధ లేదు. కొన్ని ఇళ్ళకి తెల్లటి సున్నం, మరికొన్నిటికి పసుపుపచ్చని సున్నం పూశారు. తలుపులు, కిటికీలు ఆకుపచ్చరంగు పూయబడి ఉన్నాయి. అన్ని ఇళ్ళలోంచి కేకలు గోలగా వినవస్తున్నాయి. జనసమూహం తప్పతాగి తందనాలాడుతున్నట్లు కనిపించింది. పొడుగాటి గౌనులు ధరించిన మతాధికారులు ముందు నడుస్తూండగా ఊరేగింపులు సాగుతున్నాయి. బ్రెజిలియన్లు, నీగ్రోలు, ఇండియన్లు అన్ని రకాలవారూ ఆ గుంపులలో ఉన్నారు.

గ్రామ మధ్యంలో ఒక మహా వృక్షం ఉన్నది. అంతపెద్దవృక్షాన్ని మన మిత్రులెన్నడూ చూడలేదు. ఆ చెట్టుకింద 'ఫాండాంగో' నృత్యం జరుగుతోంది. అది చూస్తూ కొంతసేపు నుంచున్నారు. విసుగుపుట్టి మెల్లిగా జనాన్ని తప్పించుకుంటూ ఊరి చివరదాకా నడిచారు. అక్కడ ఆట్టేమంది జనం లేరు. ఆ చెట్లకిందనే ముగ్గురూ కులాసాగా తిరుగుతున్నారు. ఇంతలో హఠాత్తుగా ఏదో ఆర్తనాదం వినిపించింది. తరువాత ఎవరివో క్రూరస్వరాలు వినిపించాయి. స్త్రీలు ఆపదలోవుంటే ప్రాణాలకైనా తెగించి అడ్డుపడే స్వభావంగల బార్నీ క్షణంలో ఆ కేకలు వస్తున్నవైపు దూసుకుపోయాడు. తుప్పలుదాటి వెళ్ళి చూడగా, ఇద్దరు బ్రెజిలియన్లు హోరాహోరీగా పోట్లాడుతున్నారు. ఒక స్త్రీ వారిని తప్పించుకుని చల్లగా పారిపోతోంది. బార్నీ

ఆకలి వెయ్యడం అంటే ఏమిటి?

వేళకి అన్నం తినడం అలవాటయినవాళ్లంతా, ఆకలివేసినపుడు పైమొంతయిందో సరిగ్గా చెప్పేస్తారు. అన్నంతినేవేళకే వాళ్లకి ఆకలివేస్తుంది. కడుపులో కాకిపిల్ల కావుకావు మంటుం దన్న మాట.

ఆ కాకిపిల్లనే ఆకలి అంటారు.

కడుపు అనేది ఒక గొట్టం వంటిది. దాంట్లో ఎన్నో సంచులు, చిన్న గొట్టాలు ఉంటాయి. వాటినే అన్నవాహిక, జీర్ణకోశం, చిన్న ప్రేగులు, పెద్ద ప్రేగులూ అంటారు. ఇవన్నీ స్థిమితంగా ఉండవు. ఎప్పుడూ సాగుతూ ముడుచుకుంటూ ఉంటాయి. లావు అవుతూ సన్నపడుతూ ఉంటాయి. మనం అన్నం, బిస్కెట్లూ, పళ్లూ మొదలైనవన్నీ నమిలి మింగివెయ్యగానే ఆ గుజ్జు అంతా ఈ గొట్టాల గుండా వెళ్తుంది. ఈ గొట్టాలు ఎప్పుడు ముడుచుకుంటూ తెరుచుకుంటూ ఆ గుజ్జుని అల్లకల్లోలంగా ఆడించి కలగాపులగం చేసివేస్తాయి. ఆ గుజ్జు ఉన్నంతసేపు కడుపులో పేగులూ అవీ కదలుతున్నట్లు మనకి ఏమీ తెలియదు. అది కాస్తా జీర్ణమైపోగానే గొట్టాలలో ఖాళీ ఏర్పడుతుంది. ఖాళీ ఏర్పడగానే గొట్టాలు మరింత జోరుగా ముడుచుకోవడం తెరుచుకోవడం సాగిస్తాయి. 'ఆకలివేస్తోందో హాయ్' అని వెంటనే మెదడుకి నరాలద్వారా తంతి వార్త వెళ్తుంది.

వారిని సమీపించేటప్పటికి, అందులో ఒకడు రెండో వాణ్ణి కిందపడేసి రొమ్ముమీద ఎక్కి బాకు తీసి పొడవడానికి సిద్ధపడుతున్నాడు.

"ఆగు," అని సింహంలా గర్జిస్తూ బార్నీ ఒక్కదూకుదూకి పైనున్న వాణ్ణి వెనక్కి తోసివేశాడు. కింద ఉన్నవాడు లేచి పారిపోయాడు. మొదటివాడు తనకు అడ్డం వచ్చిన బార్నీని విమసర్పంలాగా చూస్తూ, గభాలున లేచివచ్చి బార్నీమీదపడ్డాడు. కాని సరిగ్గా రెండు కళ్ళమధ్య పిడుగులాంటి గుద్దువేసి బార్నీ ఆ బ్రెజిలియన్‌ను మట్టి కరిపించాడు.

ఈ కేకలు, గోల విని చుట్టుపక్కల జనమంతా పరుగెత్తుకొచ్చారు. తమవాణ్ణి పరదేశంవాడు ఎవడో అలా చావుదెబ్బ కొట్టడం వారికి అవమానంగా తోచింది. ఒక్కుమ్మడిగా అందరూ బార్నీమీదికి ఉరికారు. కాని బార్నీ చలించలేదు. తనదగ్గిరికివచ్చిన మొదటివాణ్ణి ధన్‌మని ఒక గుద్దుతో నేల కూల్చాడు. మిగతావాళ్లు అతనిమీదికి రాకుండా సన్యాసి, మార్టిన్ అడ్డుపడ్డారు.

"పెద్ద గండం వచ్చిపడింది. ఆలస్యం చేస్తే లాభం లేదు. నేను చెప్పినట్టుచెయ్యండి" అని చెబుతూ సన్యాసి తన దుడ్డుకర్రను గిరగిర త్రిప్పసాగాడు. మార్టిన్, బార్నీ కూడా సన్యాసి చెప్పినట్టుగా శత్రువులమీదికి ఉరికారు. ఆ దెబ్బకు ముగ్గురు బ్రెజిలియన్లు ఈగల్లా కిందపడిపోయారు. మిగతావారు పారిపోయారు.

"ఇప్పుడు పారిపోదాం. ఇదే సమయం" అని సన్యాసి ఆజ్ఞాపించాడు పారిపోవడం పిరికితనంగా భావించి బార్నీ కొంచెం సందేహించాడు. కాని బ్రెజిలియన్లు గుంపులుగుంపులుగా తమకేసి వస్తున్న సందడి వినగానే ఇక లాభం లేదనుకున్నాడు. మార్టిన్, బార్నీ పిక్కబలం చూపారు. కొన్ని నిమిషాల్లో ముగ్గురూ తాము బసచేసిన సత్రంవైపు రోడ్డుమీద యావచ్ఛక్తితో పరిగెత్తసాగారు. గ్రామస్థులు ఆ చీకట్లో వారిని వెంటతరిమి ప్రయోజనంలేదని భావించి వెనక్కి తిరిగిపోయి తిరణాలలో మునిగిపోయారు.

[ఇంకా ఉంది]

చందమామలు

—: పాత్రలు :—

రాజు	మాంత్రికుడు
రాణి	శిష్యుడు
రాజకుమారుడు	నవగ్రహశాస్త్రిలు
విదూషకుడు	భాషా
	పరమశివుడు. (విదూషకుడే!)

మొదటి రంగం

[తెర లేస్తుంది. లోపల అంతా మసక మసకగా ఉంటుంది. బల్ల మీద ఒక పుర్రెకు సాంబ్రాణి ధూపం వేస్తూ, మాంత్రికుడు కనిపిస్తాడు.]

మాంత్రికుడు :

కళ్ళు విప్పవే
కాళ్ళలో చవి
కంకరించవే
కాళ్ళదంష్ట్రి
కదలి రావే
కపాల భైరవీ.

(అని ప్రక్కను దేనికోసమో చూసి, అది కనిపించక) శిష్యా! శిష్యా! భస్మం ఏదిరా?

శిష్యుడు : (ఆవులిస్తూ ప్రవేశించి) ఏమిటి గురూ?

మాం: భస్మంరా. భస్మం. ఇంకా తయారు చేయలేదూ?

శి: ఏం భస్మం గురూ?

మాం: ఇంకా ఏం భస్మం అనే అడుగుతున్నావ్? బల్లితోక - తేలుకొండె - పాముకోర - దోమ కాలు - నల్లి చర్మం - ఈగ కన్నూ - మిడత తలా కలిపి కుండపెంకులో కాల్చి తయారు చేసిన భస్మంరా. పోయి తొందరగా పట్టుకురారా!

శి: ఎందుకు గురూ?

మాం: ఎందుకేమిట్రా నీ మొహం! ఈ కపాలభైరవికి సాంబ్రాణిధూపంవేసి, ఆ భస్మంతో నొసటపైన బొట్టుపెట్టితే, ఇంద్రజాల - మహేంద్రజాల - గజకర్ణ - గోకర్ణ - టక్కుటమారి విద్యలన్నీ మనవశం అవుతాయిరా. ఆ విద్యలతో ఆకాశంమీది చుక్కలనైనా నేల ప్రాలేటట్టు చేయవచ్చురా. తెలిసిందిరా?

శి: తెలిసింది గురూ - తెలిసింది. కాని - ఒక చిన్న సందేహం.

మాం: సందేహించక చెప్పరా.

శి: ఆ శక్తులవల్ల, ఆకాశంమీది చందమామ కూడా ఊడివస్తాడా గురూ?

మాం: అందుకు సందేహమేమిరా?

శి: అయితే, ఒక్కమాట చెప్తాను వినండి. ఈ ఊరు రాజుగారి కొడుక్కి విచిత్రమైన జబ్బు చేసింది. చందమామ కావాలని అంటున్నాడట. ఎవరూ తెచ్చి అతని కిచ్చి సముదాయించలేకపోతున్నారు. అందుచేత, మీ కపాల భైరవిని అక్కడికే తీసుకవెళ్ళి సాంబ్రాణి ధూపంవేసి, భస్మం బొట్టుపెట్టి, మంత్రించి, చందమామని తెప్పించి, రాజకుమారుడికిస్తే, మడులూ, మాన్యాలూ లభిస్తాయి గురూ!

మాం: భేష్! శిష్యా భేష్! నీ బుద్ధి వికసిస్తోందే! అలాగే



రకరకాల ముస్తాబులతో రష్యన్ పిల్లల ఆటబొమ్మలు.

వెడదాం. నీవు పోయి ముందు భస్మం చేసి పట్టుకురా.

శి: అలాగే గురూ! (అని కొద్దిగా ముందుకు వచ్చి) మంత్ర బలంచేత చందమామను తెప్పించ గలుగుతే, కావలసిన ధన కనక వస్తు వాహనాదులే తెప్పించుకోరాదూ? ఏదో మా గురువుగారి పిచ్చిగాని, లేకపోతే మంత్రాలకు చింతకాయలు రాలుతాయా చెప్పండి. అయినా నా ధర్మం నేను నెరవేరుస్తాను. ఏదో ఇంత భస్మం తయారు చేసి పట్టుకవస్తాను.

[అని శిష్యుడు లోపలికి వెడలును. మాంత్రికుడు 'జై కపాల భైరవీ' అంటూ సాంబ్రాణి జల్లుతూండగా, తెర పడుతుంది.]

(అప్పుడు ఒక ప్రక్కనుండి, విదూషకుడు తెరముందుకు వచ్చి)-

“నన్ను చూసి నలుగురూ నవ్వుతున్నారు కదూ, నవ్వండి, నవ్వండి. అందరినీ నవ్వించడమే నా పని. నా వేషంచూసీ - నా మాటలు వినీ - అంతా నవ్వడమేకాని, నాకూ కష్టాలూ బాధలూ ఉన్నాయని కాని, నా నవ్వు మొఖంలోపల ఏడుపు దాగిఉందని కాని, ఎవరికైనా తెలుసా?

సరే, నా సంగతి కేంగాని, మా రాజుగారి ప్రియపుత్రుడికి చందమామ పిచ్చి పట్టింది. ఎలాగైనా సరే చందమామని సంపాదించి ఇవ్వాలని రాజుగారి ఆజ్ఞ. చూసేరా చిత్రం! పేదవాడి పిల్లవాడికి దుకాణంమీది బెల్లం ముక్క అయినా దొరకదు. రాజుగారి కొడుక్కి ఆకాశంమీది చందమామ అయినా సరే దొరికితీరాలి.

ఆ - అన్నట్టు మర్చిపోయేను. మీతో మాట్లాడుతూ కూర్చుంటే కొంపలు మునిగిపోతాయి. పోయి నవగ్రహ శాస్త్రులవారిని పిలుచుకొని రావాలి. ఒస్తా-”

[అని రెండవ ప్రక్కకు పోతాడు.]

రెండవ రంగం.

[తెర లేస్తుంది. రాజుగారి భవనం. మంచంమీద రాజకుమారుడు ఏడుపుమొఖంతో కూర్చుండి ఉంటాడు. రాజూ, రాణీ అతడిని ఓదారుస్తూ ఉంటారు. మంచం ప్రక్కను ఇద్దరు సేవకులు విసనకర్రలతో విసురుతూఉంటారు.]

రాజకుమారుడు: అమ్మా! చందమామ కావాలి. నాన్నా! చందమామ కావాలి.

రాణి: ఊరుకోరా నాయనా!

★ చందమామలు ★

రాజు: ఈ ఆటవస్తువులు చూడు తండ్రీ!

రాజకు: ఊ..ఇవేవీ నాకొద్దూ - నాకు చందమామ కావాలి - నేను చందమామతోనే ఆడుకొంటానూ. (గునుస్తాడు)

రాణి: పడవకురా, నాబంగారు కూనా! ఎలాగైనా, మీ నాన్న, చందమామను తెప్పిస్తారులే.

రాజు:(లోనికి చూచి) ఎవరురా అక్కడ? విదూషకు డింకా రాలేదూ?

(లోపలనుండి): లేదు మహా ప్రభూ! కాని, మంత్రబలంచేత చందమామని సంపాదిస్తాను అని, మంత్రగా డొకడు వచ్చివున్నాడు. లోనికి పంపమని సెలవా?

రాజు: అలాగే పంపుము.

[పుర్రె పట్టుకొని మాంత్రికుడును, అతని శిష్యుడును ప్రవేశింతురు.]

మాం: జయము! మహారాజా జయము! జయము! మార్తాండ తేజా జయము!

రాజు: పొగడ్తల కేంగాని ముందు నీ మంత్రసాధన కానియ్యి.

మాం: చిత్తం. ఒరే శిష్యా! సాంబ్రాణి ధూపం వేయరా. (మెల్లగా) భస్మం తెచ్చేవు కదూ? (గట్టిగా).

కళ్ళు తెరవవే
కాళిలోచనీ!
కనికరించవే
కరాళదంష్ట్రి
కదలిరావే
కపాల భైరవీ!

హ్రాం! హ్రీం! హ్రూం! హ్రైం! ఒరే శిష్యా భస్మం!

[అని గట్టిగా అరిచేసరికి రాజకుమారుడు భయంతో ఏడుస్తూ.]

రాజకు: అమ్మా! భయమేస్తోందే! వీడిని పొమ్మనే. చందమామని తెమ్మంటె వీడి నెందుకు రప్పించారే?

రాణి: (రాజుతో) ఏమండీ! పిల్లవాని మాటలు విన్నారు కదూ?

రాజు: (మాంత్రికునితో) మాంత్రికుడా! తత్‌క్షణం ఇక్కడ నుంచి పో. మా అబ్బాయి భయపడుతున్నాడు.

మాం: చిత్తం.

[మాంత్రికుడూ, శిష్యుడూ నిష్క్రమిస్తూఉంటే, విదూషకుడూ, నవగ్రహశాస్త్రిలవారూ ప్రవేశిస్తారు.]

నవగ్రహశాస్త్రిలు: రాజుగారికి వందనములు.

రాజు: అయ్యా—

రాజకు: అమ్మా చందమామ కావాలే. నాన్నా చందమామ కావాలి. ఊ - ఊ -

రాజు: చూచినారు కదా? వీనికి చందమామ కావలెనట. మీచేత నగునా?

నవ: రాజా—

రాజకు: అమ్మా చందమామ. నాన్నా—

నవ: ఊరుకో అబ్బాయీ. ఆ చందమామగురించే ఆలోచిస్తున్నాము. (రాజువంక తిరిగి) అయ్యా! చంద్రగోళము మన గోళమునుండి రెండులక్షల ముప్పది తొమ్మిది వేల మైళ్ల దూరమున ఉన్నది. దానిలోని మచ్చను మనవారు

కుందేలుగను, లేడిగను, లాంతరు పట్టుకొన్న ముసలి అవ్వగను వర్ణించిరి. కాని దుర్భిణిలోనుండిచూచిన ఆ మచ్చ కొన్ని కొండల గుంపని తెలియగలదు.

రాణి: (విసువుతో) అయ్యా! పిల్లవానికి చందమామ కావాలి కాని ఈ గొడవలన్నీ ఎందుకు?

రాజు. అవునయ్యా! అసలు విషయం వదలి ఈ డొంకతిరుగు డెందుకు?

నవ చిత్తము. మనవి చేస్తాను. మీకు ముందే చెప్పినట్లు చందమామ ఇక్కడనుండి ఎన్నో వేల మైళ్ళ దూరంలో ఉన్నాడు. అంత దూరమునుండి చందమామను తెచ్చుట కానిపని. కాని ఒక విశేష మున్నది. భూమి ఆకర్షణము చేత, దినదినము చందమామ మనకు దగ్గరగా వచ్చుచున్నాడు. అట్లు కొంత కాలమునకు మన కందుబాటు కావచ్చును.

రాజు: ఎంత కాలమునకు?

నవ: కొన్ని లక్షల సంవత్సరాలకు.

విదూ: భలేవాడివయ్యా! అప్పటికి భూమిమీద మానవులంటూ ఉంటారా?

రాజకు: అమ్మా చందమామ! నాన్నా చందమామ!

రాజు: పోవయ్యా! ఉత్త కబుర్లు చెప్పడానికా వచ్చేవు. అనవసరంగా మా కాలం వ్యర్థం చేసేవు. విదూషకా! ఈయనకు ద్వారం చూపు.

విదూ: చిత్తం. పదవయ్యా పద! (అని, జుట్టు పాల్చుకొని తేచిన నవ గ్రహ శాస్త్రిల వారికి దారి చూపుచు పోవును)

రాజకు: అమ్మా చందమామ! నాన్నా చందమామ!

రాజు & రాణి: ఊరుకో నాయనా! అందుకే ప్రయత్నిస్తున్నాంగా, ఎలాగో తెచ్చి పెడతాంలే.

రాజు: విదూషకా! విదూషకా!

[వస్తున్నాను మహా ప్రభో అంటూ విదూషకుడు ప్రవేశిస్తూ ఉంటే తెర వాలుతుంది.]

మూడవ రంగం

[తెర లేస్తుంది. అంతా రెండవ రంగంలాగే ఉంటుంది. విదూషకుడు, అతడి ప్రక్కను ఇంకొక వ్యక్తి నిలువబడి ఉంటారు.]

రాజు: విదూషకా! ఎవరీయన?

విదూ: ప్రభూ! వీరు గొప్ప యంత్ర నిర్మాతలు. పేరు భౌశా గారు.

రాణి: భౌశాగారా!

భౌశా: అంటే భౌతికశాస్త్రజ్ఞుడని అర్థంలెండి.

రాజకు: అమ్మా చందమామ. నాన్నా చందమామ.

భౌశా: అబ్బాయీ నీకు చందమామ కావాలి కదూ - దొరుకుతాడు.

రాజు & రాణి: చందమామ దొరుకుతాడా? ఎలా? ఎలాగ?

భౌశా: తొందర పడకండి. వినండి. చందమామ కావాలంటే, చందమామ మన దగ్గరకైనా రావాలి, లేదా మనమైనా చందమామ దగ్గరకు పోవాలి. అవునా?

రాజు & రాణి: అవును.

ఒక నాగరిక యువతి తన తాతగారి షష్ఠిపూర్తి ఉత్సవానికి ఏదైనా బహుమతి కొని ఇవ్వాలనుకుని షాపులోకి వెళ్లింది.

"మంచి మంచి నెక్టైలు ఉన్నాయి. ఇవ్వమంటారా?" అని అడిగాడు షాపువాడు.

"అబ్బే. ఆయనకి గడ్డం ఉంది. అవి వద్దు" అన్నదామె.

"పోనీ, అందమైన స్వెట్టర్లు ఉన్నాయి. తీసుకుంటారా?" అని అడిగాడు.

"ఊహు, పనికిరావు. ఆయనది చాలా పెద్దగడ్డం," అన్నది యువతి.

"అయితే ఈ కొత్తరకం స్లిప్పర్లు తీసుకోండి. చాలా బావుంటాయి," అన్నాడు షాపువాడు.

రాజకు: అమ్మా చందమామ. నాన్నా—

రాణి: ఊరుకో నాయనా! ఈయన చందమామ దొరికే ఉపాయం చెబుతున్నారు— చెప్పండి.

భౌశా: మనం చందమామదగ్గరకు పోవాలంటే భూమి ఆకర్షణ శక్తిని దాటిపోవాలి. అంటే సెకన్డుకి ఏడు మైళ్ల వేగంతో ప్రయాణం చెయ్యాలి.

రాజు & రాణి: (ముక్కుమీద వేలువేసుకొని) అబ్బా!

భౌశా: అలా ప్రయాణంచేయాలంటే 'రాకెట్టు' అనే యంత్రం నిర్మించాలి.

★ చందమామలు ★

రాజు: ఎంత ధనం కావాలి.

ఖాజా: అబ్బే. ఎంతో అవసరం ఉండదులెండి. సుమారు రెండు వందల కోట్ల రూపాయలుంటే సరి పోవచ్చు లెండి.

రాజు & రాణి: హా! (మూర్ఛ)

రాజకు: అమ్మా చందమామ! నాన్నా చందమామ!

విదూ: అయ్యా మీరింక దయ చేయండి. వారిని బెదరగొట్టేసేరు. వారి రాజ్యమంతా అమ్మినా అందులో సగం ధనం రాదు. పదండి (అని ఖాజాగారిని సాగనంపి వస్తాడు. అప్పటికి రాజు, రాణి మూర్ఛనుండి కోల్కొంటారు)

రాజకు: అమ్మా చందమామ! నాన్నా—

రాజు: అబ్బా ఊరుకోరా. నీ చందమామ కాదుకాని నాప్రాణాలు తీస్తున్నావు. విదూషకా! చూడు - రెండు వందల కోట్ల రూపాయ లే!

విదూ: ప్రభో! ఒకవేళ అంత డబ్బూ పోగుచేసి యంత్రంతయారు చేయించి చందమామ దగ్గరకు వెళ్ళినా, ఆ చందమామని అక్కడ నుండి తీసి మన అబ్బాయిగారికి ఆడుకోందికి ఎలా ఇవ్వడం?

రాజు: అవును సుమా! అసలు అదే పెద్ద చిక్కు. ఏం చెయ్య డమో తోచడంలేదు.

రాజకు: అమ్మా చంద—

రాజు: ఉండరా బాబూ - విదూ షకా! ఇంక నీదే భారం. నీవే ఏదైనా ఉపాయం ఆలోచించాలి.

రాజకు:-మామ! నాన్నా చంద మామ!

రాణి: ఊరుకో తండ్రీ! అయ్యా విదూషకుడుగారూ, ఏదో వేగిరం ఆలోచించండి.

[విదూషకుడు రంగంముందుకు వచ్చి తనలో]

ఇంతవరకూ, వారికీ, వీరికీ పిలవ డానికే నేను పనికివచ్చేను. ఇప్పుడు నేనే ఉపాయం ఆలోచించాలట! ఏం ఆలోచించను? (కణతపై వ్రేలితో మీటించి ఏదో స్ఫురిం చగా, వెనక్కు మళ్ళి).

రాజకుమారా! నీకు చంద మామ కావాలి కదూ?

రాజకు: ఊ-

విదూ: అయితే చందమామ ఎక్కడుంటాడో నీకు తెలుసా?

రాజకు: ఆకాశంలో.

విదూ: ఇంకెక్కడా ఉండడా?

రాజకు: మా అమ్మమ్మ చెప్పిన కథ నిజం అయితే శివుడి నెత్తిమీద కూడా వుంటాడు.

విదూ: భేష్! అయ్యా రాజా! అమ్మా రాణీగారూ! ఇక చందమామ మన చేతిలో పడ్డట్టే.

రాజు & రాణి: ఎలా గెలాగ?

విదూ: తరువాత చెబుతాను. ముందు మీరు భగవాన్ శంకరుణ్ణి ప్రార్థించండి. అతడే ఈ చిక్కు తీరుస్తాడు.

[అని రాజుగారి చెవిలో ఏదో రహస్యం చెబుతాడు. రాజుగారు అదే రహస్యం రాణీగారి చెవిలో చెబుతూఉంటే తెర పడుతుంది]

నాల్గవ రంగం.

[అంతా మూడవ రంగం మాదిరే. కాని విదూషకుడు మాత్రం ఉండడు. రాజూ, రాణీ, పద్మాసనం వేసి కూర్చుండి, కన్నులు మూసి, చేతులు జోడించి శివుణ్ణి ప్రార్థిస్తూఉంటారు. రాజకుమారుడు ఆశ్చర్యంగా చూస్తూ ఉంటాడు.]

రాజు & రాణి:

సాగి మ్రొక్కుచున్నారము చంద్రమౌళి!
చందమామకై మా కూన కుందుచుండె
వేగ ప్రత్యక్షమై, మాదు వేడికోలు
తీర్పగదవయ్య శంకర! దేవదేవ!

[లోపలనుండి శంఖారావం, గంట చప్పుడూ వినిపిస్తాయి. పరమశివుని వేషంలో విదూషకుడు ప్రవేశం.]

పరమశివుడు: భక్తులారా లెండు వలసిన వరములు కొండు.

రాజు & రాణి: (లేచి) శంభో శంకర! భక్తవశంకర!(అని లెంపలు వాయించుకొని) ప్రభో! అంతర్యామీ! మాకు వలయునది నీ వెరుగనిది కాదు. (అని రాజకుమారుడివంక చూస్తారు)

రాజకు: అమ్మా చందమామ! నాన్నా చందమామ!

[పరమశివుడు, రాజకుమారుడి మంచం దగ్గరకు నడిచివెళ్ళి, మంచంమీద కూర్చుండి, బుజ్జగిస్తూ.]

పర: నీకు చందమామ కావాలా?

రాజకు: ఇస్తావా?

పర: ఇంద. (అని నెత్తిమీది చంద్రవంకను తీసి ఇస్తాడు.)

రాజు & రాణి: ధన్యులము! ధన్యులము!

[రాజకుమారుడు, చందమామతో సరదాగా ఆడుకొంటూ, ఏదో అనుమానంతోచి, పరమశివుడితో]

రాజకు: ఏమండీ ఇది నా కిచ్చేసేశే. మరి మీకో?

పర: పరవాలేదు. ఆకాశంమీద ఇంకో చందమామ ఉన్నాడుగా. రోజూ, ఆకాశం కొంతా, నేను కొంతా పంచుకొంటాం. ఒకరోజు పూర్తిగా చందమామని నేను నెత్తిమీద పెట్టుకొంటాను - ఒకరోజు పూర్తిగా ఆకాశానికి వదలివేస్తాను. సరే ఇంక వెడతాను. (లేచి) భక్తులారా! ఇంక భయంబులేదు. మీ వానికి చందమామ లభించెను. ఇక నేమైన వలయునా? (రాజు, రాణి లేతురు...రాణి కొడుకుచెంతకు చేరి ముద్దాడుచుండును.)

రాజు: దేవా వేరు వరము కోరుమంటిరి. ఇంకేమి కోరగలను. అయినను ఒక్క విన్నపమున్నది.

పర: సందేహింపక చెప్పుము.

రాజు: పరమేశా! మా వానికి చందమామను తెచ్చి ఇచ్చినవానికి బహూకరింతునని నిశ్చయించుకొంటిని. ఇప్పుడు మిమ్ముల నేవిధముగా బహూకరింపవలయును.

పర: (నవ్వుతూ నెత్తిమీది విగ్గ తీస్తూ) మహారాజా, మీ యీ విదూషకుణ్ణి బహూకరిస్తే, పరమశివుడికి చెందుతుంది లెండి.

(రాజు: నవ్వుతూ మెడలోని ముత్యాలహారం తీసి విదూషకున కిస్తూఉంటే తెరపడును.]

(ఆంగ్ల కథ ఆధారం) ★

పైసరట్టు కావాలని చెప్పి పావుగంట అయినా తెచ్చిపెట్టే నాథుడు కనబడకపోవడంతో, ఒకాయన గావుకేక పెట్టాడు. ఒక సర్వరు వచ్చాడు.

"ఏ వయ్యా! పెసరట్టేదీ. ప్రాణాలు పోయేవరకూ పడిగాపులు పడుండవలసిందేనా" అని గదమాయించాడాయన.

"అక్కర్లేదండి. హోటలు ఇంకోగంటలో మూసేవేస్తారు."



తాకవచ్చే తరగలు

ఫొటో: బి. రంగనాథన్.

పతికి సతిచేసే సేవఏమిటి?

"నూట పాతిక" మెల్లగా సమాధాన మిచ్చింది.

"అది ఎన్నాళ్లలో సంపాదిస్తాడో నీకు తెలుసా?"

"చేరాలు బాగుంటే పన్నెండు రోజుల సంపాదన."

"నీ సింగారం కురించి, నీకు పాపిట సరిగా కనుపించడం కొరకు, నువ్వు నిలుచుని దువ్వుకొంటే అలిసి పోతావు గాబోలని కూర్చొని దువ్వుకొందుకు, వాడు తనపది హేను రోజులకష్టంవెచ్చించాడన్నమాట."

లలితకు ఇది సబబుగా కన్పించినా

"ఏం? వారు దువ్వుకోరేంటి అక్కడ?" అని ప్రశ్నించింది.

"వాడి గురించి కాదుగా అది చేయించింది? పోనీ నీకు నెక్లెస్ చేయించాడు. నీకు తోసుపోదని ఈ రేడియో కొన్నాడు. ఇంకా ఎన్నో నగలు చేయించాడు, ఎన్నో చీరలు కొన్నాడు. వాటి కన్నిటికి మూడు వేలన్నా అయి ఉంటాయి. అంటే సంవత్సరం కష్టపడి సంపాదించిన దన్నమాట."

లలిత మాట్లాడలేదు.

"ఆ జోడెంతకు కొన్నాడు?"

"పాతిక"

"చూడు లలితా! ఆ జోడు నువ్వెప్పుడు తొడగవు. ఎప్పుడో సినిమాకు వెళ్లేటప్పుడే తొడుగుతావు. ఆ మాత్రం దానికి మూడు రూపాయల జోడుకొంటే సరిపోయేది. కనీసం వాడు కూడ పదహారు రూపాయల జోడు కొనుక్కొని నీకు ఖరీదైనది కొన్నాడంటే, నీవు వేసే ప్రతి అడుగుకు విలువ యిస్తున్నాడన్నమాట. మగవాళ్లు చేసే చాకిరి వాళ్ళకోసరం కాదు. మనకోసం మన ఆనందంకోసం. ఇంత కష్టపడి నీకు ఆనందం కూరుస్తున్న భర్తకు నీవు సంపాదించి పెట్టవలసింది లేకపోగా, ఆయన కోటూ బూటూ విప్పటానికి కష్టపడుతున్నాడంటే నాకాశ్చర్యంగా ఉంది. వాళ్లిసరించే ఈ సంపాదనైతే వాళ్ళింత కష్టపడక్కర్లేదు. రోజుకో గంటచాలు. వాళ్లు కష్టపడేదంతా, ఇప్పుడు మనకొరకు, రేపు మనంకనే పిల్లల కొరకున్నూ. వాళ్లు మనకొరకు పడుతున్న కష్టానికి మనం ఎంత సేవచేసినా ఋణం తీరుతుందా? నువ్వేమీ సంపాదించక్కరలేదు, వాళ్ళ కానందం చేకూర్చడమే. అదీ కాక భార్యకు చెప్పి చేయించుకొంటే భర్తకు ఆనందం ఉండదు. భార్య తనంతట తాను సేవచేస్తేనే భర్త ఆనందిస్తాడు. మీది కొత్త సంసారం కాబట్టి అలా చెయ్యమని వాడు చెప్పేడు. అలా చేస్తేనే వాడి కానందం."

"ఏం? నామాటలు బాధగా ఉన్నాయా?"

"లేదొదినా! నీ మాటలవలన నాకు జ్ఞానోదయమైంది."

లలిత పశ్చాత్తాపపడిందని తెలుసుకొని సరళ మాటలు మార్చింది.

"ఉష్ణం తగ్గిందా?" అంటూ ఆమె నుదుటిపై చేయి వేసి "అయ్యగారి చెయ్యి తగలటంతోనే తగ్గిపోయినట్లుందే?"

ఇద్దరూ పకపక నవ్వుకున్నారు.

"రా! మొగం కడుక్కొని తలకొంచెం దువ్వుకో పువ్వులు దండ గుచ్చియిస్తాను.

* * * *

రాత్రి ఎనిమిది గంటలకు క్రిష్ణ యాపిల్ మొదలైన రకరకాల పళ్లు పట్టుకొని తన గదిలోనికి వెళ్లేడు. మంచంపై లలితలేదు. జ్వరం పూర్తిగా తగ్గిపోయివుంటుందనుకొని కుర్చీలో కూర్చున్నాడు.

"ఇంత ఆలస్యంగా వచ్చారేం?" అంటూ లలిత అతని దగ్గరగా వచ్చింది.

"అమ్మగారికి పళ్లుకొనాలని బజారుకు వెళ్లేను" అంటూ లేచి నిల్చుని కోటు విప్పుకోటానికి గుండీలు పట్టుకొన్నాడు. ఆమె అతనికోటు విప్పి స్టాండుకు తగిలించింది. బూట్లు విప్పటానికి కాళ్ళదగ్గ కూర్చుంది. క్రిష్ణకు అమితానందం కలిగింది. ★

~~Printed and Published for Nageswara Rao Estates Ltd., by S. Radha Krishna at The Andhra Patrika~~
Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambbu Prasad.


డిసెంబరు 3 విడుదల
శ్రీ రాజ రాజేశ్వరీ
ఫిలిం కంపెనీ వారి
శ్రీకృష్ణ తులాభారం
యస్. వరలక్ష్మి
శ్రీరంజని (జూనియర్)
సూర్యకళా
సూర్యకాంతం
రఘురామయ్య
రేలంగి · సూరిబాబు
డైరెక్టర్.
సి.యస్.రావు